
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



గుంటూరు

ఆదివారం 7 జనవరి 2018 | 20 | ★★★★★★★

S.U.N.D.A.Y.S.P.E.C.I.A.L

మూడు దశాబ్దాల క్రితం వరకు పల్లె లోగిళ్లు కళకళలాడుతుండేవి.. కాలక్రమంలో వ్యవసాయం సరైన దారిచూపకపోవడం.. ఉపాధి మార్గాలు కరువవడం.. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు రావడం.. ఇత్యాది కారణాలతో గ్రామాలు చిన్నబోయాయి. అయితే, ఈ మధ్యకాలంలో గ్రామాలపై మమకారం పెరుగుతోంది. గ్రామాల్లో పొలాలు అమ్మకాలను చాలావరకు నిలిపివేశారు. ఇళ్ళను పునరుద్ధరిస్తుండడమే అందుకు నిదర్శనం. ఎక్కడెక్కడో ఉన్నవారు కూడా పల్లెబాట పడుతుం డడం కనిపిస్తోంది. ఇలా పల్లెకు వెళదాం... అనుకునేవారికి అత్యుత్తమ సందర్భం.. ఆంధ్రుల పెద్ద పండుగ సంక్రాంతి... పల్లె లోగిళ్లు చిన్నాపెద్దలతో సరదాగా గడిపేందుకు ఓ చక్కటి వేదిక.





పల్లె పిలుస్తోంది!

10,11

సంక్రాంతికి.. స్వగ్రామానికి...

సంతోషంగా గడుపుదాం... సంస్కృతిని కాపాడదాం...

కళకళలాడనున్న పల్లె లోగిళ్లు



వైభవోపేతం..

గాయత్రీ యజ్ఞం

- చినకాకానిలో అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం ప్రారంభం
- తరలివచ్చిన భక్తులు
- కన్నుల పండువగా శోభాయాత్ర

8

కల్తీ కారం కేసుల్లో...

జేసీ తీర్పుపై ఉత్కంఠ

20

- అన్‌సేఫ్ రిపోర్టులు వచ్చిన యాజమాన్యాలకు నోటీసులు
- అత్యవసర కారణాలతో విచారణ వచ్చే వారానికి వాయిదా

నేడు ఆంధ్రజ్యోతి, ఏబీఎన్

ముత్యాల ముగ్గుల పోటీ

ముగ్గుల పోటీలు జరిగే కేంద్రాలు

- గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియం
- నరసరావుపేటలోని రాజాగారికోట జమీందార్ ఫంక్షన్ ప్లాజా
- తెనాలి బోస్‌రోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం ప్రాంగణం
- వినుకొండ పట్టణ మార్కాపురం రోడ్డులోని గాయత్రి గార్డెన్స్ ఆవరణ



2

ముగ్గుల పోటీలు జరిగే కేంద్రాలు

- గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియం
- నరసరావుపేటలోని రాజాగారికోట జమీందార్ ఫంక్షన్ ప్లాజా
- తెనాలి బోస్‌రోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం ప్రాంగణం
- వినుకొండ పట్టణ మార్కాపురం రోడ్డులోని గాయత్రి గార్డెన్స్ ఆవరణ

నేడు ఆంధ్రజ్యోతి, ఏబీఎన్

ముత్యాల ముగ్గుల పోటీ

గుంటూరు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అతివల చేతి వేళ్ళ నుంచి జాలువారే సప్త వర్ణాల ముత్యాల ముగ్గులు తెలుగు లోగిళ్ళకే కొత్త అందాలు తెస్తాయి.. సంక్రాంతిని ముందే తెలుగు ప్రజలకు పరిచయం చేస్తాయి. ఇంద్ర ధనుస్సుతో పోటీపడేలా మహిళలు తీర్చిదిద్దే ముగ్గులు.. వాటి మధ్యలో గొబ్బెమ్మలు.. ఇళ్ల ముంగిట ముగ్గ మనోహరంగా ఉంటాయి. మహిళామణుల సృజనాత్మకతకు పదును పెట్టడంతోపాటు తెలుగు సంస్కృతి, సంప్రదాయాల్ని భావితరాలకు అందించాలనే ఆకాంక్షతో ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఆధ్వర్యంలో ఏటా ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ ఏడాది కూడా అదేస్థాయిలో ముగ్గుల పోటీలను ఆదివారం ఉదయం నిర్వహిస్తున్నారు. జిల్లాలోని నాలుగు ప్రాంతాల్లో నిర్వహించే టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలకు యువతులు, మహిళలకు సాదరంగా ఆహ్వానం పలుకుతోంది. ఈ వేడుకల్లో టేస్ట్ పార్ట్‌నర్‌గా గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్ట్‌నర్‌గా డిగ్ సెల్, హెల్త్ పార్ట్‌నర్‌గా అమృతబిందు సంస్థలు వ్యవహరిస్తున్నాయి. గుంటూరు నగరం బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో, నరసరావుపేట రాజగారి కోట జమీందార్ ఫంక్షన్ ఫ్లాజా, తెనాలి బోస్‌రోడ్‌లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో, వినుకొండ పట్టణంలోని మార్కాపురం రోడ్డు గాయత్రి గార్డెన్స్ అవరణలో ముత్యాల ముగ్గుల పోటీలు జరగనున్నాయి. ముందుగా పేర్లు నమోదు చేసుకున్నవారు, పోటీల్లో పాల్గొనాలనే ఆసక్తి గల మహిళలు ఆయా సెంటర్లకు ఉదయం 8 గంటలకు చేరుకోవాలి. ప్రతి కేంద్రంలోనూ మొదటి జహుమతిగా రూ.5 వేలు, రెండో బహుమతిగా రూ.3 వేలు, మూడో బహుమతిగా రూ.2 వేలు వంతున నగదు బహుమతులు ప్రదానం చేస్తారు. జిల్లాస్థాయి పోటీలను గుంటూరులో శ్రీ వైష్ణవి టౌన్ షిప్, అభ్యాస్ జూనియర్ కాలేజెస్, తెనాలిలో గణేష్ యూత్ (అంగలకుదరు), నరసరావుపేటలో యర్రంశెట్టి మోటార్స్, వినుకొండలో గాయత్రి గార్డెన్స్ వారు స్పాన్సర్స్‌గా ఉన్నారు. నాలుగు కేంద్రాల్లో ప్రథమస్థానంలో నిలిచిన వారిలో ఎంపిక చేసిన ఒకరిని రాష్ట్రస్థాయిలో జరిగే ముగ్గుల పోటీకి పంపుతారు.





క్లినికల్ ఫార్మసిస్టులుగా నియమించాలి

● కలెక్టరేట్ ఎదుట ఫార్మా-డీ అభ్యర్థుల ధర్నా

గుంటూరు (మెడికల్), జనవరి 6 : రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ ఆఫ్ ఫార్మసీ (ఫార్మా-డి) చదివిన విద్యార్థులు నాలుగువేల మందికి పైగా నిరుద్యోగులుగా ఉన్నారని, వారికి తక్షణం ప్రభుత్వ వైద్యశాలల్లో క్లినికల్ ఫార్మసిస్టులుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఫార్మా- డి పట్టభద్రుల సంఘం జిల్లా నాయకులు పి.సౌజన్య, కమల్‌తేజ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర డాక్టర్ ఆఫ్ ఫార్మసీ అసోసియేషన్ అధ్యక్షుడు పయ్యావుల రాజశేఖర్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫార్మా-డి పట్టభద్రులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సౌజన్య, కమల్‌తేజ మాట్లాడుతూ లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఫార్మసీ కోర్సు చదివిన విద్యార్థులు తమ సమస్యలను పలు పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. 2014నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 70కళాశాలల నుంచి 4 వేల మంది పట్టభద్రులు బయటకు వచ్చారని, వారికి ఎటువంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరాశ, నిస్పృహలో ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి ప్రతి ప్రభుత్వ వైద్యశాలలో క్లినికల్ ఫార్మసిస్టులుగా తక్షణం ఫార్మా-డి పట్టభద్రులను నియమించాలని వారు కోరారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు గౌతమ్‌కుమార్, దివ్య, పి. మాధురి, ఆర్.మౌనిక, మహ్మద్ గౌస్యా, బీఎస్ ప్రసాద్, అబ్దుల్ షుకూర్, సాయిచరణ్, గోపీచంద్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్ కోన శశిధర్, జేసీ కృతిక శుక్లా, డీఎంహెచ్‌వో డాక్టర్ యాస్మిన్‌కు వినతిపత్రాలు అందజేశారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఫార్మా-డీ పట్టభద్రులు

రూ. 2 లక్షల విలువైన గుట్కాల పట్టివేత

పిడుగురాళ్ల రూరల్, జనవరి 6: పిడుగురాళ్ల పట్టణంలో గుట్కా వ్యాపారం జరుగుతోందని సమాచారం అందుకున్న పోలీసులు శనివారం సాయంత్రం పలు స్థావరాలపై మెరుపుదాడులు నిర్వహించారు. తొలుత ఇండియన్ ఆయిల్ బంకు వెనుకవైపు ఉన్న మన్నెం అప్పిరెడ్డి ప్లాట్లలోని ఓ ఇంట్లోని 12 గుట్కా సంచులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత హైస్కూల్ వెనుకవైపు ఉన్న ఓ ఇంట్లో తనిఖీలు నిర్వహించగా ఆ ఇంట్లో ఏమీ లభ్యంకాలేదు. ఐలాండ్ సెంటర్‌లోని పలు దుకాణాలలో సోదాలు చేసి మరో మూడు గుట్కా సంచులు స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వీటి విలువ సుమారు 2 లక్షల రూపాయలు ఉంటుందని ఎస్‌ఐ రఫీ తెలిపారు. గుట్కాలు అమ్ముతున్న దుకాణదారులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయనున్నట్లు చెప్పారు.

నరేంద్ర హత్య కేసులో భార్య అరెస్టు

నాదెండ్ల, జనవరి 6 : ఫిరంగిపురం మండలం పొనుగుబాడు గ్రామానికి చెందిన నలబోతు నరేంద్ర హత్య కేసులో భార్య శ్రీవిద్యను శనివారం అరెస్టు చేశారు. నాదెండ్ల పోలీస్ స్టేషన్‌లో అరెస్టుకు సంబంధించి వివరాలను రూరల్ సీఐ శోభన్‌బాబు, ఎస్‌ఐలు చంద్రశేఖర్, వీరాంజనేయులు తెలిపారు. బావ వీరయ్య చౌదరితో వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉండడంతో భర్త నరేంద్రను హత్య చేయాలని శ్రీవిద్య, ఆమె బావ నిర్ణయించారని వివరించారు. హత్యకు సహకరించిన శ్రీవిద్యను శనివారం కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

రేపు తాళ్లపల్లిలో శ్రీనివాస కల్యాణం

విజయపురిసౌత్, జనవరి 6: మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామంలోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఈ నెల 8న టీటీడీ సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ మండల కన్వీనర్ అడిగొప్పల చెన్నకేశవాచార్యులు తెలిపారు. మధ్యాహ్నం భజన బృందంతో భజన, కోలాటం జరుగుతుందన్నారు. సాయంత్రం అన్నమాచార్య కళాకారుల బృందం కీర్తనల ఆలాపనతోపాటు హరికథ నిర్వహిస్తామన్నారు. అనంతరం శ్రీనివాస కల్యాణం జరుగుతుందని వివరించారు.

సంక్షిప్తం

పీహెచ్‌సీల తనిఖీ

విజయపురిసౌత్/దుర్గి, జనవరి 6: ఇటీవల డీఎంహెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన యాస్మిన్ శనివారం మాచర్ల మండలంలోని పీహెచ్‌సీలను తనిఖీ చేశారు. కొప్పునూరు పీహెచ్‌సీని తనిఖీ చేసి డాక్టర్ వెంకయ్యకు పలు సూచనలు చేశారు. డెలివరీ కేసులు పెంచాలని, పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అలాగే తాళ్లపల్లి, దుర్గి పీహెచ్‌సీని తనిఖీ చేశారు.

సీమంతం



రజితాబాయికి సన్మానం చేస్తున్న క్లబ్ సభ్యులు తదితరులు

వెల్దుర్తి, జనవరి 6: మండలంలోని గుడిపాడు చెరువు గిరిజన గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు రజితబాయికి శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు ఆధ్వర్యాన సీమంతం నిర్వహించారు. చీరలు, పండ్లను క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఒరుగంటి చెన్నకేశవరావు, జెబీవుల్లా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కామేశ్వరరావు, అమ్మ ఫౌండేషన్ కోఆర్డినేటర్ మల్లికార్జునరావు, అంకమ్మ, ముత్తమ్మ, రమణ, ఆదిలక్ష్మి, నాగమణి, మాణిక్యం, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పంచామృతాభిషేకాలు

మాచర్లటౌన్, జనవరి 6: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం గోదాదేవి పుట్టిన నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు రాఘవాచార్యులు, దత్తులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పోలా సత్యనారాయణ, కంభంపాటి చిన సైదయ్య, మారం శ్రీను తదితరులున్నారు.

కపిల్‌దేవ్ జన్మదిన వేడుకలు

విజయపురిసౌత్, జనవరి 6: క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ 59వ జన్మదిన వేడుకలను శనివారం విజయపురి సౌత్‌లోని జింఖానా గ్రౌండ్‌లో క్రికెట్ అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బత్తుల మధుసూదనరావు, వెంకట్రావు, బీర్నీడి రమేష్, మల్లికార్జునరావు, రామకృష్ణ, శివ, కిరణ్, నాగేంద్రబాబు, కప్ప శ్రీను, మద్దు, రాజు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న అభిమానులు

మంజూరుకే పరిమితమా!

ప్రారంభంకాని పనులు • గ్రామాల్లో కానరాని డంపింగ్ యార్డులు • రహదారుల వెంటే చెత్తాచెదారం





బెల్లంకొండవారిపాలెం, కొత్తపల్లిలలో రహదారి పక్కన చెత్తాచెదారం

(విజయపురిసౌత్)

మాచర్ల మండల పరిధిలోని అన్ని పంచాయతీలకు డంపింగ్ యార్డు మంజూరైంది. ఒక్క కంభంపాడులో మాత్రం నిర్మాణం పూర్తి చేయగా మిగిలిన గ్రామాల్లో పనులు మాత్రం ప్రారంభం కాలేదు. గ్రామస్థులు వ్యర్థాలను ప్రధాన రహదారి మార్జిన్లకు ఇరువైపులా వేస్తున్నారు. వర్షం పడిన సమయంలో వర్షపు నీటితో కలిసి ఆ వ్యర్థాలు గృహాల్లోకి, రహదారిపైకి చేరుతున్నాయి. ప్రభుత్వం డంపింగ్‌యార్డుల నిర్మాణాలు జరపాల్సిందిగా ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు.

ఆదాయం సమకూరనున్నా..

సాలిడ్ వేస్ట్ ప్రాసెస్సింగ్ సెంటర్ కింద డంపింగ్ యార్డుల్లోని తడి, పొడి చెత్తను వేరుచేస్తారు. భూమిలో కలిసిపోయే వ్యర్థాలతో వర్మీ కంపోస్టు తయారు చేసి పొలాల్లో ఎరువులుగా ఉపయోగించవచ్చు. గాజు, ప్లాస్టిక్‌లను పొడి చేసి విక్రయించుకునే అవకాశం ఉంది. వీటిని సీసీ రోడ్ల నిర్మాణంలో ఉపయోగిస్తారు. వ్యర్థాలను విక్రయించడం ద్వారా వచ్చిన సొమ్మును పంచాయతీల అభివృద్ధికి వినియోగించుకోవచ్చు.

సుమారు 5 వేల జనాభా కలిగిన పంచాయతీల్లో ఐదుగురిని ఎంపిక చేసి ఉపాధి కూడా కల్పిస్తారు. ఆదాయం సమకూరడంతోపాటు పల్లెల్లో మెరుగైన పారిశుధ్యం ఏర్పడే అవకాశమున్నా అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదు.

స్మార్ట్ విలేజ్.. రూపకల్పనలో అధికారుల చొరవ కరువైంది. ముఖ్యంగా పారిశుధ్య మెరుగుకు తీసుకుంటున్న చర్యలు శూన్యం. ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి, తడి పొడి చెత్త ద్వారా ఆదాయాన్ని పెంచుకునేవిధంగా ప్రభుత్వాలు ఆదేశాలిచ్చాయి. అయితే, అధికారులు, ప్రజా ప్రతినిధులు తీసుకుంటున్న చర్యలు మాత్రం అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. ఇప్పటికీ వీధుల్లో, ప్రధాన రహదారుల వెంట చెత్తాచెదారాలను పడవేస్తున్నారు.

స్థల సేకరణ పూర్తి



అన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డు నిర్మాణాలకు స్థలాల సేకరణ పూర్తయింది. స్థల సేకరణ జరగకపోవడం వల్ల ఇప్పటి వరకు నిర్మాణాలు ప్రారంభించలేదు. త్వరలోనే పనులు చేపడతాం.

- గంగామోహన్, ఈవోపీఆర్డీ, మాచర్ల

ముక్కుమూసుకోవాల్సిందే..

రెంటచింతల, జనవరి 6: స్వచ్ఛభారత్ ప్రకటనలు ఆచరణలో కనిపించడంలేదు. ఓ వైపు ఆర్‌సీఎం చర్చి, మరో వైపు లూథరన్ చర్చిల నడుమ ఉన్న రహదారిలో నడవాలంటే ముక్కు పుటాలు అదిరిపోతున్నాయి. ఎత్తు పల్లాలతో ఉండే మట్టి రోడ్డుకిరువైపులా బహిరంగ మల విసర్జన చేస్తున్నారు. ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దాలని అధికారులు చెబుతున్నా, చెంబు తీసుకుని ఈ రహదారికి వచ్చేవారి సంఖ్య ఎక్కువగానే ఉంది. ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డు నిర్మాణం చేపట్టాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు స్థలాన్ని సేకరించాలని అధికారులు ఆదేశించగా, రామకృష్ణ గురుకులం వద్ద 805/4లో స్థలాన్ని ఎంపిక చేశారు. రూ.10 లక్షలతో నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాగా, పాఠశాల యాజమాన్యం కోర్టుకు వెళ్లగా, తీర్పు పంచాయతీకి అనుకూలంగా వచ్చినట్లు కార్యదర్శి జాన్ వీరా శనివారం పేర్కొన్నారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు.



రెండు చర్చీల నడుమ వ్యర్థాలు

మాదిగల సమస్యలపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎస్ రాజు

మాచర్లటౌన్, జనవరి 6: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యపు వైఖరి కారణంగా మాదిగల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎస్ రాజు అన్నారు. శనివారం మానుకొండ కల్యాణ మండపంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మేకల దాసు అధ్యక్షతన రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మాదిగల సమస్యలు పరిష్కరించబడతాయని ఆశించినప్పటికీ వాస్తవరూపం దాల్చలేదన్నారు. డప్పు, చెప్పు వృత్తిదారులకు రూ. 2 వేల పెన్షన్ ఇవ్వాలని గత రెండేళ్లుగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. మాదిగలందరూ మరో మహోద్యమానికి సిద్ధం కావాలని కోరారు. ఈ సదస్సులో రాష్ట్ర అధ్యక్షుడు జిన్ని రమణయ్య, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు బుంగా సంజయ్, రాష్ట్ర ఎంఈఎఫ్ అధ్యక్షుడు సుబ్బారావు, నెల్లూరి జిల్లా అధ్యక్షుడు మందా రవి, కర్నూలు జిల్లా అధ్యక్షుడు సుందరం, ఏలూరి హరికృష్ణ, కర్నూల్ రమేష్, కడప పీజీ గంగయ్య, అనంతపూర్ కృష్ణ, యు చిన్న పెద్దన్న, ఓబులేసు, మధు, శేఖర్‌బాబు, నెపోలియన్, ప్రసాద్, వరదరాజులు, సుధాకర్ తదితరులున్నారు.



సదస్సులో మాట్లాడుతున్న వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు

ఏడీఈ రత్తయ్య సేవలు ప్రశంసనీయం

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఎస్ఈ శేషారెడ్డి

రెంటచింతల, జనవరి 6: సత్రశాలలోని నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ ప్రాజెక్ట్‌లో విధులు నిర్వహిస్తున్న ఏడీఈ రత్తయ్య సేవలు ప్రశంసనీయమని ప్రాజెక్ట్ ఎస్ఈ శేషారెడ్డి కొనియాడారు. 11 సంవత్సరాల నుంచి ఇక్కడ పనిచేస్తున్న రత్తయ్యను శనివారం పోలవరం ప్రాజెక్ట్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఏడీఈ అంకన్న అధ్యక్షత వహించారు. ఎస్ఈ శేషారెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిజాయితీ ముఖ్యమన్నారు. రత్తయ్య ఏఈగా ఇక్కడ విధుల్లో చేరి ఏడీఈగా ప్రమోషన్‌పొంది ప్రశంసనీయమైన పాత్ర పోషించారన్నారు. అనంతరం సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ భీమదనరావు, ఏడీఈలు వెంకట్రామిరెడ్డి, రమణయ్య, ఏఈలు ఆషా, పద్మిని, సరిత, ఏవో శారద, ఇతర ఉద్యోగులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశం

గురజాల, జనవరి 6: పట్టణంలోని వీఎంఎస్ క్లబ్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సీనియర్ న్యాయవాది వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా వైసీపీ స్టేట్ లీగల్ సెల్ నేత కత్తి చలమరాజు మాట్లాడుతూ శత్రువులు బ్రిటీష్ వారికి దాసోహం అన్న రోజుల్లో దళితులు యుద్ధం చేసి రణనీతి చాటారన్నారు. అందరూ అదేబాటలో పయనించాలన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నేతలు చల్లా కాశిబాబు, ప్రజాహక్కుల పోరాట సమితి నాయకులు గురజాల అప్పారావు, ఎంఈఎఫ్ నాయకుడు బంకా జయానందకుమార్, ఎమ్మార్పీఎస్ నేత కత్తి ప్రసంగి, మాచర్ల రాడ్ బెడ్డింగ్ వర్కర్స్ యూనియన్ నేతలు కొమ్ము నాగేంద్రం, మాజీ సర్పంచ్ కొమ్ము నాగేంద్రం, కత్తి లూకయ్య, బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయాలి

గురజాల, జనవరి 6: పట్టణంలో చెత్తాచెదారం సమస్యను పరిష్కరించడానికి డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ నేత బడిదెల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ చెత్త దండివాగు వద్ద వేసి నిప్పంటిస్తుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆయన వెంట కటికం అంకారావు, షేక్ అజీజ్, పద్మం శ్రీను, షేక్ మస్తాన్, చలవాది వెంకట్రామయ్య, గురసాల ప్రసాద్, పసుమర్తి మణి, సీహెచ్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

12న ముగ్గుల పోటీలు

పట్టణంలోని శ్రీరాంపురం రైల్వే గేటు సమీపంలో ఉన్న వీరాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 12న మండలస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకురాలు దివాకరుని ఇందిరాదేవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్: 9441453942ను సంప్రదించాలని కోరారు.

చంద్రన్న బీమా దేశానికే ఆదర్శం

జన్మభూమి సభలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్

మాచర్లటౌన్, జనవరి 6: చంద్రన్న బీమా పథకం దేశానికే ఆదర్శమని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. జన్మభూమి- మాఊరు గ్రామసభలో భాగంగా పట్టణంలోని 13వ వార్డు జెనిత్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజల ఆశీర్వాదం ఉండాలని కోరారు. టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి మాట్లాడుతూ మాచర్ల అభివృద్ధి టీడీపీ హయాంలోనే జరిగిందన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. గర్భిణులకు సీమంతం చేశారు. అలాగే 14, 15 వార్డుల్లో గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నెల్లూరి మంగమ్మ, పార్వతయ్య, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, శెట్టిపల్లి యలమంద, సామినేని నరసయ్య, సుభాష్‌చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న టీడీపీ నేతలు

పరిపాలనాదక్షుడు చంద్రబాబు

విజయపురిసౌత్, జనవరి 6: సుదీర్ఘ రాజకీయ అనుభవం, పరిపాలన దక్షత, విజన్ ఉన్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబు అని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. మాచర్ల మండలంలోని కొత్తపల్లి, కొప్పునూరు గ్రామాల్లో శనివారం జరిగిన జన్మభూమి సభల్లో ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా చంద్రబాబు నెరవేరుస్తున్నారన్నారు. ఇప్పటికే మూడు పర్యాయాలు రైతుల ఖాతాల్లో రుణ మాఫీ నగదు జమ చేశారన్నారు. టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ గ్రామసభల్లో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, నేరేటి వీరాస్వామియాదవ్, సామినేని నరసయ్య, సానికొమ్ము పుల్లారెడ్డి, సుభాష్‌చంద్రబోస్, జల్లెల కొండలు, అప్పిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, తెల్లూరి శ్రీనివాసరెడ్డి, ఒరుగంటి లూర్దుమోహన్‌రెడ్డి, కొప్పునూరు సర్పంచ్ సొల్మన్ రాజు, ఎంపీటీసీ ముత్తయ్య, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, ఏపీ ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు ధారునాయక్, గుండాల చిన శ్రీను, కుక్కమూడి వెంకటయ్య, కాసు వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కండ్లకుంట, కేపీగూడెంలలో..

వెల్దుర్తి, జనవరి 6: మండలంలోని కండ్లకుంట, కేపీగూడెంలలో శనివారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ప్రత్యేకాధికారి బీకే నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు ఏవైనా సమస్యలుంటే గ్రామసభల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సభల్లో తహసీల్దారు ముప్పా వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో సుగుణ, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగశ్రీనివాసరావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నాగేశ్వరరావు, ఎమ్మార్సీ పూర్ణచంద్రరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

గోగులపాడు, ద్వైద గ్రామాల్లో...

గురజాల, జనవరి 6: మండలంలోని గోగులపాడు, ద్వైద గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి సభలు శనివారం తహసీల్దారు వెంకట్, ప్రత్యేకాధికారి రవిబాబు ఆధ్వర్యాన నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్ బైరెడ్డి సైదమ్మ, కడియం శాంతమ్మలు అధ్యక్షత వహించారు. పెన్షన్లు, రేషన్ కార్డులు అందలేదని గోగులపాడులో ఫిర్యాదు చేశారు. రెగ్యులర్ పశువైద్యాధికారి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ద్వైద గ్రామస్థులు గ్రామసభ దృష్టికి తెచ్చారు. గ్రామానికి కూతవేటు దూరంలో కృష్ణానది ఉన్నప్పటికీ మంచినీటి సమస్య తీరడం లేదని, 30 కి.మీ. దూరంలోని బుగ్గవాగు నుంచి గ్రామంలోకి పైపులైను నిర్మాణం చేపట్టినప్పటికీ ప్రయోజనం చేకూరడం లేదన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపారు. ఈ గ్రామసభల్లో నూతనంగా మంజూరైన పెన్షన్లు, రేషన్‌కార్డులు, త్రైవాన్ స్ప్రేయర్లు అందజేశారు. ఆయా గ్రామసభల్లో మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎస్‌ఎస్‌ఎన్ సూరి, వ్యవసాయాధికారి పుల్లారెడ్డి, వైస్ సర్పంచ్ ఎల్ సాంబనాయక్, పెరిపోగు పేతురు, నరాల హనుమంతరావు, ఎంపీటీసీ బత్తుల సావిత్రి కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, జక్కిరెడ్డి రామిరెడ్డి, ఈవోపీఆర్డీ మోషే, వెలుగు ఏపీఎం వెంకట్రావు, ఏపీవో మల్లికార్జున్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ గోపాల్‌సింగ్, కెనాల్ జేఈ సౌజన్య, హార్టికల్చర్ అధికారిణి శారద, ఫిషరీస్ అధికారిణి పద్మజారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సుబ్బారావు, లక్ష్మానాయక్, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ దిగుమర్తి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

ఆత్మకూరు, కోలగుట్ల గ్రామాల్లో...

దుర్గి, జనవరి 6: మండల పరిధిలోని ఆత్మకూరు, కోలగుట్ల గ్రామాల్లో శనివారం జన్మభూమి-మా ఊరు సభలు నిర్వహించారు. లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరుతూ ప్రజల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ గ్రామసభల్లో డీఎంహెచ్‌వో యాస్మిన్, ఎంపీడీవో అజ్మీరాదేవిక, తహసీల్దారు శివన్నారాయణమూర్తి, టీడీపీ మండల అధ్యక్షుడు యేచూరి రవి, టీడీపీ నేతలు బ్యూగా లింగయ్య, సర్పంచ్ మాచర్ల మదార్, యేసోపు, కొప్పుల రంగారావు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమికి సహకరించాలి..

రెంటచింతల, జనవరి 6: జన్మభూమికి సహకరించాలని తహసీల్దార్ గర్నేపూడి లెవి కోరారు. జన్మభూమి కార్యక్రమాన్ని జెట్టిపాలెం గ్రామంలో శనివారం నిర్వహించారు. సభకు సర్పంచ్ మంగ్లానాయక్ అధ్యక్షత వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రత్యేకాధికారి శివన్నారాయణ మాట్లాడుతున్న సమయంలో మరుగుదొడ్లు నిర్మించుకుంటే బిల్లులు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. మరుగుదొడ్లు పూర్తి కాలేదనే కారణంతో కరెంట్ కట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతలో పోలీసులు జోక్యం చేసుకుని సర్ది చెప్పారు. ఎంపీపీ వడితే జీజా తులశ్యానాయక్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం పేదల సంక్షేమం కృషి చేస్తుందన్నారు. ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించుకున్న వారందరికి ప్రాధాన్య ప్రాతిపదికగా బిల్లులు చేస్తామని హామీ నిచ్చారు. వెలుగు ద్వారా చంద్రన్న బీమా పథకం కింద దేవళ్ల వెంకట్రావుకు రూ.2 లక్షలు అందచేశారు. 114 మందికి వైద్య పరీక్షలు, 38 దూడలకు నత్తల నివారణ మందులు పంపిణీ చేశారు. 30 మందికి ఒక్కొక్కరికి రూ.1200 పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టరు దీప్తి, డాక్టర్ విజయరేఖ, ఏపీవో రేఖాజ్యోతి, ఏవో పోట్ల నరసింహారావు, ఏపీఎం అంకమరావు, ఏఈలు వెన్ను వెంకటేష్, కోటయ్య, హనుమంతరావు, శ్రీనివాసానాయక్, దేవేందర్, పార్టీల నేతలు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు

ఆఫీసర్ వాయిస్

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

ఎస్ఐ శ్రీహరి



వెల్దుర్తి, జనవరి 6: మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచి బహుమతులు కూడా అందజేస్తాం. గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. సమాచారం అందించదలచిన వ్యక్తులు సెల్: 9440796296కు ఫోన్ చేయాలి.

మాచర్ల మండల అధికారుల ఫోన్ నంబర్లు

తహసీల్దారు	: 9849904027
ఎంపీడీవో	: 7032983499
ఎంఈవో	: 9949510713
మున్సిపల్ కమిషనర్	: 9849905838
మాచర్ల పట్టణ సీఐ	: 9440796240
మాచర్ల రూరల్ సీఐ	: 9440796229
ఆర్టీసీ డీఎం	: 9959225432
విద్యుత్ శాఖ డీఈ	: 9440812260
దేవాదాయ శాఖ ఈవో	: 9000756497
ఎక్సైజ్ సీఐ	: 9440902487
అగ్నిమాపక శాఖాధికారి	: 9701368988
ఫారెస్ట్ రేంజర్	: 9440810259
మున్సిపల్ ఏఈ	: 9849906597
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	: 9100121419
ఈవోపీఆర్డీ	: 9848727127
పట్టణ ఎస్ఐ	: 8333955962
పట్టణ ఎస్ఐ	: 8333014489
రూరల్ ఎస్ఐ	: 9440796241
ఏపీవో	: 8500879340
టౌన్‌ప్లానింగ్ అధికారి	: 9059190746

సినిమా గైడ్

వెంకటేశ్వర	10
శ్రీరామ	ఎంసీఏ
నాగార్జున	హలో

మాచర్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.10, పచ్చిమిర్చి: రూ.25, బెండ:రూ.20, దొండ:రూ.20, బంగాళదుంప: రూ.15, దోస:రూ.20, వంకాయలు: రూ.20, బీర:రూ.30, క్యారెట్:రూ.40, బీట్‌రూట్:రూ.30, ఉల్లిగడ్డలు:రూ.40 కీర: రూ.40, కాకర:రూ.25, క్యాబేజి రూ20, మునక్కాయ(1):రూ.5, సొరకాయ:రూ.10.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికావు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

ఫోన్ నెంబర్ : 9985411201

క్లుప్తంగా..

కళాశాల వార్షికోత్సవం

దుర్గి, జనవరి 6: ప్రభుత్వ జూనియర్ కళాశాల 17వ వార్షికోత్సవం శనివారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ సీహెచ్‌వీ రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెలిదండి ఉమాగోపాల్, ఎంపీటీసీ పగడాల గోపాల్, సర్పంచ్ నక్కనబోయిన చిన వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి కోటేశ్వరరావు, యేచూరి రమేష్, చలవాది సత్యనారాయణ, మల్లెమారపు కోటేశ్వరరావు, కటకం యలమంద, ఉల్లి అప్పారావు, హెచ్‌ఎంలు సత్యనారాయణ, శ్రీనివాసరావు,రాజ్యలక్ష్మి, లెక్చరర్లు శ్రీనివాసరావు, చెన్నకేశవరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు 5కె రన్

దుర్గి, జనవరి 6: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా దుర్గిలో ఆదివారం ఎంపీడీవో కార్యాలయం నుంచి 5కె రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అజ్మీరాదేవిక తెలిపారు. విద్యార్థులు, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

విద్యాజ్యోతి పంపిణీ

మాచర్ల, జనవరి 6: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం జడ్పీటీసీ శేరెడ్డి గోపిరెడ్డి విద్యాజ్యోతి పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఐవి నాగమణి, రమణారెడ్డి, గాలీబు, నాగార్జున, రాజ్యలక్ష్మి, హనుమమ్మ తదితరులు పాల్గొన్నారు.

9న శ్రీనివాస కల్యాణం

గురజాల, జనవరి 6: టీటీడీ ఆధ్వర్యంలో ఈ నెల 9న గంగవరం గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీనివాస కల్యాణం జరగనున్నట్లు సమరసత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారకర్త నంద్యాల బ్రహ్మారెడ్డి, కన్వీనర్ పెనుగొండ అమృతలింగేశ్వరరావు తెలిపారు. మధ్యాహ్నం భజన, కోలాటం, అన్నమాచార్య కీర్తనల ఆలాపన జరుగుతుందన్నారు.

17, 18 తేదీల్లో గిరిజన గర్జన

మాచర్ల, జనవరి 6: బీసీలుగా ఉన్న బోయ వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్చే నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ నెల 17, 18 తేదీల్లో చేపట్టబోయే చలో ఢిల్లీ గిరిజన గర్జనను జయప్రదం చేయాలని శనివారం మాచర్లలో సంగారబేరి సేవాలాల్ సేన నేతలు పిలుపునిచ్చారు.

గొట్టిపాడులో ఐక్యతారాగం

- ఎట్టకేలకు దిగివచ్చిన ఇరువర్గాలు
- శాంతి కమిటీ ఏర్పాటు
- కలసి ఉండాలని ఎస్పీ హితవు
- గొడవలు జరిగితే రౌడీషీట్లు తప్పవని హెచ్చరిక

ప్రత్తిపాడు, జనవరి 6: గ్రామానికి, దళిత వాడకు మధ్య ఆరు రోజులుగా రగులుతున్న సెగ ఎట్టకేలకు చల్లారింది. నాలుగు రోజులుగా జరుపుతున్న మంతనాలు... అటు పోలీసులు, ఇటు ప్రజా ప్రతినిధులు నడిపిన చర్చలు ఫలించి చివరకు పెద్దలు, పోలీసుల సమక్షంలో ఇరు వర్గాలు చేతులు కలిపాయి. ఈ చేతులు ఇక నుంచి ఆత్మీయతకు తప్ప కక్షలు, కార్పణ్యాలకు పోవని ప్రమాణం చేశాయి. మండల పరిధిలోని గొట్టిపాడులో డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి ఆకతాయిల చర్యలతో ఏర్పడిన చిన్న గొడవ చినికిచినికి గాలి వానగా మారి రెండు వర్గాల మధ్య కక్షలు, కార్పణ్యాలు రేగాయి. ఒకరిపై ఒకరు రాళ్ళు, సీసాలు, కర్రలతో దాడులు చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో పోలీసులు సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. విషయం తెలుసుకున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వెంటనే స్పందించి కలెక్టర్, ఎస్పీలను గ్రామానికి పంపించారు. నాలుగు రోజులుగా గ్రామంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు జరకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఇరువర్గాలతో కరచాలనం చేయిస్తున్న ఎస్పీ విజయరావు, ఎమ్మెల్యే రావెల కిశోర్‌బాబు, గుంటుపల్లి వీరభుజంగరాయల్

రాజీ కోసం పలు ప్రయత్నాలు

సున్నితమైన ఈ సమస్య రచ్చ కాకుండా వారిలో మార్పు తీసుకువచ్చేందుకు అర్బన్ ఎస్పీ విజయారావు కృషిచేశారు. నిత్యం గ్రామానికి వస్తూ, స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసిన ఆయన ఎవరికి ఎవరు చెబితే వింటారు... ఏ విధంగా చెబితే వారిలో మార్పు వస్తుంది అన్న కోణంలో ఆలోచించి ఆ దిశలో చర్యలు చేపట్టారు. తొలుత గ్రామస్థులతో అదే గ్రామానికి చెందిన నాగార్జున సాగర్ కుడి కాలువ కమిటీ ఛైర్మన్ గుంటుపల్లి వీరభుజంగ రాయల్‌తో పాటు ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబులు మాట్లాడారు. వారితో మంతనాలు ఫలించినప్పటికీ దళితవాడ ప్రజలు మాత్రం ఏమాత్రం వెనక్కు తగ్గలేదు. ప్రత్తిపాడు ఎస్ఐ భార్గవ్, గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ కేవాసు, గ్రామంతో బంధుత్వం ఉన్న ఆరోగ్యరాజులు వారితో మాట్లాడారు. కొట్లాటలతో కలిగే నష్టాలు, కలిసి వుండే కలిగే లాభాలను వివరించడంతో స్థానికుల్లో ఆవేశం తగ్గ ఆలోచనతో చేతులు కలిపారు.

ఇరువర్గాలతో శాంతి కమిటీ ఏర్పాటు

ఎస్పీ విజయరావు, ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు, ఎన్నెస్పీ కుడి కాలువ కమిటీ ఛైర్మన్ గుంటుపల్లి వీరభుజంగరాయల్‌లు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాలతో సుమారు మూడు గంటల సేపు చర్చించారు. తమపై ఉన్న కేసులు ఎత్తివేయాలంటూ ఎస్పీని ఇరు వర్గాల వారు వేడుకున్నారు. అందుకు ఆయన ఒప్పుకోలేదు. కొద్ది సేపు చర్చల తరువాత ఇరు వర్గాల వారు చేతులు కలిపారు. వారితో ఒక శాంతి కమిటీని ఏర్పాటు చేశారు. ఇక నుంచి గ్రామంలో ఎలాంటి గొడవలు జరిగినా ఈ కమిటీనే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎస్పీ తెలపారు. ఎవరైనా ఈ కమిటీని కాదని గొడవలకు దిగితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రూ.3 కోట్ల స్పెషల్ గ్రాంటు: ఎమ్మెల్యే

గొట్టిపాడు గ్రామానికి మూడు కోట్ల రూపాయల స్పెషల్ గ్రాంటు విడుదల చేస్తున్నట్లు ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు తెలిపారు. గ్రామస్థులు గొడవలకు పోకుండా సమన్వయంతో ఉండాలని కోరారు. గ్రామాభివృద్ధికి తానెపుడూ ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వైటీ నాయుడు, సుబ్బరాయుడు, డీఎస్పీలు సరిత, మూర్తి, సీతారామయ్య, ప్రత్తిపాడు ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, గొట్టిపాడు సర్పంచ్ గుంటుపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పంతాలకు పోయి నష్టపోవద్దు: రూరల్ ఎస్పీ

బొల్లాపల్లి, జనవరి 6: ప్రజలకు పోలీసులు స్నేహహస్తం అందిస్తారని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు అన్నారు. జిల్లాలోని బొల్లాపల్లిలోని బండ్లమోటు పోలీస్‌స్టేషన్‌లో మీతో - మీ ఎస్పీ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలల కిందట మీతో - మీ ఎస్పీ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. భార్యాభర్తల గొడవలు, పొలం గట్ల తగాదాలతో పంతాలకు పోయి నష్టపోవద్దనీ, గ్రామాల్లోనే కూర్చొని సర్దుకుపోవాలనీ సూచించారు. బొల్లాపల్లిలోని పోలీస్ స్టేషన్‌ను బండ్లమోటు పోలీస్‌స్టేషన్‌గా, బొల్లాపల్లిలో జెడ్పీ హైస్కూల్‌ను ఉన్న బండ్లమోటు జెడ్పీ హైస్కూల్‌గా పిలుస్తున్నారనీ, వీటిని బొల్లాపల్లిగా మార్చాలనీ బొల్లాపల్లికి చెందిన సర్పంచ్ షేక్ ఖాశీం, దిబ్బయ్య, లింగయ్య, సుభాని తదితరులు ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. గతంలో ఇక్కడ ఉన్న బ్యాంక్‌ను వినుకొండకు మార్చడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనీ, ఈ సమస్యలను పరిష్కరించాలనీ కోరారు.

గరికపాడులో ఏడేళ్ల క్రితం రెండు వర్గాలకు చెందిన 80 మందిపై రౌడీషీట్‌లు తెరిచారు... వారిలో కొందరిని కేసుల నుంచి తొలగించగా మరికొందరిపై కేసులు అలాగే ఉన్నాయి... వీరిపైనా రౌడీషీట్‌ను తొలగించాలని వైసీపీ వినుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు ఎస్పీకి వినతిపత్రం అందించారు. గిరిజన ఎస్టీ బాలికల హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు వి.కోటానాయక్, మేరాజోత్ హనుమానాయక్ ఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం సుగాలీల పెద్దనాయకుడు ధరించే తలపాగాను, శాలువాను, మెమెంటోను ఎస్పీకి కోటానాయక్, హనుమానాయక్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేశ్వరరావు, ఎస్ఐలు ఎం.వి.చరణ్, పట్టాభిరామయ్య, వివిధ గ్రామాలకు చెందిన ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.


ట్రాన్స్‌ఫార్మర్ చోరుల పట్టివేత

- గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 125 ట్రాన్స్‌ఫార్మర్ల అపహరణ
- వాటిలోని రాగితీగతో ప్లేట్లు తయారుచేసి అమ్మకం
- గుట్టురట్టు చేసిన దుర్గి పోలీసులు



కేసు వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

బొల్లాపల్లి, జనవరి 6: అంతర్ జిల్లాల ట్రాన్స్‌ఫార్మర్ల దొంగల కేసును దుర్గి పోలీసులు ఛేదించినట్లు ఎస్పీ అప్పలనాయుడు తెలిపారు. బొల్లాపల్లి మండలంలో నిర్వహించిన మీతో మీ ఎస్పీ కార్యక్రమానికి హాజరైన ఆయన విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. దుర్గి మండలం అడిగొప్పల గ్రామపరిధిలోని నిదానంపాడు క్రాస్‌రోడ్డు వద్ద శనివారం ఉదయం 4 గంటల సమయంలో దుర్గి పోలీసులు ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలను పట్టుకున్నారు. సత్తెనపల్లికి చెందిన వనపర్తి సుబ్బోజి, పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామానికి చెందిన పాలపర్తి సాంబయ్య, గుంటూరుకు చెందిన పోలిశెట్టి రవిలను అరెస్ట్ చేసి విచారించగా విస్తుగొలిపే విషయాలు బయటకు వచ్చాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో 125 ట్రాన్స్‌ఫార్మర్లను చోరీ చేశారు. వాటిలోని రాగితీగను తీసి, గుంటూరు లాలాపేట సమీపంలో కరిగించి వాటిని ప్లేట్ల రూపంలో విక్రయించేవారు. వారి నుంచి 1700 కిలోల రాగిప్లేట్లను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.7,56,500 ఉంటుందని ఎస్పీ తెలిపారు. వీరు దొంగిలించిన మొత్తం ట్రాన్స్‌ఫార్మర్ల విలువ రూ. 81.25 లక్షలు ఉంటుందని చెప్పారు. నిందితులపై పలు స్టేషన్లలో కేసులు ఉన్నట్లు తెలిపారు. కేసును ఛేదించిన దుర్గి డీఎస్పీ ప్రసాద్, ఎస్ఐ సుబ్బానాయుడుకు అవార్డులు ఇస్తామని చెప్పారు.



శిక్షణా తరగతుల్లో ప్రసంగిస్తున్న పాలేకర్

ప్రకృతి సేద్యంతో నీరు ఆదా

- వ్యవసాయంలో వృధా అవుతున్న 90 శాతం విద్యుత్, నీరు
- యాజమాన్య పద్ధతులతో మేలు
- ప్రకృతి సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్

గుంటూరు (ఆంధ్రజ్యోతి), జనవరి 6 : ప్రస్తుతం దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో నీరు, విద్యుత్ 90 శాతం వృధా అవుతున్నట్లు ప్రకృతి సేద్యం, పెట్టుబడి లేని సాగు సృష్టికర్త సుభాష్ పాలేకర్ అన్నారు. వృధా అవుతున్న 90 శాతాన్ని ఆదా చేసి దానిని ఇతర రంగాలకు ఉపయోగించుకుంటే దేశం అన్ని విభాగాల్లో ముందంజలో ఉంటుందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురు బైబిల్ మిషన్ గ్రౌండ్‌లో ఏడో రోజు శనివారం ప్రకృతి సేద్యం శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. పాలేకర్ మాట్లాడుతూ పొలాలకు నీళ్లు పెట్టే సమయంలో సాలును వదిలి మరో సాలుకు నీరు అందే విధంగా చూడాలన్నారు. ఈ విధంగా మార్చి మార్చి నీరు పెడుతుంటే భూమి అంతా తడుస్తుందన్నారు. నీరు పెట్టని సాలులో పంటల ఆకులతో భూమిని కప్పాలన్నారు. ఈ ఆకుల ద్వారా భూమిలో ఉండే వేళ్లు ఆహారాన్ని తీసుకుంటాయన్నారు. విద్యుత్ వాడకంలో కూడా సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే 90శాతం ఆదా చేయవచ్చన్నారు. భూమిలో సేంద్రియ కర్బనం 2.5 శాతం ఉండాలన్నారు. మన భూముల్లో 0.2శాతం కర్బనం ఉందన్నారు. కర్బనం 2.5 శాతం ఉంటే వరి ఎకరానికి 120 క్వింటాళ్ళు పండుతుందన్నారు. కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కడియాల రాఘవరావు మాట్లాడుతూ ఎక్కువ మోతాదులో రసాయనిక ఎరువులు, పురుగు మందులను ఉపయోగిస్తున్నారని, దీని వల్ల ఖర్చులు పెరుగుతున్నాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో విషతుల్యాలు చేరి అంతర్జాతీయ మార్కెట్‌లో మన ఉత్పత్తులను ఇతర దేశాలు దిగుమతి చేసుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 3 - 4 ఏళ్లలో పూర్తిస్థాయిలో ప్రకృతి సేద్యం అమలు అయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు వ్యవసాయ ప్రభుత్వ సలహాదారుడు పెండేకంటి విజయ్‌కుమార్ అన్నారు. ఏప్రిల్ - సెప్టెంబరులో విశాఖ, అనంతపురం జిల్లాల్లో ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. జేసీ 2 ముంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ప్రకృతి సేద్యంపై రైతుల దృష్టిని పెంచామన్నారు. సదస్సులో వ్యవసాయశాఖ జేడీ విజయభారతి, డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం డీడీ సుబ్బారావు, జిల్లా అధికారి రామ్మోహన్, ఏవో రవి తదితరులు ప్రసంగించారు.

ప్రకృతి సేద్యంపై రైతుల్లో చర్చలు

పాలేకర్ ప్రసంగం పూర్తయిన తరువాత శిక్షణకు హాజరైన వారు బృంద చర్చల్లో పాల్గొంటున్నారు. ఇతర దేశాలు, నగరాల నుంచి ఐటీ రంగంలో ఉన్న సమారు 500 మంది, జీరో బడ్జెట్ సేద్యం విభాగంలో పనిచేస్తున్న సుమారు 5వేల మంది అధికారులు, ఉద్యోగులు, సుమారు రెండు వేల మంది రైతులు ఆయా చర్చల్లో భాగస్వాములు అవుతున్నారు. ఆవుతో 30 ఎకరాలు ఎలా పండుతుందంటూ రైతులు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. ఈ దశలో ఫాలేకర్ రెండు రోజుల క్రితం వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కళాశాలను మూసి వేయాలని లేదా సిలబస్ మార్చాలని చేసిన ప్రకటనపై అధికారులు, ఉద్యోగులు పెదవి విరుస్తున్నారు.




హాజరైన రైతులు

ప్రకృతి సేద్యమే దిక్కు..



సీమ నుంచి కరువును తరిమేయ్యాలంటే ప్రకృతి సేద్యమే దిక్కు. 30 ఏళ్ల నుంచి వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నా. ఏటేటా నష్టాలే.. 2007 నుంచి ప్రకృతి సేద్యానికి మారా. ఈ సేద్యంలో నీటి వినియోగం చాలా తక్కువ. దీంతో సాగు హాయిగా సాగుతోంది. వ్యవసాయంతో పాటు పాడిని వృద్ధి చేశా. 30 ఆవులు ఉన్నాయి. లీటర్ ఆవుపాలు రూ.72కు అమ్ముతున్నా. బియ్యం కేజీ రూ.75 విక్రయిస్తున్నాను. **- నరసింహారెడ్డి, చిత్తూరు**

పదేళ్ల కిందట పాలేకర్‌తో సభ ఏర్పాటు చేశా..



పాలేకర్‌తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి సారిగా 2008లో 700మందితో కృష్ణా జిల్లాలో సభ నిర్వహించా. అప్పటి నుంచి ప్రకృతి సేద్యంలో 3 ఎకరాల్లో కూరగాయలు, 30 ఎకరాల్లో పామాయిల్ సేద్యం చేస్తున్నా. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో మనుషుల ఆరోగ్యానికి, భూ ఆరోగ్యానికి ఈ సేద్యం ఎంతో మేలు చేస్తుంది. ఈ సేద్యం అభివృద్ధికి అన్నపూర్ణ ట్రస్టు ఏర్పాటు చేసి రైతులను చైతన్యం చేస్తున్నాం. **- కడియాల రాఘవరావు, కృష్ణా జెడ్పీటీసీ మాజీ చైర్మన్**

ఎగుమతులపై దృష్టి..

బీటెక్ అయిన తరువాత స్టార్టప్ కంపెనీ మొదలు పెట్టాలనుకుంటున్నా. ఏదైనా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి వ్యాపారం చేద్దాం అనుకున్నా. ప్రకృతి సేద్యంలో పండించిన పంటలకు డిమాండ్ ఎక్కువగా ఉందని తెలిసింది. అందుకే ఈ శిక్షణా తరగతులకు హాజరయ్యా. ఇక్కడ రైతులతో ఇంటరాక్ట్ అవుతున్నా. వారు పండించే పంటలకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే రెట్టింపు ఆదాయం వస్తుంది. **- సత్య జాహ్నవి, గుంటూరు**

ప్రకృతి సేద్యం ప్రయత్నిస్తా..



పంటలకు సంవత్సరానికో కొత్త తెగులు వస్తుంది. అది అంతుపట్టక వేల రూపాయల ఖరీదైన పురుగు మందులు పిచికారి చేస్తున్నాం. ఫలితం శూన్యం. ఖర్చులు పెరుగుతున్నాయి. దిగుబడులో మాత్రం మార్పు లేదు. ఎకరా మిరప తోటకు 15 నుంచి 20 బస్తాలు ఎరువులు చిమ్ముతున్నాం. ఈ పరిస్థితుల్లో ఈ పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయాన్ని ప్రయత్నిందాం అనుకుంటున్నాం. **- భవనం జయరామిరెడ్డి. తాళ్ళూరు**

వారసత్వ సంపదను పరిరక్షిద్దాం

- ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్
- అమరావతిలో సంక్రాంతి జీవన వారసత్వ సంబరాలు ప్రారంభం

అమరావతి, జనవరి 6: వారసత్వ సంపద పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. అమరావతిలో శనివారం ఆయన సంక్రాంతి జీవన వారసత్వ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారసత్వ కట్టడాల అభివృద్ధి కంటే పరిరక్షణ ప్రధానమన్నారు. అమరావతి అభివృద్ధిలో ఎవరైనా ఆటకం కల్పిస్తే సహించేది లేదన్నారు. అమరావతి వారసత్వ సంపద పరిరక్షణకు ప్రొఫెసర్ గల్లా అమరేశ్వర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ మరియు ఆర్కిటెక్చర్ కళాశాల ప్రొఫెసర్, మానవాభివృద్ధి మంత్రిత్వ శాఖ డైరక్టర్ డాక్టర్ మీనాక్షీ జైన్ మాట్లాడుతూ అమరావతి చరిత్రకు సంబంధించిన పూర్తి సమాచారంతో తమ కళాశాలకు చెందిన విద్యార్థులతో చిత్రాలు గీయించామన్నారు. గల్లా అమరేశ్వర్ మాట్లాడుతూ సంక్రాంతి జీవన వారసత్వ సంబరాల్లో రంగవల్లులు, యోగా, కూచిపూడి నృత్యాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 14వరకు సంబరాలు జరుగుతాయని తెలిపారు. అనంతరం అతిథులను అమరేశ్వర్ ఘనంగా సన్మానించారు.





బొబ్బిలి వీణను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, సంబరాలలో నృత్యం చేస్తున్న వారసత్వ అభివృద్ధి సలహాదారు గల్లా అమరేశ్వర్

హస్త కళా వస్తు ప్రదర్శన ప్రారంభం

అనంతరం లేపాక్షి, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆమరావతి వారసత్వ కేంద్రంలో ఏర్పాటు చేసిన హస్తకళా వస్తువులు, చేనేత ప్రదర్శనను ఎమ్మెల్యే కొమ్మాలపాటి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చేతి వృత్తులకు చేయూతనిచ్చి ప్రోత్సహించాలని సూచించారు. ఈ నెల 15 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుంది. లేపాక్షి జిల్లా మేనేజరు సుబ్బారావు, ప్రొఫెసర్ మీనాక్షీ జైన్, గల్లా అమరేశ్వర్, బలరాం, మల్లాది విష్ణు, జానీ, సర్పంచ్‌లు జి.నిర్మలాదేవి, యలమంద, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇన్నర్ రింగురోడ్డు ఫేజ్3కి టెండర్ల ఆహ్వానం

- ఫిబ్రవరి 5 ఆఖరు తేది



గుంటూరు (కార్పొరేషన్), జనవరి 6 : గుంటూరు నగరంలోని మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగురోడ్డు ఫేజ్3కి టెండర్లు ఆహ్వానించారు. రూ.33 కోట్లతో పనులు చేపట్టేందుకు సీఆర్డీయే టెండర్లను ఆహ్వానించింది. దీనిపై దృష్టి సారించిన అధికారులు ఫిబ్రవరి 5లోగా టెండర్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రతిపాదించారు. వచ్చే నెలాఖరులోగా ఫేజ్ 3 పనులు ప్రారంభం కానున్నాయి. ఆర్టీవో కార్యాలయం నుంచి పలకలూరు రోడ్డు వరకు ఫేజ్ 3 కింద అభివృద్ధి చేయనున్నారు.

సంక్షిప్తం

ముగిసిన ప్రజాభిప్రాయ సేకరణ



అమరావతి(ఆంధ్రజ్యోతి), జనవరి 6: రాజధానిలో ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహాయంతో అమలవుతున్న వరద నియంత్రణ పథకాలు చూపే సామాజిక, పర్యావరణ ప్రభావ అంచనా, పునరావాస కార్యాచరణ ప్రణాళిక ఇత్యాది అంశాలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించేందుకు సీఆర్డీయే శనివారం మందడం, నీరుకొండ, తుళ్లూరు, కృష్ణాయపాలెం గ్రామాల్లో సదస్సులను నిర్వహించింది. వీటిల్లో తొలుత సీఆర్డీయే అధికారులు ప్రపంచ బ్యాంక్ ప్రాజెక్టుల గురించి వివరించారు. ఆయా గ్రామాల ప్రజలు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, ప్రకృతి ప్రేమికులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని, తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. వారి సూచనలను ముసాయిదాలో పొందుపరుస్తామని సీఆర్డీయే అధికారులు చెప్పారు. సీఆర్డీయే స్ట్రాటజీ డైరెక్టర్ జేఎస్సార్కే శాస్త్రి, ఏడీసీ అధికారులు, టాటా అర్కాడిస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని నిర్మాణాల నిలిపివేత

అమరావతి(ఆంధ్రజ్యోతి), జనవరి 6: కృష్ణాజిల్లా పెనమలూరు మండలంలోని యనమలకుదురులో అనుమతి లేకుండా జరుగుతున్న 4 నిర్మాణాలను సీఆర్డీయే అధికారులు శనివారంనాడు అడ్డుకున్నారు. కొన్నిటి సెంట్రింగ్ తొలగించడంతోపాటు మరి కొన్నింట్లో బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న నిర్మాణ పనులను నిలిపివేయించారు. వ్యవసాయ జోన్‌లో నిర్మాణాలు చేపట్టరాదని, కాదని జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు పొందిన అనంతరమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్డీయే జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.ప్రసాదరావు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీలేఖ, కరుణ పాల్గొన్నారు.

నిర్మాణ అనుమతులపై అవగాహన

అమరావతి(ఆంధ్రజ్యోతి), జనవరి 6: రాజధానిలోని ఎల్పీఎస్ లేఅవుట్లలో నిర్మించే భవనాలకు 'బిమ్ బేస్డ్ బిల్డింగ్ అప్రూవల్ సిస్టం (బీబీఏఎస్)'లో అనుమతులను మంజూరు చేసే ప్రక్రియపై సీఆర్డీయే అధికారులు, ఇంజినీర్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, ఆర్కిటెక్ట్‌లకు సాఫ్ట్‌టెక్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భవన ప్లాన్ల 3-డి మోడల్‌ను రివెట్ (ఆర్.ఐ.వి.ఇ.టి) సాఫ్ట్‌వేర్‌లో తయారు చేసిన ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాల్సి ఉంటుందంటూ, సదరు ప్రక్రియ గురించి సవివరంగా తెలియజేశారు. సదరు ప్లాన్లను డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగాధికారులు పరిశీలించి, అన్నీ సరిగ్గా ఉంటే అనుమతులు మంజూరు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్డీయే సీనియర్ ప్లానింగ్ ఆఫీసర్ జి.నాగేశ్వరరావు, జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్లు చిట్టేల మధుసూదనరావు, టి.నరేంద్రనాథ్‌రెడ్డి, అసిస్టెంట్ ప్లానర్ ఆర్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



- రూ.80 కోట్లతో కామన్ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్న మనీష్ ఫ్లోర్ మిల్స్
- ఫుడ్ పార్కులోకి వచ్చే పరిశ్రమలన్నింటికీ ఉపయోగం
- త్వరలో శంకుస్థాపన

మల్లవల్లికి ఫుడ్‌పార్క్‌కు..

మరో మణిహారం



విజయవాడ (ఆంధ్రజ్యోతి), జనవరి 6: మల్లవల్లి మెగా ఫుడ్‌పార్క్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల అవసరాల కోసం కామన్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) ఏర్పాటుకు రంగం సిద్ధమైది. రూ.80 కోట్ల వ్యయంతో ఇది ఏర్పాటుకానుంది. సీపీసీ ఏర్పాటుకు ఏపీఐఐసీ పిలిచిన టెండర్లలో పాలు పంచుకున్న మనీష్ ఫ్లోర్ మిల్స్ సంస్థ దీని నిర్మాణ, నిర్వహణ బాధ్యతలను దక్కించుకుంది. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి హర్ శ్రిమత్‌కౌర్‌తో దీనికి శంకుస్థాపన చేయాలనుకున్నప్పటికీ ఆమె రాకపై స్పష్టత లేకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిపించాలని ఏపీఐఐసీ భావిస్తున్నట్టు సమాచారం. కామన్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) రాకతో మెగా ఫుడ్‌పార్కుకే కళ రాబోతోంది. మెగా ఫుడ్ పార్కులో కేంద్ర ప్రభుత్వ ఇండస్ట్రియల్ కారిడార్ పోర్షన్‌కు సంబంధించి ఇప్పటికే ఏపీఐఐసీ అధికారులు ఆన్‌లైన్‌లో ప్లాట్ల వివరాలు పెట్టారు. పలు సంస్థల నుంచి దరఖాస్తులు వచ్చాయి. ఆయా సంస్థలను పిలిచి ప్రతినిధి బృందాలతో చర్చలు జరపాల్సి ఉంది.

ఫుడ్ పార్క్‌కే తలమానికం..

సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) అనేది మెగా ఫుడ్ పార్కుకే తలమానికం. మెగా ఫుడ్ పార్కులో వివిధ ఫుడ్ ప్రాసెసింగ్, ఆహార అనుబంధ పరిశ్రమలు వస్తాయి. ఈ పరిశ్రమలన్నింటికీ కామన్‌గా ఉండే అవసరాలు కొన్ని ఉంటాయి. వాటి కోసమని ఖరీదైన యంత్ర సామాగ్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. సీపీసీ సేవలను తీసుకుంటే సరిపోతుంది. దీనిలో జ్యూస్ ఎక్సకవేటర్లు ఉంటాయి. ఆహార ఉత్పత్తులను ప్యాకింగ్ చేసే యూనిట్, ఆహార ఉత్పత్తులను భద్రంగా ఉంచటానికి వేర్ హౌసింగ్, ఆహార ఉత్పత్తులను నిల్వ ఉంచటానికి కోల్డ్‌స్టోరేజ్, ఫ్యాక్టరీ షెడ్లు వంటివి ఉంటాయి. ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలంటే కోట్లాది రూపాయల ఖర్చు అవుతుంది. అదేదో కామన్‌గా ఉపయోగించుకునే అవకాశం ఉంటే ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. మనీష్ ఫ్లోర్ మిల్స్ వారు దీనిని నిర్మించటంతో పాటు మూడు సంవత్సరాల పాటు దీని నిర్వహణ కూడా చేపడతారు. ఈ సంస్థద్వారా సేవలు పొందాలనుకునే యూనిట్ల నుంచి స్వల్పంగా యూజర్ ఛార్జీలను ఈ సంస్థ వసూలు చేస్తుంది.

వైభవోపేతం.. గాయత్రీ యజ్ఞం



మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు తిలకం దిద్దుతున్న బ్రిజ్‌మోహన్‌గౌర్

- చినకాకానిలో అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం ప్రారంభం
- తరలివచ్చిన భక్తులు
- ఆశీర్వచనాలు అందుకున్న మంత్రి ప్రత్తిపాటి

మంగళగిరి రూరల్, జనవరి 6: మంగళగిరి మండలం చినకాకాని ఎన్ఆర్ఐ వైద్య కళాశాల ప్రాంగణంలో శనివారం అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. యాగంలో ప్రధాన ఘట్టమైన దేవపూజ ఉదయం 7.30 గంటలకు ఆరంభమైంది. యజ్ఞశాలకు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మహిళా భక్తులు తీసుకొచ్చిన 11 వేల మంగళ కలశాలను యాగశాల ప్రాంగణంలోని 502 యజ్ఞ కుండాల చుట్టూ ప్రతిష్టించి ప్రత్యేకంగా కలశారాధన నిర్వహించారు. 1926 నుంచి తేజోమయంగా ప్రజ్వరిల్లుతున్న అఖండ జ్యోతి నుంచి ప్రత్యేక అగ్నిని యజ్ఞాచార్యులు తీసుకురాగా 502 యజ్ఞ కుండాలలో అగ్ని ప్రతిష్ట నిర్వహించారు. యజ్ఞ ప్రధానాచార్యులు విశ్వగాయత్రీ పరివార్ ప్రధాన కార్యకర్తలు డాక్టర్ బ్రిజ్ మోహన్‌గౌర్, పండిట్ వీరేశ్వర్ ఉపాధ్యాయుల చేతుల మీదుగా రుత్విక్కులందరు అన్ని యజ్ఞ కుండాల వద్ద అగ్ని ప్రతిష్ట నిర్వహించారు. ఒక్కో యజ్ఞ కుండలం వద్ద నాలుగు దంపతుల జంటల చొప్పున మొత్తం 502 కుండాల్లో ఒకసారి నాలుగున్నర వేలమంది కూర్చుని గాయత్రీ యజ్ఞం నిర్వహించారు. సాయంత్రం పండిట్ వీరేశ్వర్ ఉపాధ్యాయుల ధార్మిక ప్రవచనం జరిగింది. గాయత్రీ యజ్ఞం విశిష్టత, నైతిక విలువలు, ఇతర ధార్మిక విషయాలపై వారు తమ ప్రవచనాలను అందించారు. భక్తి సంగీత విభావరి కొనసాగింది. రాష్ట్ర మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మహాయజ్ఞశాలకు విచ్చేసి యజ్ఞ ప్రధానాచార్యుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మంగళగిరి మునిసిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, ఆకుల ఉమామహేశ్వరరావు, మన్నెం రమేష్, గోవాడ రవి తదితరులు మంత్రి వెంట ఉన్నారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి యజ్ఞశాలకు విచ్చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అఖిల విశ్వ గాయత్రీ పరివార్ దక్షిణ ప్రాంత ప్రతినిధి అశ్వనీ సుబ్బారావు, మంగళగిరి గాయత్రీ ట్రస్ట్ అధ్యక్షులు భోజనపల్లి ప్రసాద్, సీతారామశర్మ (బహదూర్), పేర్ల వెంకటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.



ప్రత్యేక జ్యోతులను తీసుకు వస్తున్న విదేశీ భక్తులు



ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్సీ రామకృష్ణ, మన్నవ

టీడీపీ, బీజేపీ దొందూ దొందే..

- పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలి
- రఘువీరా డిమాండ్



మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి

గన్నవరం జనవరి 6 : పోలవరం నిర్మాణంలో టీడీపీ, బీజేపీలు పేరుగొప్ప కోసం కొట్టుకుంటున్నాయని ఏపీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి ఆరోపించారు. ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు పాదయాత్రకు వెళుతున్న ఆయనకు శనివారం గన్నవరంలో పార్టీ నేతలు స్వాగతం పలికారు. పట్టణంలోని తీన్‌మూర్తి చౌక్‌లో నెహ్రూ, ఇందిర, రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘువీరా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన పోలవరం ప్రాజెక్టును వీళ్ళేదో ఉద్ధరించినట్టుగా చెప్పుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. పోలవరాన్ని కేంద్ర నిధులతోనే పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7నుంచి 10వతేదీ వరకూ పాదయాత్ర చేపడుతున్నట్టు పేర్కొన్నారు. రూ.16వేలకోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టును నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తే ఇప్పుడు దానిని రూ.58వేల కోట్లకు పెంచారన్నారు. పోలవరం నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సహకరిస్తుందని తెలిపారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మ, అధ్యక్షుడు ధనేకుల మురళీమోహన్, పీసీసీ అధికార ప్రతినిధి వింత సంజీవరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కన్వీనర్, కొమ్మినేని మల్లిఖార్జునరావు, నర్రా సులోచన రాణి, ప్రదీప్, రవికుమార్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆయుర్వేద వైద్యం

➾ చాలా కాలంగా మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్నారా? 35సం॥ల అనుభవం కలిగిన అను వంశిక హోమియో వైద్యం ద్వారా 6 నెలలలో నివారణ, 1నెల వాడిచూడండి. ఫోన్: 9010741874
AJG-442825

జ్యోతిష్యం

➾ శ్రీ అగస్తీయ నాడీ జ్యోతిష్యాలయం తమిళనాడు వైదీశ్వరం కొయి బ్రాంచ్, మీ చేతి బ్రొటన వేలు ముద్ర ద్వారా మీ జీవిత చరిత్రను తాళ్ళపత్ర గ్రంధాల ద్వారా చెప్పబడును. గుంటూరు. ఫోన్: 8978215913
SAA-643

➾ శ్రీ లక్ష్మీ గణపతి జ్యోతిష్యాలయము జెమిని స్కూల్ ఎదురు, 2/12 బ్రాడీపేట, గుంటూరు-2. ఫోన్: 9394309638, 9390025758
AJG-442595

➾ జ్యోతిష్య శాస్త్రం తెలిసి శాస్త్రం మీద గౌరవం ఉండి వందల, వేల జాతకాలు రిశర్చ్ చేస్తు జీవనఉపాధి పొందాలనుకునే బ్రాహ్మణులు సంప్రా॥ C/o సప్తపది మ్యారేజెస్. ఫోన్: 7680902457
Rk-562

హస్త సాముద్రికము

➾ మీ రెండు హస్తములలోని రేఖలను, గ్రహస్థానాలను, గుర్తులను, పుట్టు మచ్చలను చూసి, మీ భవిష్యత్తుకు చెందిన ముఖ్యవిషయాలు నాకు సాధ్యమైనంతవరకు చెప్పగలను. గృహవాస్తు చూడబడును. అప్పికట్ల వెంకటేశ్వరరావు సిద్ధాంతి, చినరావూరు పార్క్ దగ్గర, తెనాలి. ఫోన్ : 9441452404
AJG-442848

టూర్స్ & ట్రావెల్స్

➾ ఉజ్జయినీ, ఓంకారేశ్వరము, ఆలహాబాద్, అయోధ్య, దయా, బుద్ధగయా, వారణాసి 10రోజుల ప్యాకేజి సంప్రా॥ ఆర్గనైజర్, యర్రంశెట్టి. రాంబాబు. ఫోన్: 9908377790, 8247759896
AJG-448207

➾ హరిద్వార్, ఋషికేష్, కేదరినాథ్, బద్రీనాథ్, బ్రహ్మకపాలం, గంగోత్రి, యమునోత్రి, ఢిల్లీ, ఆగ్రా, మధుర, బృందావనం. ప్రయాణం తే: 3-05-2018. 3 టైర్ A/c బస్సు, A/c రైలు, A/c రూంలు 17రోజులు, అన్ని వసతులతో టిక్కెట్ 1కి 25,999/- సం.ప్ర: S.T.ట్రావెల్స్ సెల్: 9885853240
AJR-422226

కొనబడును

పాత కలప కొనబడును

➾ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్డులు నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, ఇనుపగేట్లు కొనబడును. సంప్రా॥ 9885016500, 9949977531
AJG-44314

అమ్మకము

➾ స్టోన్ క్రషర్ అమ్మకమునకు లేదా అద్దెకు ఇవ్వబడును. ప్రకాశం (D.T) అద్దంకి (మం). ఫోన్: 9989383388, 8328609188
AJG-448105

➾ గుంటూరు కొత్త కాలనీ (రిజిస్ట్రేషన్ లోను సదుపాయం) 3వ లైనులో 50 గజాల స్థలంలో గల బిల్డింగ్, ఫుల్ ఫినిషింగ్, ఉత్తరం ఫేసింగ్‌తో అమ్మకానికి కలదు. 18 లక్షలు. ఫోన్: 9397606055
AJG-448308

➾ మారుతీ నగర్, 9వ లైను వినాయకుని గుడి వేనుక రోడ్డు నందు 148 చ॥గ॥ స్థలంలో Single Bed Room లో ఇల్లు చుట్టుత ప్రహరి గోడ, బోర్ వాటర్, మున్సిపల్ వాటర్ సదుపాయంతో అమ్మకానికి కలదు. ఫోన్: 7981085127
AJG-443376

తారు అమ్మబడును

➾ కాంట్రాక్టర్లకు శుభవార్త! బల్క్‌లో & డ్రమ్స్‌తో తారు అమ్మబడును. ARESEXIM Pvt Ltd. Sri Siddi Vigneswara Rural Godown. Vejendla, Tenali-Guntur Road. Cont: 98484 98629, 9951603997
RK-569

రియల్ ఎస్టేట్

➾ Contract పద్ధతిన Buildings, Apartments, Civil works చేయబడును. సంప్రదించండి ఫోన్ : 8500667878.
AJG-443360

➾ గుంటూరు-విజయవాడ హైవేలో పెదకాకాని MRO ఆఫీసు దగ్గర, హిందూ ఫార్మసీ కాలేజిని అనుకొని వెంటనే కన్‌స్ట్రక్షన్‌కు పనికి వచ్చు 497చ॥గ॥ ప్లాటు అమ్మబడును. సంప్రా॥ 93925 11116.
NAM-653

➾ గజం : 3500, విద్యా, వైద్య, వాణిజ్య కేంద్రంగా త్వరలో గ్రేటర్ మున్సిపాలిటి జిల్లా కాబోవుచున్న నర్సరావుపేటలో సెంటు 1,69,500/- కరెంటు, కన్వర్షన్, 30 అ॥రో॥, 11వేల రూ॥ బుకింగ్, సంక్రాంతికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. సంప్రా॥ 9000679320.
AJG-442506

➾ గుంటూరు సిటీ, గోరంట్లలోని, అంజలి, కల్పతరువు, భవానీ, మధురనగర్, లాం, చలపతి, GPR పెదకాకాని, కొత్తబైపాస్, ప్లాట్లు అ/కొ, సంప్రా॥ 9492770739, 9014826262.(జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత).
AJG-443070

➾ ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన కోటప్పకొండ ప్రక్కన 30 ఎకరాల DTCP వెంచర్ నందు 12-36 నెలల సులభవాయిదాలలో తక్కువ ధరలో ప్లాట్‌లు అమరావతి దగ్గర CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. సెల్ : 9550695955.
SAAA-633

స్థలం అమ్మకము

➾ గుంటూరులోని వెంకటరమణ కాలనీ, వేణు గోపాలస్వామి గుడి వెనుక లైను, సంతోష్‌నగర్‌లో 309గ॥ల దక్షిణ ఫేసింగ్ గల ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. ఫోన్ : 9949930241
AJG-443372

➾ గుంటూరు RTC బస్టాండ్‌కు ఉత్తరం వైపు పాత రైల్వే క్యాబిన్‌కు దక్షిణం 948చ॥గ॥ 7 కొబ్బరి చెట్లున్న స్థలం అమ్మబడును. Cell : 8978511498.
AJG-448084

➾ గుంటూరు వెంకటరమణ కాలనీ 5వ లైను GNR Model School ప్రక్క వీధిలో ఉత్తరం ఫేసింగులో 250చ॥గ॥ స్థలము అమ్మకమునకు. ఫోన్: 88856 86420, 9490101300
AJG-448312

➾ గుంటూరు, అమరావతి రోడ్డు, నగరాలు, 1/5 హిమనినగర్ నందు 130చ॥గ॥ (37 X 31) స్థలంలో 2 పోర్షన్‌లతో రేకుల ఇల్లు, తూర్పు ఫేసింగ్‌తో 103చ॥గ॥ (30 X 31) స్థలం మరియు రెండు 80 గ॥ల స్థలాలు (23 X 31) అమ్మబడును. 8919875123
AJG-443018

➾ గుంటూరు మంగళ్‌దాస్ నగర్ 3వ లైనులో 51x67, కొలతలు గల ఖాళీ స్థలం, గోడౌన్‌కు ఇళ్ళు కట్టుకొనుటకు ఉత్తర ఫేసింగ్ గల ఖాళీ స్థలం అమ్మబడును. ఫోన్: 8309056487, 9440261161
AJG-443351

1016 చ॥గ॥ల కమర్షియల్ స్థలం అమ్మకము

➾ గుంటూరు సిటీ నందు పొన్నూరు రోడ్‌లో, శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ఎదురు 1016 చ॥గ॥ల స్థలం షాపింగ్ కాంప్లెక్స్‌లకు, వ్యాపార సముదాయాలకు, కార్ బైక్ షోరూమ్‌లకు అనువైన కమర్షియల్ స్థలం, మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో 8అ॥ల కాంక్రీట్ ప్రహరీ, 3ఫేస్ కరెంట్,వాటర్ బోరు, డస్ట్ ఫుల్లింగ్ రెండు కలర్డు ర్యాంపులు, రెండు పెద్ద గేట్లతో, అమ్మకానికి కలదు. ఫోన్: 9573268961, 8186814894
AJG-443034

ఇళ్లు అమ్మకము

➾ గుంటూరు సిటీలో CHAKRI అపార్ట్‌మెంట్, చంద్రమౌళినగర్ 6/2, 3rd ఫ్లోర్, 3BHK ఫుల్ ఫినిష్డ్ తో అమ్మకానికి కలదు. 9618888686.
AJG-443057

PLOT FOR SALE

➾ నూతన రాజధాని దగ్గరలో, మంగళగిరి హైవే, నూతన సాఫ్ట్‌వేర్ కంపెనీ, 11 అంతస్తుల హైరేజ్ అపార్ట్‌మెంట్ మధ్య తూర్పు ఫేసింగ్ గల 2018 చ॥గ॥ల స్థలం అమ్మకం లేదా డెవలప్‌మెంట్‌కు కలదు. ఫోన్: 99899 99057, 88855 50507
AJG-448301

➾ గుంటూరు- ఇండిపెండెంట్ హౌసెస్, డూప్లెక్స్ అపార్ట్‌మెంట్ ప్లాట్స్- CRDA అప్రూవ్ విత్ లోన్‌తో కలవు. రాజధాని ఏరియాలో ఫ్లాట్స్ కలవు. సంప్రా॥ 9603448425
AJG-442686

SALE/LEASE
COMMERCIAL COMPLEX
@ SYAMALANAGAR GUNTUR
* STILT PLUS 5 FLOORS
* EACH FLOOR 3600SQ FEET

SUITABLE FOR
* SUPER MARKET,
* OFFICES, SHOPS,
* FUNCTION HALLS &
* REST ROOMS etc.,

✆9032237667

KALYAN ADS

➾ గుంటూరు నూతన రాజధాని దగ్గరలో అమరావతి రోడ్డు లాం చలపతి కాలేజ్ & N.G రంగా అగ్రికల్చరల్ కాలేజ్ దగ్గర, ఉత్తరం X పడమర కార్నర్ 227 గ॥లు 39.1 X 51.6 కొలతలతో గల స్థలం అమ్మబడును. డైరెక్ట్ పార్టీ. నో బ్రోకర్స్. ఫోన్: 9676727077
AJG-448309

➾ తెనాలి రైల్వేస్టేషన్ నుండి కట్టెవరం వెళ్ళె దారిలో కొబ్బరి తోటలు దగ్గర ఇళ్ళ మధ్యలో 200చ॥గ॥ స్థలం తక్కువ రేటుకు కలదు. ఫోన్: 9676139786, 98488 88846
SAAA-636

➾ నరసరావుపేట- కోటప్పకొండ సమీపంలో DTCP లే అవుటులో ప్లాట్లు 133చ॥గ॥లు రూ4,80,000 మాత్రమే 36 నెలలు తరువాత ప్లాటు వద్దంటే 2రూ॥ వడ్డీతో క్యాష్ బ్యాక్. ఫోన్: 8247579837
NV-167

➾ తెనాలిలో ఖాళీ స్థలం 200 చ.గజాలు, బుర్రిపాలెం మాంటిస్సోరి స్కూల్-సత్యసాయిబాబా గుడి దగ్గరలో, కుక్కల వారి వీధిలో కలదు. ఫోన్:9908990068 / 9440433503
AJH-16035

FLATS FOR SALE

➾ తెనాలి మార్కెట్ యార్డ్ ఎదురు రిలయన్స్ పెట్రోలు బంకు ప్రక్క వీధిలో సింధూప్రియా అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్‌లోని 2 బెడ్‌రూమ్ అమ్మకమునకు కలదు. (1400 Sft), Flat No.005, Cell: 8179113334.
AJG-448088

➾ గుంటూరు, శ్యామలానగర్ 10వ లైను, ఐశ్వర్య రెసిడెన్సీ, F.No. 102, తూర్పు ఫేసింగ్, 1st ఫ్లోర్, 1080 Sft. కార్ పార్కింగ్ & మున్సిపల్ వాటర్ సౌకర్యంతో అమ్మకానికి కలదు. Ph: 7981085127.
AJG-443375

➾ For Sale 2BHK Flats Full Finished ready for Occupation at JKC College Road by Sri Sri Constructions. Ph: 8106723530
KC-1967

➾ Sft. రూ. 2,500/- మాత్రమే. శరవేగంగా నిర్మాణం జరుగుతున్న మంగళగిరి NRI దగ్గర ఆశ్రిత ప్యారడైజ్ నందు 2 & 3 BHK ఫ్లాట్స్ అమ్మకం. సంప్ర. సెల్ : 82977 01800
AJB-442382

➾ గుంటూరు, SVN కాలనీ 7/2 పార్క్ దగ్గర, సెంట్రల్ పార్క్ అపార్ట్‌మెంట్ నందు గృహప్రవేశానికి సిద్దంగా ఉన్న అన్ని వసతులు కలిగిన 3 బెడ్ రూమ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 9246968855.
PAA-1970

➾ గుంటూరు సిటీ తురకపాలెం రోడ్ ప్రగతి నగర్ నందు కార్తికేయ రెసిడెన్సీ నందు 2BHK 1190చ॥ ఫ్లాట్లు Full Finished Flats కలవు (Rs. For (SF)-2500/-) Ph: 8297321234, 9440613204 తియ్యటి గ్రౌండ్ వాటర్ కలదు.
AJG-442670

➾ గుంటూరు, శ్యామలానగర్, 8వ లైను (Ext) Experts కాలేజి ప్రక్కన శ్రీ నాగమహాలక్ష్మి నిలయం, 5వ ఫ్లోర్ నందు ఫుల్ ఫినిష్డ్ 2BHK, 1200 Sft. ఉత్తరం ఫేసింగ్ గల ఫ్లాట్, కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. Ph: 8121212525.
AJG-442721

➾ గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు భాష్యం స్కూల్ ప్రక్కన 1250 SFT గల 2BHK ఫ్లాట్స్ 100% వాస్తు కలిగిన Bank లోన్ మరియు తీయని గ్రౌండ్ వాటర్ సౌకర్యం కలదు. శ్రీ మానస బిల్డర్స్ & డెవలపర్స్. ఫోన్: 9346441024
RK-524

➾ గుంటూరు విద్యానగర్ 1వ లైను Exten వైశ్యా బ్యాంక్ కాలనీ 3వ లైనులో నూతన Super Lexuary 3BHK, 3 Flats (2112) Sft తూర్పు ఫేసింగ్ అమ్మకము. ఫోన్: 7702688899
RK-554

➾ JKC కాలేజి నుండి RTO ఆఫీసు రోడ్డు నందు 3BHK 100% వాస్తు ఫుల్‌ఫినిష్డ్ 4FLATS తూర్పు ఫేసింగ్ 1615 SFT. ఫోన్: 7842606669, 8790009509
RK-528

➾ 2BHK Flats 1145 Sq.ft full furniture ready for Occupation at Inner ring Road Guntur, Municipal Administrative Office back side by TNR Constructions. Ph: 98481 34857, 99661 24453
KC-1835

హరిప్రియగంగ కన్‌స్ట్రక్షన్స్

➾ గుంటూరు మున్సిపాలిటీ ఏరియాలో చేరిన గోరంట్ల శివాలయానికి తూర్పు వైపు 125చ॥గ॥ల స్థలం, ఇండిపెండెంట్ హౌస్, డూప్లెక్స్ హౌస్ అమ్మబడును. ఫోన్: 9948557213
AJG-443355

శివగంగ కన్‌స్ట్రక్షన్స్

➾ నగరాలు 2BHK(1140), గోరంట్ల, 2BHK (1155, 1080) తూర్పు, పడమర ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్లు అతి తక్కువ ధరలో (గ్రౌండ్ వాటర్ మంచినీరు) అమ్మబడును. శివగంగ కన్‌స్ట్రక్షన్స్, గోరంట్ల, గుంటూరు. ఫోన్ : 9848825956, 9951326023, 9603446834
AJG-448357

అద్దెకు

➾ గుంటూరు, కొరిటెపాడు దగ్గర బాలాజీనగర్, 2వ లైను, 2BHK ఇండిపెండెంట్ హౌస్ అద్దెకు కలదు. Rent: 9000/- సంప్రా॥ 9949930241.
AJG-443371

➾ గుంటూరు చుట్టుగుంట సెంటర్ నందు ఫుల్ ఫర్నీచర్ అన్ని గృహోపకరణములతో, కారు పార్కింగ్‌తో 1270 Sft, 2BHK ఫ్లాటు అద్దెకు కలదు. సంప్రా॥ శ్రీసాయివిల్లా అపార్ట్‌మెంట్, SBI పైన, ఫోన్ : 9030969099.
AJG-448303

➾ గుంటూరు జిన్నాటవరు వద్ద శీలంవారివీధిలో సింగిల్ బెడ్‌రూమ్ పోర్షన్ గ్రౌండ్ ఫ్లోరు అద్దెకు కలదు. సంప్రదించండి: 8790534711
AJG-443367

➾ గుంటూరు SP గారి బంగ్లా ఎదురు, తూర్పు ఫేస్, రెండు గదులు మరియు ఒక గది 24 గం॥లు మంచి నీరు, అన్ని వసతులతో ఫ్యామిలీలకు, బ్యాచిలర్స్‌కు అద్దెకు కలదు. 9959125860
AJG-443062

➾ గుంటూరు అమరావతి రోడ్డు HDFC బ్యాంకు దగ్గర తూర్పు ఫేసింగ్ 1 BHK మొదటి అంతస్థు అన్ని వసతులు గల ఇల్లు అద్దెకు కలదు. (ఎంప్లాయిస్‌కు ప్రాధ్యానత) సంప్రా॥ 9298055389
AJG-443353

కమర్షియల్

➾ బ్రాడీపేట 4/18 కమర్షియల్ బిజినెస్ సెంటర్‌లో సాయి మణికంఠ హోటల్ ఎదురుగా ఉన్న షాపు అద్దెకు ఇవ్వబడును. ఫోన్: 9912126695, 9884584181
AJG-443373

➾ 600 Sft, గ్రౌండ్ ఫ్లోర్, 4/18 బ్రాడీపేటలో క్లీనిక్స్, క్లీనికల్ లేబరేటర్స్, హాస్పటల్ మరియు ఇతర కమర్షియల్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ఫోన్: 9848264648, 8309189283
AJG-448313

➾ నల్లపాడులో 300చ॥గ॥లు గల 2 స్టేర్ బిల్డింగ్ మరియు వాటర్ ప్లాంట్, 3 ఫేస్ కరెంట్‌తో, ఇండస్ట్రీస్‌కు హాస్టల్స్‌కు, స్టూడెంట్స్‌కు, అన్ని కమర్షియల్ పర్పస్‌లకు అద్దెకు ఇవ్వబడును. ఫోన్: 7661014449, 9912878380
AJG-448311

➾ గుంటూరు నాజ్ సెంటర్, సెంట్రల్ ప్లాజా నందు ఎంట్రన్స్ షాపు నెం: 24, 1000Sft డూప్లెక్స్. హాస్పటల్స్, హోటల్స్‌కు, సెల్ పాయింట్‌లకు, బట్టల షాపులకు, అన్ని కమర్షియల్ పర్పస్‌లకు ఉపయోగపడు షాపు అద్దెకు ఇవ్వబడును. ఫోన్: 9394088181
AJG-443036

READY OCCUPY
5 FLATS - Each Floor 1 Flat
East Facing
3100 sft Full Furnished
6th lane, Krishna Nagar, Guntur

నెలకు 10,000 రూపాయలు అద్దె, 10సం॥ల అద్దె అగ్రిమెంట్ గల అపార్ట్‌మెంట్ నందు ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్, 1వ ఫేజ్, గుంటూరు.
98660 30052, 94406 42469
94403 97089

➾ గుంటూరు, కాకానిరోడ్డు, రిలయన్స్ పెట్రోలు బంకు వెనుక ఇన్నర్‌రింగ్‌రోడ్డు దగ్గరలో 7000చ॥అ॥లు గల గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. ఫోన్ : 9246483681.
AJG-443042

➾ తెనాలి బోస్ రోడ్ చిట్టి ఆంజనేయ స్వామి గుడి ఎదురు శ్రీ సూర్య ఇండేన్ గ్యాస్ పైన 950Sft కలిగిన షాపు అద్దెకు ఇవ్వబడును. ఫోన్: 9440077249
AJG-442849

➾ గుంటూరు జిన్నాటవర్ సెంటర్, New బిల్డింగ్, ఈస్ట్ ఫేసింగ్ టీ & టిఫిన్ కార్నర్ షాప్ గ్రౌడ్ ఫ్లోర్‌లో 3 షాపులు, 1st ఫ్లోర్‌లో 1 షాపు, వ్యాపార, వాణిజ్య ఆఫీసులకు అన్ని వసతులతో అద్దెకు కలవు. ఫోన్: 9032906790, 94402 93273
AJG-442734

➾ మంగళగిరి APCO ప్రక్కన సూర్య Estates నందు 1500 Sft కలిగిన గోడౌన్‌కు, లేదా ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ఫోన్: 9963613919
AJG-442850

ప్యాకర్స్ & మూవర్స్

➾ శ్రీ శ్రీనివాస ప్యాకర్స్ & మూవర్స్ డోర్ టు డోర్ సర్వీసెస్ ఆల్‌ఓవర్ ఇండియా. మీ ఇంటి సామాన్లు లోడింగ్, అన్‌లోడింగ్, ప్యాకింగ్ చేయబడును. పొట్టి శ్రీరాములు నగర్ 4వలైన్. ఫోన్ : 9393308290, 9396444370.
AJG-442581

పాత బిల్డింగ్స్ పగులగొట్టబడును

➾ పాత బిల్డింగ్స్, పాత పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, గోడౌన్స్ డిమాలిష్ చేయబడును. పాత దరవాజలు, కిటికీలు, పాత ఐరాన్ రేకులు, సిమెంట్ రేకులు, పాత కలప కొనబడును. సెల్లర్స్ తీయబడును. SK. వలి. 98494 81424, 8074677449
SAAA-549

చెదలు నివారణ

➾ చెదపురుగుల నివారణకు 15 సం॥ గ్యారెంటీ ప్రభుత్వ గుర్తింపు గల లాన్సర్ క్రాప్ సైన్స్ & పెస్ట్ కంట్రోల్ ఆఫీసులకు, బిల్డింగ్‌లకు, అపార్ట్‌మెంట్స్‌కు .పట్నం బజారు, గుంటూరు. ఫోన్: 9848131213
AJG-442677

➾ చెదపురుగుల నివారణ 20 సం॥లు గ్యారంటీ. సంప్రదించగలరు. యూనివర్సిల్ పెస్ట్ కంట్రోల్, జి.టి.రోడ్, గుంటూరు. ఫోన్ : 9030509880, 9705981969, 7702127789.
SAAA-512

లీకేజీ సమస్యలా?

➾ బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజిపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్రా॥ 9642458892
AJG-437129

బోర్‌వెల్స్

➾ విజయ బోర్‌వెల్స్ : 4 1/2, 6 1/2, బోర్లు సరసమైన ధరలకు వేయబడును. కొరిటిపాడు ఆంధ్రాబ్యాంకు పక్క సందు, గుంటూరు. ఫోన్ : 98662 22717, 96422 93293.
AJG-448358

బిజినెస్ ఆఫర్

➾ రూ.500 పెట్టుబడితో నెలకు అధికంగా లాభాలను ఆర్జించే అద్భుతమైన అవకాశం కొరకు సంప్రదించండి ☎ 9100889946 / 9100889947
AJH-15888

గోల్డ్ ఫైనాన్స్

➾ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 96520 89999
AJG-443096

➾ గోల్డ్ నెటిక్- బంగారం కొనబడును, బ్యాంకులలో తాకట్టు సంస్థలలో ఉన్న బంగారం విడిపించి కొత్త బంగారం ధరకే కొనబడును. మరియు గిఫ్ట్ కూపన్ ద్వారా బహుమతులు పొందండి. 96427 96420, 96427 96421
AJO-433414

స్పోకెన్ ఇంగ్లీష్

➾ చాలెంజ్ ఇంగ్లీషు 50 గళ్ళలో 50 రోజులలో మాట్లాడు రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులుకు హాజరుకండి. ప్రామాణిక, 7/1 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్ : 9440539029.
RK-560

డ్రైవింగ్ స్కూల్

➾ కీర్తి డ్రైవింగ్ స్కూల్, అనుభవజ్ఞులైన ఇన్‌స్ట్రక్టర్స్‌చే పర్ ఫెక్ట్ డ్రైవింగ్, అతి తక్కువ సమయంలో Wagonarతో నేర్పించడును. సూర్యదేవర కళ్యాణ మండపం ఎదురు, రింగురోడ్డు, గుంటూరు. Cell : 97041 18108
AJG-437099

సర్వీసెస్

➾ Fedex, DHL, ద్వారా, USA, UK, AUS, CANADA మరియు ఇతర దేశాలకు స్వీట్స్, హట్స్, పికిల్స్, క్లాత్, అప్లికేషన్, మెడిసిన్‌లు, సంక్రాంతి శుభాకాంక్షలు లతో తక్కువ ధరలకే కొరియర్ పంపబడును. ప్రో॥ జాగర్లమూడి: రవిశంకర్ Sai World wide Courier, C/o Sai Road world బృందావన్ గార్డెన్స్, గుంటూరు. ఫోన్: 9440443467
AJG-448164

➾ గ్యాస్ స్టవ్స్, కమర్షియల్ గ్యాస్‌స్టవ్స్, మిక్సి, ప్రెజర్ కుక్కర్స్, హ్యాండిల్స్, రైస్ కుక్కర్స్, ఎయిర్ కూలర్స్, గ్రైండర్స్, స్పేర్స్ అమ్మబడును. రిపేరు చేయబడును. గ్యాస్ గ్రీజర్స్, ఎలక్ట్రికల్ గ్రీజర్స్ రిపేరు మా ప్రత్యేకత. గుంటూరు, లాలాపేట, మూర్తి ఫ్యాషన్స్ ప్రక్కన. లక్ష్మీ స్పేర్స్. ఫోన్: 9866430984
AJG-442740

➾ అమ్జద్‌ఖాన్ సీలింగ్ వర్క్స్: అన్ని రకముల ఇళ్ళకు ఫ్లాట్స్‌కు, ఆఫీసులకు, సీలింగ్ వర్క్ చేయబడును. P.O.P. సీలింగ్ మరియు జిప్సమ్ బోర్డ్ వర్క్ మా ప్రత్యేకత. రాజావారి తోట 2వ లైను, గుంటూరు. ఫోన్: 7396692887, 8886719670
AJG-443009

➾ ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, సొంత గృహం నిర్మించుకునేవారికి బిల్డింగ్ ప్లాను, ఎస్టిమేషన్, సలహాలు, కట్టుబడి (కాంట్రాక్టు పద్ధతిని) అనుభవం గల వారిచే చేయబడును. సంప్రా॥ DVS కిషోర్, సదాశివనగర్ కాలనీ, Opp. లేడీస్ పాలిటెక్నిక్ కాలేజ్, H/No.1, గుజ్జనగుండ్ల, గుంటూరు. Ph: 8885427481/ Whatsapp
AJG-443163

పోయినవి

➾ గుంటూరు జిల్లా, వట్టి చెరుకూరు మండలం, లేమల్లే గ్రామం, చెందిన యర్రగుంట్ల వీరనారాయణ S/o వెంకట కృష్ణయ్య అను నేను నా పేరిట గల గోడపర్రు గ్రామ సర్వేనెం. 15-1రులో, 0.80 సెంట్లుకి చెందిన నెం:-1021రుగా జి G438437 గల పట్టా దారు పాస్ పుస్తకం గుంటూరు నుండి చేబ్రోలు వెళ్ళుతుండంగా మార్గ మధ్యంలో పోయినది, దొరికినవారు తెలియజేయగలరు. ఫోన్: 9494325345
AJG-448205

మ్యారేజ్ సర్వీసెస్

➾ క్రిస్టియన్ మ్యారేజ్ లైన్స్: గవర్నమెంట్ ఎంప్లాయిస్, బ్యాంక్ ఎంప్లాయిస్, డాక్టర్స్, ఇంజనీర్స్, మరియు ప్రైవేట్ ఎంప్లాయిస్‌కు మంచి సంబంధాలు కలవు. సెల్: 9676982230
AJD:443536

మిగతా 19వ పేజీలో...



మోటార్ సైకిల్ సూపర్‌మేన్!



సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒక దాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.

అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.



పజిల్ పూరించండి

			9			
		7		2		
	5		7		6	
4		6		?		8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి

sun	
boat	
heart	
snail	
puppy	
carrot	

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం



జవాబులు


జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)
జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
   a) Who is the speaker of these lines ?
   Ans: Mr. Henry slater
   b) Whom does 'they' denote?
   Ans: Elizabeth and Ben Jordan
   c) Why did the speaker doubt about their arrival ?
   Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier
2) They'll Stretch, won't they?
   a) Who is the speaker ?
   Ans: Mrs.Slater
   b) Who are these words addressed ?
   Ans: Mr. Slater
   c) What does 'they' denote ?
   Ans: Abel's slippers
3) What are they coming for? They have not been here for ages.
   a) What does 'for ages' mean?
   Ans: for so long
   b) 'They refer to ? '
   Ans: Mr and Mrs Jordan
4) Are you planning to pinch it ?
   a) Who is the speaker ?
   Ans: Victoria
   b)It refers to _______?
   Ans: Abel's bureau
5) I told him to put them on to stretch them; they were that new and hard
   a) Which phrase gives the meaning to wear ?
   Ans: put on
   b) Who is the speaker ?
   Ans: Amelia Slater
   c) Who had to put them on?
   Ans: Mr. Slater
6) Oh, grandpa, I'm so glad your are not dead!
   a) Who said this ?
   Ans: Victoria
   b) Why was the speaker happy?
   Ans: Because her grandpa was not dead
   c) Why was it assumed that grandpa was dead?
   Ans: Because grandpa was not moving
7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
   a) Who shared the things between them?
   Ans: Amelia ad Elizabeth
   b) Why did they share things?
   Ans: Because they thought that their father died
   c) Whose mother died ?
   Ans: The mother of Amelia and Elizabeth
8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
   a) Who is the speaker ?
   Ans: The potter
   b) Whom did he want to catch ?
   Ans: The donkey
   c) What did he want to do with him?
   Ans: He wanted to tie him up under the tree all night
9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
   a) Who is tall ?
   Ans: The horse
   b) Why did the potter sigh ?
   Ans: Because he found that the horse was tall and he couldn't climb it.
10) "Look how humble he is !" they said to each other
   a) Who does 'they' refer to ?
   Ans: People
   b) Who is humble ?
   Ans: The Potter
   c) Why did they think that he is humble?
   Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
   I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
   He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
   She hasn't come her for ages
4) Set foot : Enter
   He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
   She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
   They get their eye on money
7) Give away : Give without expecting anything in return
   He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
   He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
   Her might is nothing short of a lion's
10) For certain : Surely
   For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.

ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.

అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.

ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్‌ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్

కాల వ్యవధి: మూడు సంవత్సరాలు

ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.

విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.

అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.

చివరి తేదీ: 2018 జనవరి 25

చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.

ఇమెయిల్: fellowship.ncri@gmail.com

వెబ్‌సైట్: http://www.ncri.in/

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడ తాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?
1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్
సమాధానం: 2
వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?
1) 1 2) 2 3) 3 4) 4
సమాధానం: 4
వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలు న్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?
1) డర్క్‌హామ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ
సమాధానం: 1
వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికశాస్త్రాలు; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హామ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?
1) జాన్ వి.హ్యూవెలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్
సమాధానం: 3
వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?
1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ
సమాధానం: 4
వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?
1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు
సమాధానం: 1
వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?
1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)
సమాధానం: 3
వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?
1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు
సమాధానం: 2
వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టర్లు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?
1) ఫాహియాన్ 2) హ్యుయాన్‌త్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో
సమాధానం: 1
వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?
1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు
సమాధానం: 2
వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?
1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టస్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్
సమాధానం: 1
వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధక శక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధారాలతో సహ నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లీచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌తో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్ప్‌పై బర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

ఒంగోలు జాతి పశుసంపద అభివృద్ధికి కృషి

● మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు
● 18 నుంచి చిలకలూరిపేటలో జాతీయస్థాయి వృషభాల ప్రదర్శన
● భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన మంత్రి



కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, జనవరి 5 : ఒంగోలు జాతి పశుసంపద అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ 22వ వర్థంతిని పురస్కరించుకుని స్వర్ణాంధ్ర ఫౌండేషన్, మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుల ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి 23వ తేదీ వరకు పట్టణంలోని పాత పశువుల సంత ప్రాంగణంలో జాతీయ స్థాయి వృషభరాజముల ప్రదర్శన, ఆవుల అందాల పోటీలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా శనివారం పనులు ప్రారంభించేందుకు మంత్రి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడుతూ పశుసంపదపై రైతుల్లో ఆసక్తి పెంచాలన్న ఉద్దేశంతో స్వర్ణాంధ్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏటా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. పశు సంపద వృద్ధి, పాల దిగుబడిని పెంచాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు. రైతులు పోటీలను తిలకించి ఆసక్తిని పెంపొందించుకోవాలని కోరారు. స్వర్ణాంధ్ర ఫౌండేషన్ కార్యదర్శి పేర్ని వీరనారాయణ మాట్లాడుతూ యాంత్రీకరణతో పశుసంపద గణనీయంగా తగ్గిపోయిందని, సంప్రదాయ వనరులైన పశుసంపదను పెంపొందించవలసిన అవసరం ఉందన్నారు. ఏపీ ఒంగోలు జాతి అభివృద్ధి సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ యలం సాంబశివరావు, ముద్దన అప్పయ్యలు మాట్లాడుతూ ఎడ్లకు సంబంధించి 2, 4, 6 పళ్ళ, వ్యవసాయం, సబ్‌జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో పోటీలు ఉంటాయన్నారు. పాలపళ్ళ, సీనియర్స్ విభాగంలో ఆవుల అందాల పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో నామినేటెడ్ ఎమ్మెల్యే ఫిలిప్ టోచర్, యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, జీడీసీసీబీ మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ రాయిపూడి సుజ్ఞానమ్మ, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, షేక్ కరిముల్లా, మల్లెల రాజేష్‌నాయుడు, పఠాన్ సమద్‌ఖాన్, గంజి మోహన్, నెల్లూరి సదాశివరావు, ముద్దన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ వ్యాఖ్యలతో 'జన్మభూమి'లో కలకలం

● ముదనష్టపు గ్రామమంటూ నిష్ఠూరం ● ఆగ్రహం వ్యక్తం చేసిన చిలువూరు గ్రామస్థులు ● ట్రైనీ కలెక్టర్ జోక్యంతో కొనసాగిన సభ



యువకునితో తహసీల్దార్ స్వర్ణలత వాగ్వాదం

దుగ్గిరాల, జనవరి 6: జన్మభూమి - మా ఊరు సభలో తహసీల్దార్ నోటిదురుసుతో గ్రామస్థులు ఆగ్రహం చెందిన సంఘటన మండలంలోని చిలువూరులో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుంటున్న పేదల నుంచి అదనంగా డబ్బు వసూలు చేస్తున్నారంటూ గ్రామానికి చెందిన ఓ యువకుడు అధికారుల దృష్టికి తీసుకొచ్చాడు. ఈవోపీఆర్డీ నాగలక్ష్మి స్పందిస్తూ ప్రభుత్వం ఇచ్చే రూ.15 వేలతోపాటు, దాతల సహకారంతో మరికొన్ని మరుగుదొడ్లు పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఆ యువకుడు మళ్లీ సమాధానం చెప్పబోతుండగా తహసీల్దార్ ఎం.స్వర్ణలత కల్పించుకుని మండలంలోని అన్నిగ్రామాల్లో మరుగుదొడ్లు చక్కగా నిర్మించుకుంటున్నారని, తాను స్వయంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నప్పటికీ పూర్తికావడంలేదని, చిలువూరు ఓ ముదనష్టపు గ్రామమని వ్యాఖ్యానించారు. తమ గ్రామాన్ని ముదనష్టపు గ్రామమని అంటారా అంటూ కార్యక్రమానికి హాజరైన గ్రామస్థులు వేదిక వద్దకు దూసుకొచ్చారు. పరస్పర వాగ్వాదంతో అరగంటపాటు కార్యక్రమం నిలిచిపోయింది. ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పుంకర్ సర్దిచెప్పారు. పరిస్థితి చేయిదాటిపోతుండడంతో గుంపును చెదరగొట్టాలని, సభను జరిగేలా చూడాలని పోలీసులను ఆదేశించారు. దీంతో కొందరు గ్రామస్థులు సభ నుంచి వెళ్లిపోయారు. ప్రజాప్రతినిధుల సమక్షంలో బహిరంగ సభలోనే ఇలా మాట్లాడితే, సమస్యలపై కార్యాలయానికి వెళ్తే వారి పరిస్థితేమిటని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ యేళ్ల జయలక్ష్మి, ఎంపీపీ చల్లపల్లి భారతీదేవి, సర్పంచ్ షేక్ షంషూన్, యార్డు చైర్మన్ కేసంనేని శ్రీధర్, వడ్లపూడి పీహెచ్‌సీ చైర్మన్ అన్నె చంద్రశేఖరరావు, ఎంపీటీసీలు వడ్డేశ్వరపు రజనీకాంత్, నాగేంద్రం, తోటకూర సీతారామయ్య పాల్గొన్నారు.

క్రీస్తు చూపిన బాటలో పయనించాలి

● రోమన్ క్యాథలిక్ మిషన్ బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య



సందేశం వినిపిస్తున్న బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య

పెదకూరపాడు, జనవరి 6: ఏసుక్రీస్తు చూపిన బాటలో అందరూ పయనించాలని, ఎదుటి వారిని ప్రేమతో ఆదరించాలని రోమన్ క్యాథలిక్ మిషన్ బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య అన్నారు. మండలంలోని పాటిబండ్లలో ముగ్గురు రాజుల మహోత్సవాన్ని పురస్కరించుకొని దేవాలయ ప్రాంగణంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, దయ, కరుణ, కృతజ్ఞతను చిన్నప్పటి నుంచే పిల్లలకు తల్లిదండ్రులు, గురువులు నేర్పించాలన్నారు. వారే భవిష్యత్తులో మంచి ప్రవర్తన కలిగిన పిల్లలుగా ఎదిగి సాటి మనుషులకు సాయం చేస్తారన్నారు. ముగ్గురు రాజులు లోకరక్షకుడైన ఏసుని నక్షత్రం ద్వారా వెంబడించారని, రాజరికాన్ని వదిలేసి బంగారము ధూత, పరిమళ ద్రవ్యాలను సమర్పించారన్నారు. కార్యక్రమంలో పొదర్రు అల్లం చిన్న శౌరిరెడ్డి, గోపురాయప్పరెడ్డి, స్థానిక విచారణ గురువులు బాసాని ప్రతాపరెడ్డి, సహాయ గురువులు వై.సుమంత్, ఇన్నారెడ్డిలతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి 40 మంది విచారణ గురువులు, మఠకన్యలు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్య బలిపూజను సమర్పించారు. పాటిబండ్లకు చెందిన వివిధ ప్రాంతాలలో విచారణ గురువులు, మఠకన్యలు ఈ పూజల్లో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన వేలాదిమంది భక్తులు కొవ్వొత్తులు వెలిగించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

తేరు ప్రదర్శన..

ముగ్గురు రాజుల మహోత్సవంలో ఏసు, మరియమ్మ తల్లితో ఏర్పాటు చేసిన గ్రామ తేరును గ్రామ పురవీధులలో ఊరేగించారు. బాణసంచా కాల్పులతో తేరు ఊరేగింపు జరిగింది. పెదకూరపాడు ఎస్ఐ జి.నాగేశ్వరరావు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

'సుగంధ ద్రవ్యాల'

పరిశోధనలు విస్తృతం : పోపూరి

చిలకలూరిపేట, జనవరి 6 : జిల్లాలో సుగంధ ద్రవ్యాల పరిశోధనలు మరింత విస్తరించనున్నాయని ఉద్యాన విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యుడు పోపూరి శివరామకృష్ణ పేర్కొన్నారు. గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలకు సేవలందిస్తున్న గుంటూరులోని లాం పరిశోధనా స్థానానికి ప్రభుత్వం దేవాదాయశాఖకు చెందిన 22 ఎకరాల భూమిని కేటాయించినట్లు ఆయన తెలిపారు. పరిశోధనా స్థానం పక్కన ఉన్న సదరు భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు పరిశోధనా స్థానంలో 12.5 ఎకరాల విస్తీర్ణంలో పరిమితంగా పరిశోధనలు జరిగేవన్నారు. ప్రస్తుతం 22 ఎకరాల భూమి సమకూరడంతో సుగంధ ద్రవ్యాలపై పరిశోధనలు మరింతగా విస్తరించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. మంత్రి పుల్లారావు, విశ్వవిద్యాలయ వీసీ చిరంజీవి చౌదరి భూముల కేటాయింపునకు కృషి చేశారన్నారు. శివరామకృష్ణతోపాటు లాం పరిశోధనాసంస్థ ప్రధాన శాస్త్రవేత్త ఎల్.నారమనాయుడు ఉన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

● ఉగాది నుంచి నూతన పింఛన్లు
● జన్మభూమి పరిశీలకులు మురళి



సభలో మాట్లాడుతున్న పరిశీలకులు మురళి

పొన్నూరు, జనవరి 6: రాష్ట్ర రాజధానికి సంబంధించిన నిర్మాణాత్మక చర్చల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సీనియర్ ఐఏఎస్ అధికారి, జన్మభూమి పరిశీలకులు జె.మురళి అన్నారు. పొన్నూరు పురపాలక సంఘంలోని 18, 19 వార్డుల్లో శనివారం జరిగిన జన్మభూమి - మాఊరు సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా కుటుంబ, సమాజ ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు జన్మభూమిలో అర్జీలు ఇవ్వాలన్నారు. కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ఉగాది నుంచి నగదు అందజేస్తారన్నారు. గృహ నిర్మాణం చేసుకునే గిరిజనులు హౌసింగ్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరి అన్నారు. పట్టణంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై జన్మభూమి పరిశీలకులు మురళి, మున్సిపల్ కమిషనర్ అన్నం వెంకటేశ్వర్లు, చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలతను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం చైర్‌పర్సన్ హేమలత మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పన ఎంతో అవసరమన్నారు. ఆ దిశగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. వైస్ చైర్మన్ ఆకుల సాంబశివరావు, కౌన్సిలర్లు అనిశెట్టి వీరబాబు, ఎం.విజయబాబు, చందోలు మాణిక్యాలరావు, దాసరి శ్రీనివాసరావు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రత్నరాజు,ఆరె వరప్రసాదరావు, లక్ష్మీసుభాషిణి, అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

అర్హులందరికీ పింఛన్లు

● ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్



మాట్లాడుతున్న సతీష్ ప్రభాకర్

బాపట్ల జనవరి 6 : అర్హతే ప్రామాణికంగా అందరికీ పింఛన్లు పంపిణీ చేస్తున్నట్టు ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. మండలంలోని వెదుళ్ళపల్లి లోపంచాయతీ కార్యాలయం వద్ద శనివారం జన్మభూమి మాఊరు గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజరైన ఎమ్మెల్సీ అన్నం సతీష్ మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే 500 మందికి పింఛన్లు ఇస్తున్నామని, జన్మభూమిలో మరో 59 మందికి మంజూరైనట్లు తెలిపారు. 80 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరయ్యాయన్నారు. వెదుళ్ళపల్లిని రూ.6.35 కోట్లతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. జిల్లాలో 700 కోట్ల రూపాయలతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్డీవో జి.నరసింహులు మాట్లాడారు. అనంతరం చంద్రన్న కానుక, పింఛను మంజూరుపత్రాలు, రేషన్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పాలపర్తి స్వరూపరాణి, ఎంపీపీ మానం విజేత, రావిపూడి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మలినేనిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



జనార్దనరావుకు సత్కారం

పత్తిపాడు, జనవరి 6 : గుంటూరు సమీపంలోని మలినేని పెరుమాళ్లు ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. కళాశాల పాలక మండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ మలినేని పెరుమాళ్లు అధ్యక్షతన నిర్వహించిన సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా సినీ హాస్య నటుడు జనార్దనరావు హాజరయ్యారు. జనార్దనరావు మాట్లాడుతూ యువకులే దేశ సంపద అని, యువకులు తలచుకుంటే సాధించలేనిదేమీ లేదన్నారు. మరో అతిథి క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ఎస్పీ గోలి లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పరమార్థాన్ని గుర్తెరిగి మానవత్వం, ఉపకార గుణంతో సాటి మనిషికి సాయం చేయాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ పాటిబండ్ల నాగేశ్వరారవు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులకు దిశానిర్దేశం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జంపని కిషోర్‌బాబు, ముమ్మారెడ్డి కృష్ణ చైతన్య, శాఖాధిపతులు పాల్గొన్నారు. అనంతరం తేజస్విని నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. పూర్వ విద్యార్థులు ప్రసంగించారు. ఈ సందర్భంగా అతిథులను డైరెక్టర్ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పెరుమాళ్లు ఘనంగా సత్కరించారు.

ఉపాధ్యాయ సమస్య పరిష్కారంలో ఎస్టీయూ ముందంజ

పిడుగురాళ్లటౌన్, జనవరి 6: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఎస్టీయూ ముందుంటుందని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర, జిల్లా కమిటీల్లో ఎన్నికైనవారికి శుక్రవారం రాత్రి స్థానిక జడ్పీ పాఠశాలలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, సీపీఎస్ రద్దుపై 9వ తేదీ తాలూకా కేంద్రంలో జరిగే ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఎల్.వి.రామిరెడ్డి(రాష్ట్ర కమిటీ), జిల్లా కమిటీకి ఎన్నికైన బి.వెంకటరెడ్డి, ఎస్.కె.మోషె, పి.వి.శ్రీనివాసరావులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, రామలింగయ్య, అప్పిరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ

కారంపూడి, జనవరి 6: మరుగుదొడ్లు నిర్మించుకొని పరిసరాల శుభ్రతను కాపాడుకుని స్వచ్ఛతను నెలకొల్పాలనే నినాదాలు చేస్తూ శనివారం బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు కారంపూడిలో ర్యాలీ నిర్వహించారు. పూర్వవిద్యార్థులు షేక్ మోదిన్‌షా, నాగలక్ష్మి, షేక్ హలీఫ్, బొమ్మెన అల్లయ్య, హెచ్ఎం వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సైన్సు ఎగ్జిబిషన్

స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం సైన్సు ఎగ్జిబిషన్ నిర్వహించారు. దీనిని ఎంపీపీ రమావత్ నాగులు నాయక్, జడ్పీటీసీ వలపా బాలస్వాములు ప్రారంభించారు. విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు, పరికరాలు పలువురిని అలరించాయి.

విద్యార్థులకు ఆటల పోటీలు

జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శనివారం బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. 400 మీటర్ల రన్నింగ్ రేస్‌ను పీఈటీ చిన రత్తయ్య ప్రారంభించారు. హైస్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు ఆటల పోటీలను పర్యవేక్షించారు.

నేటి కార్యక్రమాలు

- మాచవరం మండలంలోని పిన్నెల్లి ప్రాథమిక పాఠశాలలో పిల్లల వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు తెలిపారు. పిడుగురాళ్ల ఉన్నం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఇది జరుగుతోందన్నారు.
- మాచవరం మండలంలోని వేమవరం గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు సంతూర్ డిస్ట్రిబ్యూటర్ చిట్టిప్రోలు గురవయ్య తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు ఉంటాయన్నారు.
- పిడుగురాళ్ల పట్టణంలోని జడ్పీ పాఠశాల నుంచి మార్కెట్ యార్డు వరకు 2కె రన్ కార్యక్రమం జరుగుతుందని కమిషనర్ శివరామిరెడ్డి తెలిపారు. ఉదయం 5.30 గంటలకు మొదలవుతుందన్నారు.
- దాచేపల్లిలో 5కె రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మల్లికార్జునరావు తెలిపారు. నారాయణపురంలోని ఆర్అండ్‌బీ బంగ్లా సెంటర్ నుంచి బయలుదేరుతుందన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

ఆన్‌లైన్‌లో భూముల రిజిస్ట్రేషన్ నమోదు : తహసీల్దారు

మాచవరం, జనవరి 6: గ్రామాల్లోని మీ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకొని, ఆన్‌లైన్లో నమోదు చేయించుకోవాలని తహసీల్దారు మస్తాన్ రైతులకు సూచించారు. మండలంలోని తురకపాలెం, గోవిందాపురం గ్రామాల్లో శనివారం జన్మభూమి గ్రామసభలు జరిగాయి. సర్పంచులు షేక్ మాబువలి, ఎం.వెంకటనరసమ్మ అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖల అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు వివరించారు. తహసీల్దారు మస్తాన్ మాట్లాడుతూ వారసత్వంగా ఉన్న భూములకు తమ వద్దనున్న రికార్డుల్లో సక్రమంగా ఉంటే ఆన్‌లైన్లో నమోదు చేస్తామని, లేకుంటే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. అగ్రిమెంట్‌పై ఉన్న స్థలాలను ఆన్‌లైన్లో నమోదు చేయడం వీలుపడదన్నారు. చుక్కల భూముల క్రమబద్ధీకరణకు త్వరలో చర్యలు తీసుకుంటోందన్నారు. 1906 నుంచి 1912 వరకు ఆర్ఎస్ఆర్‌లో పేర్లు ఉంటే వారసత్వంగా నమోదు చేయడానికి వీలుపడుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. సభల్లో మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ కృష్ణమూర్తి, ఎంపీడీవో రాంబాబు, ఈవోపీ ఆర్డీ శేషగిరిరావు, హౌసింగ్ డీఈ సుబ్రహ్మణ్యం, హెచ్ఎం శివబాబు, మండల కో ఆప్షన్ సభ్యుడు దరియా సాహెబ్, వేమవరం సర్పంచ్ మాబున్‌బాని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, అలివేలు మంగమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సురేష్, ఏపీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం చంద్రబాబు, వివిధ శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


తురకపాలెం జన్మభూమి సభలో మాట్లాడుతున్న తహసీల్దారు మస్తాన్ తదితరులు

కోడిపందాలు నిర్వహిస్తే క్రిమినల్ చర్యలు : సీఐ

కారంపూడి, జనవరి 6: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎవరైనా కోడి పందాలు, జూదాలు నిర్వహిస్తే, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని గురజాల సీఐ బి.నరసింహారావు హెచ్చరించారు. శనివారం మిర్యాల గ్రామంలో ఆయన మాట్లాడుతూ, పందాలు నిర్వహించే వారికి కోళ్లను విక్రయించినా నేరం కిందే పరిగణిస్తామని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపరాదని సూచించారు. అలా నడుపుతూ పోలీసులకు పట్టుబడితే కేసులు నమోదు చేసి, కోర్టుకు హాజరుపరుస్తామన్నారు. పండుగ సెలవులకు వేరే ప్రదేశాలకు వెళ్లేవారు వారి గృహాలకు తాళాలు వేసుకుని, పోలీసువారికి సమాచారం ఇవ్వాలన్నారు. విలువైన వస్తువులను ఇళ్లలో ఉంచవద్దని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ ఎం మురళి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సభలో ఎంపీపీ, జడ్పీటీసీ వాగ్వాదం

- గ్రామ అభివృద్ధికి రూ. లక్షలు ఇచ్చాం: ఎంపీపీ
- గ్రామాభివృద్ధిని అడ్డుకుంటున్నారు: జడ్పీటీసీ


ముత్యాలంపాడు సభలో ఎంపీపీ నవకుమార్‌తో వాగ్వాదానికి దిగిన వైసీపీ జడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, గ్రామస్థులు

ముత్యాలంపాడు (దాచేపల్లి), జనవరి 6: జన్మభూమి సభ ఎంపీపీ అంబటి నవకుమార్, జడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డికి మధ్య ఘర్షణకు వేదికగా మారింది. శనివారం మండలంలోని ముత్యాలంపాడులో ఐదో విడత జన్మభూమి సభ జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీపీ హాజరయ్యారు. సభలో తొలుత నవకుమార్ మాట్లాడుతూ ముత్యాలంపాడు చెరువు నుంచి ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు ఎండీఎఫ్ (మినరల్ డెవలప్‌మెంట్ ఫండ్) నుంచి రూ.27 లక్షలను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మంజూరు చేశారని తెలిపారు. గ్రామంలో వితంతు, వృద్ధాప్య, దివ్యాంగ పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రుణమాఫీలో భాగంగా గ్రామానికి చెందిన రైతుల సొమ్మును బ్యాంకులో జమ చేశామన్నారు. పంట నష్టపోయిన రైతులకు వ్యవసాయ శాఖ నుంచి పరిహారం అందించినట్లు చెప్పారు. గ్రామానికి చెందిన వందలాది రైతులు ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందారన్నారు. గ్రామంలో సిమెంట్ రోడ్లు వేశామని, రూ.20 కోట్లతో దాచేపల్లి నుంచి తంగెడ కృష్ణానది వరకు రెండు వరుసల రహదారి నిర్మించామని ఎంపీపీ వివరించారు. ఇంతలో వైసీపీ జడ్పీటీసీ మూలాగొండ్ల ప్రకాష్‌రెడ్డి కలగజేసుకుని మా గ్రామాభివృద్ధికి రూపాయి కూడా రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సర్పంచ్‌గా వైసీపీకి చెందినవారు ఉన్నందున అభివృద్ధి పనులు చేయడంలేదన్నారు. ఎంపీపీ ప్రసంగాన్ని అడ్డుకుంటూ జడ్పీటీసీ సభలోకి వచ్చి గందరగోళంగా మాట్లాడడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశంచేసి ఇద్దరికీ సర్దిచెప్పారు. అనంతరం తహసీల్దార్ మల్లికార్జునరావు మాట్లాడుతూ, గ్రామసభలు ప్రజా సమస్యలను పరిష్కరించాలేగాని, వారికి ఇబ్బందికలిగేలా ఉండకూడదన్నారు. ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. తొలుత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసనలు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ పొలడుగు చిన్న జ్ఞానేష్, ఎంఈవో గోపాలరావు, ఏవో వెంకటేశ్వర్లు, వేల్పుల సైదారెడ్డి, కొప్పుల చౌదరరెడ్డి, తాటిమట్ల కోటేశ్వరరావు, కొప్పుల హనిమిరెడ్డి, పాశం వెంకటరెడ్డి, తాళ్లూరి కృష్ణయ్య, కొప్పుల నరసింహారెడ్డి, తదితరులు ఉన్నారు.




జన్మభూమి సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు

జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక జడ్పీ పాఠశాల ఆవరణలో శనివారం అన్ని గ్రామాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరావు తెలిపారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, వ్యాసరచన తదితర పోటీలు జరిగాయని, విజేతలకు ఈ నెల 11న బెల్లంకొండలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ బహుమతులు అందజేస్తారని అన్నారు. (బెల్లంకొండ,)

◆ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

బెల్లంకొండ, జనవరి 6: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య హాజరై మాట్లాడుతూ, ఉపాధ్యాయులు కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి రంగారావు, ఉపాధ్యాయులు గౌస్, వినోద్, బాల సుబ్రహ్మణ్యం, సదాశివరావు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పాపాయపాలెం అడవిలో ద్విచక్ర వాహనం లభ్యం

బెల్లంకొండ మండలంలోని పాపాయపాలెం అటవీప్రాంతంలో ద్విచక్ర వాహనం ఉన్నట్లు శనివారం పోలీసులకు సమాచారం అందగా, ఎస్ఐ శ్రీనివాసరావు సిబ్బందితో వెళ్లి వాహనాన్ని స్వాధీనం చేసుకొని, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ వాహనం సుమారు నెల రోజుల నుంచి అక్కడే ఉన్నట్లు పాపాయపాలెం గ్రామస్తులు తెలిపారు. ఈ వాహనం ఎక్కడిది, ఎక్కడి నుంచి ఇక్కడికి వచ్చింది, అడవిలో ఎందుకు ఉందనేదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.



సంక్షిప్త సమాచారం..

రూ. 2.20 లక్షల చంద్రన్న బీమా అందజేత

మోర్జంపాడు (మాచవరం), జనవరి 6: మండలంలోని మోర్జంపాడులో శనివారం చంద్రన్నబీమా నగదును అందజేశారు. గ్రామానికి చెందిన బాదం హనిమిరెడ్డి, షేక్ బాబులు ఇటీవల మరణించారు. వారి భార్యలైన సీత, బీబీలకు గతంలో మట్టిఖర్చుల నిమిత్తం రూ. 5 వేలు చొప్పున అందించారు. మిగిలిన రూ.1.95 లక్షలను సీతకు, రూ.25 వేలను బీబీకి అందజేశారు. కార్యక్రమంలో బీమా మిత్ర రాధ, టీడీపీ కన్వీనర్ జీవీఆర్ చౌదరి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నయ్యచౌదరి గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

బెల్లంకొండలో..

బెల్లంకొండ, జనవరి 6: బెల్లంకొండలో లంకా సుబ్బయ్య మృతిచెందడంతో ఆయన కుటుంబసభ్యులకు శనివారం రూ.5వేలు అందజేశారు. మిగిలిన నగదును 15రోజుల్లో వారి బ్యాంక్ ఖాతాలో జమవుతాయని తెలిపారు. వారిలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పిఎస్‌కె మస్తాన్‌షరీఫ్, తహసీల్దార్ కుటుంబరావు, ఏపీఎం సోమశేఖర్, కో ఆర్డినేటర్ అరుణ, మండల తెలుగుయువత అధ్యక్షుడు సయ్యద్ జబ్బార్, ఎన్.పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం

• శామ్యూల్ ఆనంద్

పిడుగురాళ్ల టౌన్, జనవరి 6 : రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతంగా జరుగుతోందని జన్మభూమి ప్రత్యేక అధికారి శామ్యూల్ ఆనంద్‌కుమార్ అన్నారు. శనివారం పిడుగురాళ్లలోని 13, 14, 15, 16 వార్డుల జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అన్నివర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పథకాలను కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల్లో చురుకుదనం ఎక్కువగా వున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. కుటుంబ వికాసం, వ్యక్తిత్వ వికాసం ఎంతో అవసరమన్నారు. ఆర్డీవో మురళి మాట్లాడుతూ, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అందరికీ దశల వారీగా పథకాలు అందుతాయన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ హైమావతి మాట్లాడుతూ, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధ వహించి, పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేశారన్నారు. అనంతరం రేషన్ కార్డులు, సంక్రాంతి చంద్రన్న కానుకను అధికారులు అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ శివరామిరెడ్డి, భవనాశి యల్లారావు, వైస్‌చైర్మన్ అద్దంకి రత్నాకరరావు, సయ్యద్ అమీర్ అలీ, వేముల సాంబయ్య, పాండురంగ శ్రీను, చిలకా చిన్న, కొలిశెట్టి సుబ్బారావు, ఖాదర్ వలి, దేవళ్ల రాంబాబు, పులి భూలక్ష్మీ, మందా డానియేలు, నల్లాటి సుబ్బారావు, అధికారులు వసంతరావు, బంగారయ్య, ప్రసాద్, సుతారు నాగమల్లేశ్వరరావు, వైద్యాధికారులు వెంకటరెడ్డి, శ్యామల, మేఘమాల, వీఆర్వో మధు, డీఈ ఎర్రినాయుడు, టీపీవో సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



పిడుగురాళ్ల, బ్రాహ్మణపల్లి సభల్లో ప్రతిజ్ఞ చేస్తున్న జన్మభూమి ప్రత్యేకాధికారి శామ్యూల్ ఆనందకుమార్, ఆర్డీవో మురళి, చైర్‌పర్సన్ హైమావతి, ఎంపీడీవో పాండు తదితరులు

ఆన్‌లైన్ వ్యవస్థతో పురోగతి

బ్రాహ్మణపల్లి(పిడుగురాళ్ల టౌన్), జనవరి 6: రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆన్‌లైన్ వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి చిన్నపనికి రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో తమ భూమి వివరాలు తెలుసుకోవడంతోపాటు నమోదు, మార్పులు, చేర్పులు చేసుకోవచ్చునన్నారు. ఈ వ్యవస్థతో నిమిషాల వ్యవధిలోనే రైతు 1-బి అడంగల్ పొందే అవకాశం ఉందన్నారు. బ్రాహ్మణపల్లిలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, గతంలో కన్నా ఇప్పుడు పాలనా వ్యవస్థ మెరుగుపడిందన్నారు. ఆర్డీవో మురళీ మాట్లాడుతూ, కొన్ని ప్రాంతాల్లో అధికారులు రైతులను ఇబ్బంది పెట్టడం తమదృష్టికి వస్తోందని, ఇంకా ఎవరైనా ఉంటే వివరాలను తమకు తెలియజేయాలన్నారు. ఎంపీడీవో పాండు, తహసీల్దార్ రవిబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు పొందాలంటే ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండితీరాలన్నారు. అనంతరం రైతులకు రెవెన్యూ ధ్రువీకరణ, పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పుల్లారావు, వీఆర్వో సుబ్బారావు, ఎంపీటీసీలు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న ఎంపీపీ నర్రా సంధ్యారాణి

పేదల సంక్షేమం కోసమే ప్రభుత్వ కృషి

ఎంపీపీ సంధ్యారాణి

రాజుపాలెం, జనవరి 4: రాష్ట్రంలోని పేదల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం పాటుపడుతోందని, అందుకే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని ఎంపీపీ నర్రా సంధ్యారాణి అన్నారు. శనివారం మండలంలోని ఇనిమెట్లలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రేషన్ కార్డులు, ఎన్టీఆర్ ఆరోగ్య కార్డులు వంటివి ప్రవేశపెట్టి, ఎంతో మందిని ఆదుకుందన్నారు. నడవలేని వృద్ధులకు గ్రామాల్లోనే వైద్యసహాయం అందేలా చూస్తోందని తెలిపారు. గతంలో రూ.200 ఉంటే పింఛన్‌ను నేడు రూ.1500 పెంచారని తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గ అభివృద్ధికి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఎంతో కృషిచేస్తున్నారని అన్నారు. 4 వేలకు పైగా మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు కులమతాలకు అతీతంగా శ్మశానాలను దేవాలయాలుగా మార్చిన ఘనత కోడెలకే దక్కిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చినవెంకట కోటయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బాబురావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, అనుపాలెం సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, సాగర్ కెనాల్ కమిటీ డైరెక్టర్ ప్రభుదాసు, సర్పంచ్‌లు అప్పారావు, నరసింహారావు, చావా శామ్యూల్, జి.రామలక్ష్మణరావు, గడేసు వెంకటరావు, పాడి పెదవెంకటేశ్వర్లు, పల్లపాటి రాములు, నడింపల్లి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ ఫలాలు పేదలకు అందజేయడానికే జన్మభూమి'

మిరియాల(కారంపూడి), జనవరి 6: సంక్షేమ ఫలాలు పేదలకు అందజేయడానికే జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య అన్నారు. శనివారం మండలంలోని మిరియాల గ్రామంలో జరిగిన జన్మభూమి -మాఊరు గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ఎంపీడీవో కె.హీరాలాల్ అధ్యక్షత వహించారు. మాజీ ఉప ఎంపీపీ పంగులూరి పుల్లయ్య మాట్లాడుతూ, ఇంతవరకు రేషన్‌కార్డులు రానివారు, పింఛన్లు అందనివారు దరఖాస్తు చేసుకుంటే తప్పకుండా వారికి మంజూరు చేయిస్తామన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు చప్పిడి రాము మాట్లాడుతూ మిరియాల గ్రామానికి నూతన రహదారి నిర్మాణం తప్పకుండా వస్తుందని అన్నారు. చెరువుకట్టరోడ్డు తెగిపోయిన తరువాత తాత్కాలికంగా రహదారి నిర్మించుకున్నా పక్కా రహదారి కోసం జిల్లా అధికారుల పరిశీలనలో ఉందన్నారు. ఎంఈవో కె వీరయ్య చౌదరి మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నదని, అందరూ తమ పిల్లలను బడిబాట నడిపించాలని కోరారు. పశువైద్యాధికారి ఆధ్వర్యంలో జీవాలకు, గేదెలకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం జరిగిన లక్ష్మీపురం జన్మభూమి గ్రామసభకు సర్పంచ్ అమరా నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉద్యానవన శాఖ ఉప సంచాలకుడు దేవ మునిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. ఎస్ఐ ఎం మురళీ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎంపీపీ నాగులునాయక్, జడ్పీటీసీ బాలస్వామి, తహసీల్దార్ లక్ష్మీప్రసూనలు గర్భిణులకు సారె అందజేశారు. స్కాలర్‌షిప్‌లు, చంద్రన్న బీమా బాండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ శ్రీలత, ఈవోపీఆర్డీ శంకరరావు, తెలుగుయువత నేత గోళ్ల సురేష్ యాదవ్, నాయకులు డి ప్రభాకర్‌రెడ్డి, విద్యుత్ ఏఈ షేక్ మస్తాన్ వలి, సాక్షర భారతి కో-ఆర్డినేటర్ కె సుబ్బారావు, సీఐ బి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


మిరియాల గ్రామసభలో ప్రసంగిస్తున్న టీడీపీ నేత పంగులూరి అంజయ్య

కార్యకర్త నరసింహరాజు కుటుంబానికి ఎమ్మెల్యే యరపతినేని ఆర్థిక సహాయం

పిడుగురాళ్ల టౌన్, జనవరి 6 : ఇటీవల దాచేపల్లి సమీపంలో జరిగిన ఆటో ప్రమాదంలో పట్టణంలోని టీడీపీ కార్యకర్త సమ్మెట నరసింహరాజు మృతిచెందాడు. అదేరోజు రూ.25 వేలు ఎమ్మెల్యే యరపతినేని పార్టీ శ్రేణుల ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు. ఆదివారం నరసింహరాజు దశదిన కర్మల సందర్భంగా ఎమ్మెల్యే అందజేసిన మరో రూ.75 వేలను పార్టీ శ్రేణులు నరసింహరాజు కుటుంబసభ్యులకు శనివారం అందజేశారు. వారిలో భవనాశి యల్లారావు, అద్దంకి రత్నాకరరావు, సయ్యద్ అమీర్‌అలీ, నల్లాటి సుబ్బారావు, మేకల సాంబశివరావు, పాండురంగ శ్రీను, వేముల సాంబయ్య, దేవళ్ల రాంబాబు, చిలకా చిన్న, కొలిశెట్టి సుబ్బారావు, ఖాదర్‌వలి, బిశ్రీను, ఐతం దేవదానం, తదితరులు ఉన్నారు.



◆ సీపీఎస్ రద్దు చేయాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉపాధ్యాయులు తహసీల్దార్ మల్లికార్జునరావు, ఎంఈవో గోపాలరావుకు ఏపీ సీపీఎస్ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. శనివారం మండలంలోని ముత్యాలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో యూటీఎఫ్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వ భద్రత కల్పించాలని కోరారు. ఏళ్లతరబడి ఉన్న చట్టాలను రద్దుచేయడం అన్యాయమన్నారు. వారిలో హెచ్‌ఎం శ్యాంకుమారి, మస్తాన్ వలి, శ్రీనివాసరెడ్డి, అజయ్‌కుమార్, రమేష్, అనంతపద్మనాభం, విజయ్ తదితరులు ఉన్నారు. **(దాచేపల్లి)**

సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి : ఎంఈవో

బెల్లంకొండ, జనవరి 6: సావిత్రీబాయి పూలేను ప్రతి ఉపాధ్యాయురాలు ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈవో రాజ్‌కుమారి అన్నారు. శనివారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకున్నప్పుడు విద్యలో ఉన్నతి సాధించవచ్చునని అన్నారు. అనంతరం ఎంఈవో రాజ్‌కుమారి కృష్ణాదేవి, నాగమణి, రామలక్ష్మి, సీహెచ్ పద్మ, ఉదయ్‌లక్ష్మిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరావు, యూటీఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవల వివరాలు (సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం) టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : జనవరి 29, 30 తేదీలు , ఫిబబ్రవరి1 నుంచి మార్చి 31 వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు: కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి మార్చి 8వ తేదీకి శనివారం జారీ చేస్తారు.

కాటేజీలు: ఫిబ్రవరి 27 నుంచి మార్చి 31వరకు ఖాళీలు ఉన్నాయి.

రూ.300 ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవాటిక్కెట్లు ఇద్దరికే జారీచేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు ఆధార్‌కార్డు, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకువెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీచేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం సెలవు.

- చిలకలూరిపేట టౌన్

నిండుకుండలా టెయిల్‌పాండ్ డ్యాం



రెంటచింతల, జనవరి 6: కృష్ణానదిపై సత్రశాల వద్ద నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ డ్యాం శనివారం రాత్రి పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుంది. డ్యాం నిర్మించిన తరువాత రిజర్వాయర్ పూర్తిగా నీటితో నిండడం ఇదే ప్రథమమని ఎస్ఈ శేషారెడ్డి, డీఈ వై.భీమదనరావులు చెప్పారు. రిజర్వాయర్ గరిష్ట సామర్థ్యం 7.005 టీఎంసీలకు నీటి నిల్వలు చేరుకున్నాయి. డ్యాం జలకళ సంతరించుకోవడంతో సమీప గ్రామం మల్లవరం పొలిమేరల్లోకి నీరు చేరింది. ముందు జాగ్రత్త చర్యగా సుమారు 3 గంటలపాటు ఒక టర్బయిన్ ద్వారా స్వల్పంగా విద్యుత్‌ను తయారు చేసి నీటిని టెయిల్ రేస్ చానల్ ద్వారా నదిలోకి విడుదల చేశారు. నాగార్జునసాగర్‌కు 21 కిలోమీటర్ల దిగువన 1962 హెక్టార్ల విస్తీర్ణంలో టెయిల్‌పాండ్ జలాశయం నిర్మించారు. ప్రస్తుతం రిజర్వాయర్ నిండు కుండలా దర్శనమిస్తోంది. పాపికొండల్లా ఇక్కడ బోట్ షికారుకు అవకాశం కల్పిస్తే పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	86.00
రిటైల్ లైవ్	108.00
విత్‌స్కిన్	157.00
స్కిన్‌లెస్	178.00

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	89.00, 96.00, 106.00
చికెన్ విత్ స్కిన్	172.00
చికెన్ స్కిన్‌లెస్	182.00

జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు, జనవరి 5: జిల్లాలో ఆదివారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 31 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 14 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 32-15, తెనాలి 31-15, మాచర్ల 32-15, బాపట్ల 30-17, నరసరావుపేట 31-14 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు, జనవరి 5: స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి ఆదివారం రాత్రి బయల్దేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం సెల్ నం: 99590 61597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00- గుంటూరు- కేపీహెచ్‌బీ-గరుడ(ఏసీ)-36, రాత్రి 10.50-గుంటూరు- కేపీహెచ్‌బీ- అమరావతి (ఏసీ)-24, రాత్రి 10.15-గుంటూరు- కేపీహెచ్‌బీ-ఇంద్ర (ఏసీ)-17, రాత్రి 9.45- గుంటూరు-కేపీహెచ్ బీ-ఇంద్ర (ఏసీ)-19, రాత్రి 8.30-గుంటూరు-చెన్నై-సూపర్ లగ్జరీ-2 అని తెలిపారు.

సాగర్‌లో 538.30 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్, జనవరి 5 : నాగార్జునసాగర్ నీటిమట్టం శనివారం నాటికి 538.30 అడుగులు ఉంది. ఇది 184.80 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 2032 క్యూసెక్కులు, కుడికాలువ ద్వారా 9304 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7191 క్యూసెక్కులు, డైవర్షన్ టర్నల్ ద్వారా 10 క్యూసెక్కులు, లాసెస్ ద్వారా 173 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 18883 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 1980 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 869.30 అడుగులుంది. ఇది 138.81 టీఎంసీలకు సమానం.

పులిచింతలలో 5.03 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట, జనవరి 5: పులిచింతల ప్రాజెక్టులో శనివారం 5.03 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ తెలిపారు. ఎగువ నుంచి 1150 క్యూసెక్కుల నీరు పులిచింతల ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. పులిచింతల వద్ద 1958 క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణకు స్లూయిజ్‌ల ద్వారా విడుదల చేస్తున్నామన్నారు.

పశ్చిమ డెల్టాకు 816 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, జనవరి 5: కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 816 క్యూసెక్కుల నీరు శనివారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.1 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి కొమ్మమూరు కాల్వకు 521 క్యూసెక్కుల నీరు, రేపల్లె కాల్వకు 100 క్యూసెక్కుల నీరు, నిజాంపట్నం కాల్వకు 41 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

9న సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు

గుంటూరు, జనవరి 6 : ఈ నెల 9వ తేదీన సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పెన్షన్ సాధన సమితి జిల్లా కన్వీనర్, ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజిత్ తెలిపారు. గుంటూరులోని ఎన్జీవో అసోసియేషన్ హాలులో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఎస్ అంతం కోసం ప్రభుత్వ యంత్రాంగం ఉద్యమించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఆందోళనల్లో పాల్గొనాలని కోరారు. తాలూకా స్థాయిలో ఉదయం ధర్నాలు నిర్వహించాలన్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదురుగా ధర్నా చేయనున్నట్లు పేర్కొన్నారు. గుంటూరు తాలూకా ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని నగర శాఖ పరిధిలోని నాలుగో తరగతి ఉద్యోగుల నుంచి గెజిటెడ్ అధికారుల వరకు అందరూ పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగులంతా ఒక పూట సెలవు పెట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెన్షన్ సాధన సమితి నగర కన్వీనర్, ఎన్జీవో అసోసియేషన్ నగర అధ్యక్షుడు కేవన్ సుకుమార్ కోరారు. ఈ మేరకు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి లేఖ అందజేస్తామన్నారు. సమావేశంలో ఎన్జీవో నగర కార్యదర్శి ఎన్ఎం మూర్తి, బి.హరికిషన్, కొండారెడ్డి, సునీల్‌కుమార్, అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో పాల్గొన్న పెన్షన్ సాధన సమితి నాయకులు

విజయవంతమైన 3వ వారం



గుంటూరు : సరస్వతి A/c Dts

గుంటూరు	:	బాలీవుడ్ A/c Dts
గుంటూరు	:	సినీ ప్రైమ్ A/c Dts
గుంటూరు	:	వి. ప్లాటినా A/c Dts
గుంటూరు	:	జె.ఎల్.ఇ. A/c Dts
గుంటూరు	:	సినీస్క్వేర్ A/c Dts
గుంటూరు	:	మెట్రో A/c Dts
ఒంగోలు	:	గోపిA/c Dts
ఒంగోలు	:	గోరంట్ల కాంప్లెక్స్ Screen-3 Dts
తెనాలి	:	ప్రియ A/c Dts
నరసరావుపేట	:	విజేత A/c Dts
మంగళగిరి	:	అన్నపూర్ణ A/c Dts
చిలకలూరిపేట	:	భాస్కర్ A/c Dts
చీరాల	:	సంఘం A/c Dts
బాపట్ల	:	విజయక్రిష్ణ A/c Dts
సత్తెనపల్లి	:	శ్రీనివాస A/c Dts
మాచర్ల	:	రామా A/c Dts
వినుకొండ	:	వెంకటేశ్వర A/c Dts
రేపల్లె	:	క్రిష్ణ A/c Dts
పిడుగురాళ్ళ	:	గంగమహాల్ A/c Dts
అద్దంకి	:	కళామందిర్ A/c Dts
పొన్నూరు	:	పి.వి.యస్. A/c Dts
టంగుటూరు	:	వెంకటేశ్వర A/c Dts

విజయవంతమైన 3వ వారం



గుంటూరు : విజయ A/c Dts

గుంటూరు	:	హాలీవుడ్ A/c Dts
గుంటూరు	:	వి ప్లాటినా A/c Dts
గుంటూరు	:	జె.ఎల్.ఇ. A/c Dts
ఒంగోలు	:	సత్యం A/c Dts
తెనాలి	:	లక్ష్మీకాంప్లెక్స్ A/c Dts
నరసరావుపేట	:	రవి A/c Dts
చిలకలూరిపేట	:	కళామందిర్ A/c Dts
మంగళగిరి	:	ఊర్వశి A/c Dts
చీరాల	:	మోహన్ A/c Dts
బాపట్ల	:	శ్రీనివాస A/c Dts
సత్తెనపల్లి	:	లక్ష్మీ A/c Dts
వినుకొండ	:	కీర్తి A/c Dts
మాచర్ల	:	కళామందిర్ A/c Dts
రేపల్లె	:	రాజ్యలక్ష్మి A/c Dts
పిడుగురాళ్ళ	:	జయలక్ష్మి A/c Dts
అద్దంకి	:	వి.ఎన్.యస్. A/c Dts
పొన్నూరు	:	లక్ష్మీ A/c Dts
టంగుటూరు	:	అప్సర A/c Dts

నేడే చూడండి

గుంటూరు : శ్రీగణేష్‌మహల్ A/c dts లో



ONLINE BOOKING సౌకర్యం కలదు.

Ph : 0863- 2220066

జనవరి 10న బ్రహ్మాండమైన విడుదల



పెదకూరపాడు	:	పవన్‌స్టార్‌బాబా
గురజాల	:	సత్యనారాయణ ఐనాక్స్
దాచేపల్లి	:	అలంకార్
క్రోసూరు	:	శ్రీనివాసా
ఇంకొల్లు	:	అలంకార్
చెరుకుపల్లి	:	బాలాజీ
దావులూరు	:	శివరామ్
నంబూరు	:	జయశంకర్
అమరావతి	:	సంధ్య
రేవేంద్రపాడు	:	విజయలక్ష్మీ
కొల్లూరు	:	శ్రీనివాసా
వెల్లటూరు	:	గోపాల్
వేమూరు	:	సత్యనారాయణ
పిట్టలవానిపాలెం	:	వెంకటరామ
లేమల్లె	:	ఆనంద
వలపర్ల	:	శ్రీనివాసా
ఫిరంగిపురం	:	ఈశ్వరసాయి
యడ్లపాడు	:	జయలక్ష్మీ
పంగులూరు	:	రామకృష్ణ
ద్రోణాదుల	:	సాంబశివ
మార్టూరు	:	పద్మావతి శ్రీనివాసా
అచ్చంపేట	:	శివడీలక్స్
పర్చూరు	:	భాస్కర్
పెదనందిపాడు	:	SRT సినిమాస్
ప్రతిపాడు	:	మారుతీ
కొమ్మాలపాడు	:	అప్సర
బెల్లంకొండ	:	గణేష్
చినగంజాం	:	అన్నపూర్ణ
దుగ్గిరాల	:	సరోజిని
భట్టిప్రోలు	:	పార్వతి
చేబ్రోలు	:	విఘ్నేశ్వర
తాడికొండ	:	వి.యమ్
మేదరమెట్ల	:	నారాయణచిత్రాలయ

ANDHRA JYOTHI ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

➺ **కళ్యాణ వైభోగమే!** అమరావతి మ్యారేజ్ బ్యూరో అనుభవం గల వారిచే నడుపబడుచున్నది. కమ్మ, కాపు, రెడ్డి, కులముల వారికి అర్జెంట్‌గా సంబంధములు చూడబడును. గుజ్జనగుండ్ల, GNT, Ph: 8185999190. AJG-443161

➺ **అను మ్యారేజ్ బ్యూరో/ 1st, సెకండ్ మ్యారేజ్** మా ప్రత్యేకత అన్ని కులాల వారికి సంబంధాలు కుదర్చబడును. బ్రాహ్మణ/వైశ్యాస్‌కు ఫ్రీ రిజిస్ట్రేషన్ (అమ్మాయిలకు) anumarriagelinks1999@gmail.com. ఫోన్: 9440577966 AJG-442662

➺ **సప్తపది మ్యారేజెస్** అన్ని కులముల వారికి 1వ & 2వ సంబంధములు చూడబడును. డాక్టర్స్ ఉద్యోగులకు NRI & రైతులకు మీడియటర్స్ కుడా 9/1 అరండల్‌పేట, మేడపైన గుంటూరు. కాపులకు మా ప్రత్యేకత ఫోన్: 9494470164. www.sapthapadhaimarriages.com RK-555

➺ **మధువర్షిణి మ్యారేజ్ బ్యూరో :** గత 15 సం॥ల నుండి అన్ని కులముల వారికి నమ్మకంగా 1వ, 2వ వివాహ సంబందాలు కుదుర్చుచున్న సంస్థ. సంప్ర॥ తోట రవి నాయుడు(టీచర్), ఒంగోలు, 93921 92193 AJO-433516

➺ **యాదవ వివాహ పరిచయవేదిక.** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్, NRI యాదవ వధువరుల కొరకు 25 సం.ల అనుభవంగల సంస్థ. సెల్: 94943 98845, 92471 14891 AJB-398790

సినిమా ఛాన్స్

➺ **ఏ క్యారెక్టర్ అయినా చేసే** సత్తాగల కోచింగ్ ఇచ్చి ఛాన్స్ ఇప్పించే పూచి మాది. కల్లబొల్లి కబుర్లు నమ్మొద్దు. డబ్బు, సమయం వృధా చెయ్యొద్దు. సంపత్‌రాజు Ph: 8247659956 AJH-16157

ఉద్యోగావకాశాలు

➺ **గుంటూరులోని ప్రముఖ** బట్టల షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ / సేల్స్ గర్ల్స్ కావలెను. అనుభవం బట్టి జీతం ఇవ్వబడును. Ph: 9866126562, 99491 40492. AJG-448316

➺ **వసుధ డెవలపర్స్ నందు,** గుంటూరు అరండల్‌పేట 13/3 నందు ఆఫీసులో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్, మార్కేటింగ్ ఎగ్జిక్యూటివ్, ఆఫీస్‌బాయ్ మరియు కారు డ్రైవర్లు కావలెను. ఫోన్ : 9966828439, 7981864678. AJG-443374

➺ **ప్రముఖ సీడ్స్ కంపెనీ నందు** పనిచేయుటకు అనుభవం ఉన్న Tally వచ్చిన Accountant కావలెను. Cell No: 90102 43999. AJG-443377

➺ **వినుకొండ సమీప** ప్రాంతాలల్లో ఫుల్‌టైమ్ / పార్ట్ టైమ్స్ జాబ్ చేయుటకు యువతి, యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. వివరములకు – 7993553294 AJG-443466

➺ **నిరక్ష్యరాశులకు శుభవార్త!** ఎటువంటి పెట్టుబడి లేకుండా, ఎటువంటి విద్యార్హత లేక పోయినా, ప్రతిరోజు 500/- నుండి 10,000/-వరకు సంపాదించుకునే అవకాశము. ఫోన్: 8919055246, 9000503097 AJG-437158

➺ **ఉద్యోగం కావాలా!** జీవితం కావాలా! గుంటూరు ఉన్న Global Solutions, నందు P/T, 10,000/-, F/T, 15,000/- పైన వరకు Earn చేసే అవకాశం. QUl: Any Degree, మంచి జీవితం. ఫోన్: 8523001939, 9618868420 AJG-448306

➺ **ఎలక్ట్రానిక్ కాటాల షాపు నందు** పనిచేయుటకు 25సం॥ ఉన్న యవకులు కావలెను. అర్హత: 10th, ఇంటర్ ITI Pass/Fail బాబు సేల్స్, గుంటూరు. ఫోన్: 9247325847 AJG-443370

➺ **Recruiting for International** & Domestic Calling Payscale 8k to 16K. Walk in from 9th Jan to 15th Jan 9:00-18:00hrs. Excellar Into Services, IT Park, Autonagar, Phycare Building, 1st Floor, Mangalagiri. Ph: 9515946581 AJG-448556

➺ **మా సంస్థ నందు పనిచేయుటకు** టైలరింగ్ & మగ్గం లేడి టీచర్స్ & లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. B.K.R Youth EMPOWRMENT Pvt, A.T అగ్రహారం గుంటూరు. ఫోన్: 8247867516 RK-571

➺ **Prat time Full time Opertunity,** Salry: 10,000/- to 15,000/-, Minimum Qualification 10th to Any Degree, Charted accountants, House Wifes, Retired Employees, ఏ ఉద్యోగము లేని వ్యక్తులు. ఫోన్: 9493243215, 8897215989 SVA-56

➺ **షాపులో పనిచేయుటకు** సేల్స్‌మెన్స్ కావలెను. జీతం: నెలకు 10,000/- బేబి ల్యాండ్ షాపు ఓవర్ బ్రిడ్జి ప్రక్కన అరండల్‌పేట గుంటూరు. సంప్ర॥ 0863-6646794 AA-533

➺ **ఇంటర్ నేషనల్ కం.లో పార్ట్/ఫుల్ టైమ్** చేస్తూ రాయాల్టి ఇన్‌కమ్ సంపాదించే అవకాశం. వ:21+, అర్హత : ఏదైన డిగ్రీ, Retd. Emp., గృహిణులు. సెల్ : 79970 50997 AJB-2610

➺ **Wanted Office Boys** Salary Rs.9,000/-. Inter (Pass / Fail), Age: Below 30, Brodipet, Ph: 9133386513 AJH-297

➺ **గుంటూరు జిల్లాలో** అధికంగా అమ్మబడుచున్న TVS 2 వీలర్ల మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. కనీస విద్యార్హత: ఇంటర్‌మీడియట్, జీతం కనీసం 6000/-+ ఇన్సెంటీవ్‌లు + DA కలదు. అనుభవం ఉన్నవారికి వేతనం అధికంగా ఇవ్వబడును. ది. 09-01-2018 నుండి డైరెక్టుగా ఇంటర్వ్యూకు రావలెను. పయినీర్ ఆటోమోటివ్స్, కాంగ్రెస్ ఆఫీసు ప్రక్కన, గుంటూరు – 4, సెల్ : 9603062266. KC-2015

➺ **గుంటూరు ఆటోనగర్‌లోని** పెట్రోలు బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్, పంప్ గర్ల్స్, ’ పంప్ క్యాషియర్లు కావలెను. సంప్ర॥ 8686308734, 8074546302 AJG-443050

➺ **Airtel ఆఫీసు నందు** పనిచేయుటకు టెలి కాలర్స్ Male/Female కావలెను. Sal:- 5000/- వీనస్ థియేటర్ ప్రక్కన, తెనాలి. సెల్: 9515662151, 9515662168 AJG-442843

➺ **గుంటూరు అరండల్‌పేట 12/3** అభిస్ డిజిటల్ స్టూడియో నందు పనిచేయుటకు వీడియో మిక్సింగ్ చేయుటకు అనుభవం కలిగిన వారు కావలెను మరియు ఆఫీస్ బాయ్స్ కావలెను. సంప్ర॥ 8522984888 AJG-443039

➺ **నకరికల్లులోని టివియస్ షోరూమ్** నందు పనిచేయుటకు మెకానిక్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Qulf: Inter ఆపైన. సంప్ర॥ 90106 66299 AJG-442505

➺ **మెడికల్ షాపులో గుంటూరులోని** 7 Hills Pharmacy నందు పనిచేయుటకు Expeirence గల Male/Female Staff కావలెను. జీతం : 10,000/- To 15,000/- సంప్ర॥ 8019974567, 9948126425. AJG-443369

➺ **పిడుగురాళ్ళ హెచ్‌పి. గ్యాస్ ఆఫీసు నందు** గ్యాస్ సిలెండర్లు డెలివరీ చేయుటకు బాయ్స్ కావలెను. మరియు డోర్ టు డోర్ తిరిగి గ్యాస్ తనిఖీ చేయుటకు యువతి, యువకులు కావలెను. అర్హత: 10వ తరగతి. ఫోన్: 9014106777 AJG-436724

➺ **గుంటూరులోని మా ఆఫీసు నందు** పనిచేయుటకు P/T, F/T, అవకాశాలు కలవు. గృహిణులకు, రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు అనువైనది. నెలకు 15000/- నుంచి 30,000/- + Incentives ఆసక్తి గలవారు సంప్ర : 7893744995 AJG-448304

➺ **లేజర్ కటింగ్ మిషన్‌కు** అనుభవం కలిగిన ఆపరేటర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం & రూమ్ సౌకర్యం ప్రభు డిజిటల్స్, 4/5 అరండల్‌పేట, GNT- సంప్ర॥8686998686, 9618888848. AJG-443368

➺ **Wanted DTP Operator:** Exp.in Pagemaker, Tel, Eng, Hindi Typing. Own, Two Wheeler Maxmuller Education. Inner Ring Road, Guntur. Ph: 9494161313, 7358335826 AJG-443363

➺ **శ్రీరామ సిటీ యూనియన్ ఫైనాన్స్ తెనాలి** బ్రాంచి నందు రికవరీ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (యువకులు) కావలెను. Q: ఎదైనా డిగ్రీ, 29 సం॥లోపు అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత, ఇన్ సెంటివ్స్, TA+DA (ఇంటర్వ్యూ: 10 to 5) సంప్ర : 7995385207, 8978380064 AJG-448083

➺ **గుంటూరు సిటీలోని శుభమ్** డెవలపర్స్ నందు పనిచేయుటకు ఉత్సహవంతులు అయిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఏజెంట్స్ (M/F) కావలెను. Q:- 10th to డిగ్రీ. ఫోన్: 9959127008 SAAA-635

➺ **ప్రముఖ MNC కంపెనీలో** పనిచేయుటకు RTD ఎంప్లాయిస్ & హౌస్ వైఫ్స్ కావలెను. అర్హత: ఇంటర్ Age: 30 సం॥లు. ఫోన్: 7799010111 RK-557

➺ **టైటానిక్ షోరూంలోకి** సేల్స్‌మెన్స్, ట్రైనీస్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం:- 9000/- (6రోజుల జీతం ఎక్స్‌ట్రా + కమీషన్) పాతబస్టాండ్, గుంటూరు. ఫోన్: 0863-2210927 SAM-230

➺ **ప్రభుత్వంచే గుర్తించబడిన** AP G.S.T. గల SHRA సంస్థ నందు AM. BM లుగా పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ P/F అయిన 28 సం॥లోపు యువకులకు ఉచిత శిక్షణ, శిక్షణ లో 6500 to 8000, శిక్షణ అనంతరం 25,000+బైక్ సదుపాయం రూం ఫ్రీ. Cont : 9000449325 AJC-439683

➺ **ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు** అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 81791 47174, 88869 84931 AJY-438673

అమరావతి రెసిడెన్సీ

➺ **గుంటూరులోని అమరావతి** రెసిడెన్సీ హోటల్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. వసతి+ భోజనం సదుపాయం కల్పించబడును. ఫోన్: 9246462138 RK-567

ఎగ్‌డోనర్ కావలెను

➺ **28 సం.లలోపు పిల్లలు కలిగిన స్త్రీలు** IVF ఎగ్‌డోనర్ గా కావలెను. కమ్మ దంపతులకు ప్రాధాన్యత. లక్ష రూ॥లు వరకు ఇవ్వబడును. సంప్రదించండి. సెల్ : 70937 93174 AJB-442199

డిజిటల్ ఇండియా పేమెంట్స్ లిమిటెడ్

➺ **RBL Bank Cash Points** (ఆధార్ పేమెంట్స్) ను జిల్లాలో ప్రతి గ్రామంలో స్థాపించి నిర్వహించుటకు మండల స్థాయి డిస్ట్రిబ్యూటర్‌లు, Agents కావలెను. ఫోన్: 7729997365, 6281175762 AJG-443359

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

– మేనేజర్

మంగళగిరిలో మల్లీశ్వరి!



చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న కరణం మల్లీశ్వరి, పక్కన మునిసిపల్ చైర్మన్ గంజి చిరంజీవి

మంగళగిరి టౌన్, జనవరి 6: ఒలంపిక్ పతక విజేత, ప్రముఖ వెయిట్ లిఫ్టర్ కరణం మల్లీశ్వరి శనివారం మంగళగిరి విచ్చేశారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న విజ్ఞాన్ మహోత్సవ్‌లో పాల్గొనేందుకు వెళుతూ మంగళగిరిలో చేనేత వస్త్రాలను తిలకించేందుకు ప్రత్యేకంగా ఆగారు. పట్టణంలోని గంజి రవీంద్ర హ్యాండ్లూమ్స్‌లో చేనేత వస్త్రాలను పరిశీలించి కొనుగోలు చేశారు. మంగళగిరి చేనేత ఖ్యాతి గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు.

వెయిట్ లిఫ్టర్లకు సహకారం...

ఈ సందర్భంగా మునిసిపల్ చైర్‌పర్సన్ గంజి చిరంజీవి మల్లీశ్వరిని కలిసి పట్టణంలోని వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుల ప్రతిభను గురించి వివరించారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మంచి ప్రతిభ కనబర్చి పలు పతకాలను సాధించినప్పటికీ... పేదరికం కారణంగా వెలుగులోకి రాలేకపోతున్నారని, వారికి సహాయ సహకారాలను అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మల్లేశ్వరి స్పందిస్తూ... ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, తాను పనిచేస్తున్న భారత ఆహార సంస్థ నైపుణ్యం గల క్రీడాకారులకు నెలకు రూ.15 వేల వంతున ఉపకార వేతనం ఇస్తుందని, మంగళగిరి క్రీడాకారులకు కూడా ఆ సాయం అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విజ్ఞాన్ యూనివర్సిటీ పీడీ చంద్రశేఖర్, గంజి రవీంద్రనాథ్, తోలేటి రవీంద్ర తదితరులు వున్నారు. అంతకుముందు విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా

ఒలంపిక్ పతక విజేత కరణం మల్లీశ్వరి మనసులో మాట

మంగళగిరి టౌన్, జనవరి 6 : చేనేత వస్త్రాలను కొనుగోలు చేసేందుకు శనివారం కరణం మల్లీశ్వరి మంగళగిరి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమెను ఆంధ్రజ్యోతి కలిసింది. ఈ సందర్భంగా పలు విషయాలు ముచ్చటించారు.



'చేనేత వస్త్రాలంటే చాలా ఇష్టం. ఎప్పటి నుంచో చేనేత చీరలనే ధరిస్తున్నా. చేనేత వస్త్రాలు మన్నికతోపాటు ఎంతో సౌకర్యవంతంగా వుంటాయి. ఎలాగూ తెలుగమ్మాయినే కాబట్టి... అవకాశమిస్తే చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా'నని తన మనసులోని మాట చెప్పారు ప్రముఖ వెయిట్ లిఫ్టర్ కరణం మల్లీశ్వరి.

ప్రశ్న ప్రస్తుతం క్రీడలకు ఆదరణ ఎలా వుంది?

జవాబు అన్ని క్రీడలకూ ఆదరణ బాగుంది. మా హయాంలో ఒలంపిక్స్ అంటే కేవలం నలభై శాతం మందికి మాత్రమే తెలుసు. ఇప్పుడు ప్రజల్లో ఆదరణ పెరిగింది. తొంభై శాతం మందికి పైగా ఒలంపిక్స్ క్రీడలు తెలుసు. తమ పిల్లలను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు కూడా ఆసక్తిని కనబరుస్తున్నారు. ఇది శుభపరిణామం.

ప్ర: ప్రభుత్వాల ప్రోత్సాహం పై మీ కామెంట్?

జ: క్రీడలకు పెద్దపీట వేస్తున్నాయి. బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడంతోపాటు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాయి. క్రీడాకారులకు కొత్త పథకాలను కూడా అమలు చేస్తున్నాయి. యువ క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకుని నైపుణ్యతను ప్రదర్శించడం ద్వారా దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలి.

ప్ర: వెయిట్ లిఫ్టింగ్‌లో సేవలందిస్తారా?

జ: వెయిట్ లిఫ్టింగ్‌లో కేంద్రప్రభుత్వం నియమించిన ఎంపిక కమిటీలో సభ్యురాలిగా ఉన్నా. ఇప్పటికే హర్యానాలో సొంత అకాడమీని ఏర్పాటు చేశా. భవన నిర్మాణాలను పూర్తిచేసి వచ్చే ఏడాది నుంచి వంద మంది క్రీడాకారులతో శిక్షణ ప్రారంభిస్తా.

ప్ర:రాష్ట్రానికి ఏవిధమైన సేవలందిస్తారు?

జ: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో 49 మంది నైపుణ్యం గల క్రీడాకారులను గుర్తించా. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రతిభ గల క్రీడాకారులను వెలికితీసి వ్యాయామ విద్యలో ఉచిత శిక్షణ అందిస్తా.

ప్ర: క్రీడలను రాజకీయాల శాసిస్తున్నాయా?

జ: అన్ని రంగాల్లో రాజకీయాలు కామన్! క్రీడల్లో కూడా ఒక స్థాయి వరకు రాజకీయాలు వుంటాయి. ఎన్ని రాజకీయాలున్నా క్రీడాకారులు లక్ష్యంపైనే దృష్టి సారించి మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిస్తేనే పతకాలు వరిస్తాయి.

ప్ర: యువ క్రీడాకారులకు మీరిచ్చే సందేశం?

జ: క్రీడల్లో గాడ్‌ఫాదర్ ఉండాలన్నది అవాస్తవం. ఎంతమంది గాడ్‌ఫాదర్‌లు వున్నప్పటికీ కష్టపడకుండా పతకాలు రావు. ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలంటే మంచి నడవడిక, క్రమశిక్షణతోపాటు శ్రమ, కృషి, పట్టుదల ఉంటే... పతకాలు అవంతట అవే వస్తాయి.

కల్తీ కారం కేసుల్లో...

జేసీ తీర్పుపై ఉత్కంఠ

- అన్‌సేఫ్ రిపోర్టులు వచ్చిన యాజమాన్యాలకు నోటీసులు
- అత్యవసర కారణాలతో విచారణ వచ్చే వారానికి వాయిదా

గుంటూరు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కల్తీ కారం కేసుల్లో విచారణ ఒక కొలిక్కి తీసుకొచ్చి తీర్పులు ప్రకటించేందుకు జాయింట్ కలెక్టర్ కృతిక శుక్ల ప్రక్రియ వేగవంతం చేశారు. లేబొరేటరీల నుంచి అన్‌సేఫ్ రిపోర్టులు వచ్చిన యాజమాన్యాలను విచారణకు హాజరుకావాల్సిందిగా వారం క్రితమే జేసీ కార్యాలయం నుంచి నోటీసులు వెళ్లాయి. శనివారం మధ్యాహ్నం విచారణ జరగాల్సి ఉండగా అనివార్య కారణాలతో వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏడాది క్రితం సంచలనం సృష్టించిన కల్తీ కారం కేసుల్లో జేసీ తీర్పు ఏవిధంగా ఉంటుందోనన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొన్నది. పెనాల్టీలు ఎంత మొత్తంలో విధిస్తారోనన్న చర్చ కారం తయారీదారుల్లో జరుగుతోంది.

2016 సంవత్సరంలో కారం మిల్లులపై ఫుడ్ సేఫ్టీ, మార్కెటింగ్, రెవెన్యూ, పోలీసు, తూనికలు కొలతల శాఖల అధికారులు పెద్దఎత్తున దాడులు నిర్వహించారు. అలానే కారం నిల్వ చేసిన కోల్డ్‌స్టోరేజ్‌లను తనిఖీ చేసి సీజ్‌చేశారు. కల్తీ కారం తయారీకి వినియోగిస్తున్న ముడి పదార్థాన్ని సీజ్‌చేశారు. ముప్పేట దాడులతో ఉక్కిరిబిక్కిరి అయిన వ్యాపారస్థులు రాత్రికి రాత్రే కల్తీ కారం బస్తాలను వేల సంఖ్యలో డంపింగ్ యార్డులకు తరలించి నిప్పు పెట్టించారు. ఈ దాడులు ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా తెలంగాణలోనూ సంచలనం కలిగించాయి. అక్కడి పోలీసులు ఇక్కడికి వచ్చి పలువురిని అరెస్టు చేసి జైళ్లకు పంపారు.

ఫుడ్ సేఫ్టీ అధికారులు సేకరించిన శ్యాంపిల్స్‌ని హైదరాబాద్‌లోని లేబొరేటరీకి పంపించి పరీక్షించగా 36 అన్‌సేఫ్ (సురక్షితం కాదు) అని వచ్చాయి. వాటన్నింటిపై ఆ శాఖ అధికారులు జాయింట్ కలెక్టర్ కోర్టులో ఛార్జ్‌షీట్లు దాఖలుచేశారు. అలానే 17 కోల్డ్‌స్టోరేజ్‌ల పైనా కేసులు పెట్టారు. వీటిని జాయింట్ కలెక్టర్ శుక్ల విచారణకు చేపట్టారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో జరిగే కోర్టుకు హాజరు కావాల్సిందిగా ఆదేశించారు. దీంతో నిందితులు తమ అడ్వొకేట్లతో సహా కలెక్టరేట్‌కు వచ్చారు. అయితే అనివార్య కారణాల వలన విచారణను వచ్చే వారానికి వాయిదావేశారు. ఈ నేపథ్యంలో జేసీ తీర్పు ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ కొనసాగుతోంది. ఇలాంటి కేసుల్లో పెద్దమొత్తంలోనే పెనాల్టీలు విధించే అవకాశం ఉన్నట్లుగా భావిస్తున్నారు. రూ. 25 వేల నుంచి రూ. 2 లక్షల వరకు నేర తీవ్రతను బట్టి పెనాల్టీ ఉంటుందని ఫుడ్ సేఫ్టీ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో జేసీ వెలువరించే తీర్పు కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తోన్నారు.

రాజధానికి వినుకొండ పండ్లు, కూరగాయలు

• కలెక్టర్ కోన శశిధర్

నూజెండ్ల, జనవరి 6 : అమరావతి రాజధానిలో నివసించనున్న ప్రజలకు వినుకొండ ప్రాంతం నుంచి నాణ్యమైన పండ్లు, కూరగాయలు అందించేందుకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోన శశిధర్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పండ్లు, కూరగాయలు పండించేందుకు వినుకొండ ప్రాంతం అనుకూలంగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముందుచూపుతో ఆలోచన చేసి అధిక శాతం ఉద్యాన పంటలకు రాయితీలు ఇప్పించి రైతులను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. రూర్బన్ అమలు, అమరావతి-అనంతపురం గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హై నిర్మాణం ద్వారా ఈ ప్రాంతంలో అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజాసమస్యలపై స్పందించి సత్వరమే పరిష్కారం చూపించే విధంగా జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను పండుగ వాతావరణంలో ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ప్రభుత్వ యంత్రాంగాన్ని సమర్ధవంతంగా పనిచేయించి జిల్లాను ఓడీఎఫ్‌గా చేయడంలో కలెక్టర్ కోన శశిధర్ విశేషంగా కృషిచేశారన్నారు. ఈనాం, అగ్రహారం గ్రామాల రైతులకు భూములపై హక్కులు కల్పించాలని, అమరావతి-అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైలో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధరల ప్రకారం నష్టపరిహారం అందజేసి వారిని ఆదుకోవాలని కోరారు.



నూజెండ్లలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోన శశిధర్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తదితరులు

మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేయాలి:కలెక్టర్

మండలంలోని 35 సంవత్సరాలు దాటిన మహిళలకు నెల రోజుల్లోగా ప్రతి గ్రామంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్యపరీక్షలు చేయాలని కలెక్టర్ కోన శశిధర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై శ్రద్ధచూపుతూ తమ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తున్నారని అన్నారు. మహిళల్లో వచ్చే ఆరోగ్య సమస్యలను ముందుగా గుర్తించి నివారించేందుకు మహిళల మాస్టర్ చెకప్ హెల్త్‌క్యాంప్‌ల ద్వారా జిల్లాలో 2.95 లక్షల మందికి పరీక్షలు నిర్వహించామన్నారు. చంద్రన్న సంచార చికిత్స కేంద్రాల్లో కూడా గ్రామాల్లోని ప్రజలు పరీక్షలు చేయించుకొని అవసరమైన మందులు తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పులిచింతల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయచందర్, మండల స్పెషలాఫీసర్ ఆదినారాయణారావు తదితరులు పాల్గొన్నారు.

'శివశక్తి' ఫౌండేషన్ సేవలు అభినందనీయం

● కలెక్టర్ శశిధర్

వినుకొండ, జనవరి 6 : వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో నడుస్తున్న శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ అన్నారు. జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కలెక్టర్ కోన శశిధర్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో కలెక్టర్ మాట్లాడుతూ సొంత ఖర్చులతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ అలాగే ప్రజల ఆరోగ్య స్థితిగతులపై వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్న ఎమ్మెల్యే కృషి అభినందనీయమన్నారు. వినుకొండ నియోజకవర్గాన్ని అంధత్వ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కంటి ఆపరేషన్లు చేయించడం, కళ్లజోళ్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జన్మభూమి రుణం తీర్చుకునేందుకు, నియోజకవర్గ ప్రజలకు సేవచేసేందుకే శివశక్తి ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశామన్నారు.



కళ్లజోళ్లను పంపిణీ చేస్తున్నకలెక్టర్ కోన శశిధర్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

జాతీయ స్థాయి పోటీలకు ఎంబీఎస్ విద్యార్థి



ఎంపికైన విజయ సాయితో పీఈటీ సురేష్ కుమార్

నరసరావుపేట టౌన్, జనవరి 6: మునిసిపల్ బాలుర పాఠశాలకు చెందిన పీ విజయ సాయి అండర్ - 14 జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికయ్యాడని వ్యాయామ ఉపాధ్యాయుడు సురేష్ కుమార్ శనివారం తెలిపారు. ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు కర్నూలులో జరిగే శిక్షణా శిబిరంలో పాల్గొంటాడన్నారు. 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కర్నూలులో జరిగే ఆల్ ఇండియాపోటీలలో పీ విజయ సాయి పాల్గొంటాడన్నారు. ఎంపికైన విద్యార్థిని హెచ్ఎం టీ రవికాంత్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

రేషన్ కార్డుల పంపిణీ



రొంపచర్ల, జనవరి 6: మండలంలోని రామిరెడ్డిపాలెం గ్రామంలో జరిగిన జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ బ్రహ్మయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు ఎం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ కే కోటిరెడ్డి, తహసీల్దార్ కోమటినేని నాసరయ్య, ఏవో ఎన్ సరళ, ఆర్ శ్రీహరి, ఎం శేషగిరిరావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు టౌన్‌హాల్‌లో చాగంటి ప్రవచనం

నరసరావుపేట కల్చరల్, జనవరి 6: స్థానిక భువనచంద్ర టౌన్ హాల్‌లో నెల వారీ సాంస్కృతిక నాటక కళా విభావరిలో భాగంగా ఆదివారం సాయంత్రం ప్రవచన చక్రవర్తి చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన చిరంజీవి ఆలపాటి ప్రజ్ఞ ఆనంద తాండవం నృత్య ప్రదర్శన నిర్వహించనున్నారు.



క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో కండ్లగుంట జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు, పీడీ పద్మావతి, ఉపాధ్యాయులు

క్రీడల్లో కండ్లగుంట విద్యార్థుల ప్రతిభ

నకరికల్లు, జనవరి 5: కండ్లగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు క్రీడా పోటీల్లో ప్రతిభ చాటారని ఫిజికల్ డైరక్టర్ ఉన్నం పద్మావతి శనివారం తెలిపారు. జిల్లా అథెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో ఈ నెల ఐదో తేదీ శుక్రవారం నిర్వహించిన పోటీల్లో దిద్దుకూరి సుహాసిని అండర్-10 విభాగంలో, 80 మీటర్ల పరుగు పందెంలో జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. అండర్-12 విభాగంలో నల్లగట్ల సౌమ్య లాంగ్‌జంప్‌లో జిల్లాలో ప్రథమ స్థానం సాధించినట్లు ఆమె తెలిపారు. పోటీల్లో గెలుపొందిన బాలికలను, ఫిజికల్ డైరక్టర్ ఉన్నం పద్మావతిని, ప్రధానోపాధ్యాయుడు కట్టా కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, గ్రామసర్పంచ్ పమిడి రామయ్య, ఎంపీటీసీ సభ్యుడు పి బ్రహ్మయ్య, గ్రామపెద్ద కే అబ్బయ్య, బి రాములు తదితరులు అభినందించారు.

తహసీల్దార్, ఆర్డీవోల అధికార దుర్వినియోగం

ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట టౌన్, జనవరి 6: తహసీల్దార్, ఆర్డీవో తమ అధికారాలను దుర్వినియోగం చేశారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అధికారులకు ఎవరైనా ఫోన్ చేయవచ్చని, సిఫార్సు చేసినంత మాత్రాన బాధ్యతలను మరచిపోకూడదన్నారు. తహసీల్దార్ గతంలో రావిపాడుకు సంబంధించి లీగల్ హైర్ సర్టిఫికెట్‌ను ఒకరికి బదులు మరొకరికి ఇచ్చారని, విషయం బయటపడిన తరువాత పోలీసులకు ఫిర్యాదు చేసి తప్పించుకుంటున్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు లంచాలు ఇవ్వనిదే పని చేయటం లేదన్నారు. నరసరావుపేట నియోజకవర్గం అక్రమాలకు అడ్డాగా మారిందని, నకిలీ మందులు, కల్తీ నూనె, క్రికెట్ బెట్టింగ్, కల్తీ పాలు, పేకాట స్థావరాలు తదితర అంశాలతో ప్రతిష్ఠ మసక బారిందన్నారు. కిడ్నీ ర్యాకెట్ వ్యవహారంలో స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుకు చిత్తశుద్ధి ఉంటే తహసీల్దార్, ఆర్డీవోలను సస్పెండ్ చేసి విచారణకు ఆదేశించాలన్నారు.

ఎస్టీ, పేద కులానికి చెందిన వారిని మోసం చేయటం సరికాదని, స్పష్టమైన విచారణ ఉండాలని, ఈ మేరకు కలెక్టర్‌ను కలసి నిందితులను శిక్షించాలని కోరతామని చెప్పారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలన్నారు.

రసవత్తరంగా కబడ్డీ పోటీలు



పోటీలలో తలపడుతున్న క్రీడాకారులు

నరసరావుపేట రూరల్, జనవరి 6: మండలంలోని శంకర భారతీపురం జడ్పీహెచ్ఎస్ ఆవరణలో శనివారం మండల స్థాయి కబడ్డీ పోటీలు జరిగాయి. పోటీలకు ముఖ్య అతిథులగా ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ బొడ్డపాటి పేరయ్య హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు టాస్ వేసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. బాలికల్లో నాలుగు జట్లు తలపడగా కాకాని బాలికల జట్టుకు మొదటి బహుమతి, కోటప్పకొండ జట్టుకు ద్వితీయ బహుమతి లభించాయి. కాగా బాలురలో 12 జట్లు పోటీలలో తలపడ్డాయి. సెమీ ఫైనల్స్‌కు కోటప్పకొండ, పాలపాడు, లింగంగుంట్ల, ఇక్కుర్తి జట్లు చేరుకున్నాయి. సెమీ ఫైనల్స్ ఆదివారం జరుగుతాయని హెచ్ఎం వరప్రసాదు తెలిపారు. ఈ పోటీలలో లింగంగుంట్ల జన్మభూమి కమిటీ చైర్మన్ గంగుల పెద్దిరెడ్డి, పాఠశాల పీడీ ఝాన్సీ, బాజీ, సైదయ్య, పీ చిన రామయ్య, పిలిప్ రాజు, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తలపడుతున్న బాలికలు

నకరికల్లులో...

నకరికల్లు, జనవరి6: స్థానిక వంగా వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాలికల కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగాయి. జన్మభూమి మావూరు కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజూ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం, శారీరక శ్రమ ద్వారా శారీరక, మానసిక వికాసం పెంపొందించడానికి క్రీడలను నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు కే రంగాదేవి, ఫిజికల్ డైరక్టర్ చింతా పుల్లయ్యలు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించే పోటీలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నట్లు పుల్లయ్య వివరించారు.

లారీని ఢీకొన్న కారు: ఇద్దరికి గాయాలు

నరసరావుపేట లీగల్, జనవరి 6: పట్టణంలోని మల్లమ్మ సెంటర్ ఫ్లై ఓవర్ సమీపంలో శనివారం ముందు వెళ్తున్న లారీని ఓ కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది. కారులో ప్రయాణిస్తున్న అన్నదమ్ములైన మాచవరం మండలం మోర్జంపాడుకు చెందిన గడిపూడి శ్రీకాంత్, గడిపూడి రమేష్‌లకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

'తిరుమల'లో నైపుణ్యాభివృద్ధి కేంద్రం

నరసరావుపేట లీగల్, జనవరి 6: స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో వ్యవస్థాపన, నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవీ నారాయణ శనివారం తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుడు వికాస్‌సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని ఈ ప్రాంతంలోని అన్ని కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ళాశాల నిర్వహకులు బి బ్రహ్మానాయుడు, ఆర్ సత్యనారాయణ, బీ ప్రవీణ్ కుమార్, జీ గురునాథం, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక సిబ్బంది, పాల్గొన్నారు.

లక్ష్మీపురం తండాలో ఎస్పీ పర్యటన



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్పీ

బొల్లాపల్లి, జనవరి 6: మండలంలో రోడ్డు మార్గం లేని లక్ష్మీపురం తండాను ఎస్పీ అప్పలనాయుడు శనివారం సందర్శించారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందరం మరుగుదొడ్లను నిర్మించుకున్నామని, సరైన రహదారి లేక ఇక్కట్లు పడుతున్నట్టు పేర్కొన్నారు. గతంలో వాగులో ఇద్దరు చనిపోయారని, రోడ్డు నిర్మించి చెరువుపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎస్పీ వారికి హామీ ఇచ్చారు. అనంతరం రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కె.నాగేశ్వరరావు, రూరల్ సీఐ కోటేశ్వరరావు, ఎస్ఐ ఎం.వి.చరణ్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

త్రైక్వాండో పోటీలకు 'ఏఎం రెడ్డి' విద్యార్థిని ఎంపిక

నరసరావుపేట లీగల్, జనవరి 6: రాష్ట్ర స్థాయి త్రైక్వాండో పోటీలకు మండలంలోని పెట్లూరివారిపాలెంలో గల ఏఎం రెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థి పీఎస్ సంయుక్త రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ ఏ సుధాకర్ శనివారం తెలిపారు. సంయుక్త రాష్ట్ర స్థాయి పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం తరుపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థిని కళాశాల నిర్వహకులు అట్లూరి శాంతి, ప్రిన్సిపల్ సుధాకర్ బాబు, చంద్రశేఖర రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

సెయింట్ మేరీస్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

నరసరావుపేట లీగల్, జనవరి 6: విజయవాడలోని అసోసియేషన్ ఫర్ ఇంప్రూమెంట్ ఆఫ్ మ్యాథ్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు కందిమళ్ళ లీలా నాగశ్రీ, షేక్ మున్నాలు రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించినట్టు పాఠశాల హెచ్ఎం శిఖినం సుభాష్ చంద్రబోసు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దౌపాటి జోజయ్య మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ర్యాంకులు తమ పాఠశాలకు రావటం గర్వంగా ఉందన్నారు. ఇది చాలా సంతోషదాయకమైన విషయం అన్నారు.

సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో అధ్యాపకులు వీ రమేష్, చాగంటి కోటిరెడ్డి, నాగోతు థామస్, బీ వెంకటేశ్వర్లు, పూదోట మేరీ పుష్పా, నారాయణి, జయ, కిషోర్, రవీంద్రబాబు, షేక్ జిలానీ, శివ జ్యోతి తదితర సిబ్బంది సదరు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థులకు ప్రిన్సిపాల్ దౌపాటి జోజయ్య నగదు బహుమతి, ప్రశంసాపత్రం, గోల్డ్ మెడల్ బహూకరించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

• ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, జనవరి 6: విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల 49వ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కె.రాజేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్, శాంతిఫౌండేషన్ ఆధ్వర్యంలో జూన్ నుంచి మధ్యాహ్న భోజనాన్ని, కళాశాల అనుబంధ హాస్టల్‌ను ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిట్టిబాబు, సౌదాగర్ జానీ బాషా, ముంద్రు హనుమంతరావు, పి.దాసయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్టణంలో 5కె రన్

చిలకలూరిపేట టౌన్, జనవరి 6 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6:30 గంటలకు పట్టణంలో 5కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కమిషనర్ నామా కనకారావు తెలిపారు. ఎన్ఆర్టీ సెంటర్, చౌత్రాసెంటర్, రూరల్ పోలీస్ స్టేషన్, కళామందిర్, గడియారస్తంభం, అడ్డరోడ్డు సెంటర్ల మీదుగా తిరిగి ఎన్ఆర్టీ సెంటర్ వరకు రన్ కొనసాగుతుందన్నారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్టు వివరించారు. పట్టణ ప్రజలు, విద్యార్థులు పెద్దసంఖ్యలో ఈ రన్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట టౌన్, జనవరి 6 : పేదరికం, ఆర్థిక అసమానతలులేని సమాజ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పౌరసరఫరాల శాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని 18, 19, 20 వార్డులు, మండలంలోని గోవిందపురం గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు సభలలో మంత్రి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలోపు చిలకలూరిపేట నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానన్నారు. పట్టణంలో ఇండోర్ స్టేడియం, టౌన్హాలు, స్విమ్మింగ్ పూల్, అర్హులందరికీ గృహనిర్మాణం, పెన్షన్లు, రేషన్కార్డులు, ఇంటింటికీ తాగునీటి కుళాయి, షాదీఖానాలు, సామాజిక భవనాలు, శ్మశానవాటికల అభివృద్ధి, నెలకు రూ.149 లకు ఫైబర్నెట్ కార్యక్రమాలను 2018 డిసెంబరు నాటికి పూర్తి చేస్తామన్నారు. 35 కుటుంబాలకు నియమించిన సాధికారమిత్రల ద్వారా ప్రభుత్వ పథకాలను అర్హులకు మరింత చేరువ చేయబోతున్నామన్నారు. పట్టణంలో రూ.139 కోట్లతో చేస్తున్న అమృత్ పనులు ఈ ఏడాది పూర్తి చేయబోతున్నామన్నారు. మరో రూ.139 కోట్లు త్వరలో మంజూరుకానున్నాయన్నారు. డయల్ 1100 నంబరు ద్వారా ఏ సమస్య ఉన్నా ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే ఆర్థికేతరమైనవి తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలోని 18వవార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేషన్కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ ఫిలిప్, జన్మభూమి ప్రత్యేక అధికారిణి హేమమణి వెంకటప్ప, ఆర్డీవో గంధం రవీందర్, మార్కెట్ యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, కమిషనర్ నామా కనకారావు, తహసీల్దార్ పీసీహెచ్ వెంకయ్య, ప్రజారోగ్య శాఖ ఈఈ నాగమల్లేశ్వరరావు, మున్సిపల్ డీఈ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు కొత్త కుమారి, దాసరి తిరుమలరావు, షేక్ ఆరిఫా, నాయకులు షేక్ కరిముల్లా, మల్లెల రాజేష్ నాయుడు, గంజి మోహన్, చేవూరి కృష్ణమూర్తి, పఠాన్ సమద్ ఖాన్, ఉద్యాన యూనివర్సిటీ సభ్యులు పోపూరి శివరామకృష్ణ, పలువురు నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

సీసీ రోడ్ల నిర్మాణంతో చరిత్ర...

చిలకలూరిపేట, జనవరి 6 : దేశంలో ఎక్కడా లేనివిధంగా మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 17 వేల కి.మీ సీసీరోడ్ల నిర్మాణం చేపట్టి ముఖ్యమంత్రి చరిత్ర సృష్టించారని మంత్రి అన్నారు. చిలకలూరిపేట పట్టణం, గోవిందపురం, కారుచోల గ్రామాలలో శుక్రవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మంత్రి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నట్టు వివరించారు. ఉపాధిహామీ పథకం కింద 56కోట్ల పనిదినాలతో ఏపీ రాష్ట్రంలో మొదటిస్థానంలో ఉన్నదన్నారు. గత మూడేళ్లలో ఉపాధిహామీ పనులకు రూ.12,186కోట్లు వ్యయం చేయడం జరిగిందన్నారు. 2,449 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు చేపట్టామన్నారు. 2019 నాటికి అన్ని గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. అర్హులందరికీ రేషన్, పెన్షన్, ఇల్లులేనివారికి ఇల్లు కేటాయిస్తున్నామన్నారు. కోతలులేని కరెంటు, అన్న క్యాంటిన్లు, చంద్రన్న విలేజ్మాల్స్ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.


కారుచోల సభలో మాట్లాడుతున్న మంత్రి ప్రత్తిపాటి, ప్రక్కన మాజీ మంత్రి రావెల

కారుచోలలో...

కారుచోల(యడ్లపాడు), జనవరి 6 : స్థానిక నాయకులు, ప్రజలు సమన్వయంతో కలసి పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి ప్రతిపాటి పుల్లారావు అన్నారు. శనివారం యడ్లపాడు మండలం కారుచోలలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో మాజీ మంత్రి రావెల కిషోర్బాబుతో కలసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమని, మంచి పనులు చేస్తేనే రాజకీయాలలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. గ్రామంలో నాయకుల మధ్య సమన్వయ లేమితో అభివృద్ధి కొంత కుంటుపడిందన్నారు. గ్రామంలో తాగు నీటి సమస్య పరిష్కరిస్తానని, గ్రామంలోని రెండు దళిత వాడల్లో కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని హామీఇచ్చారు. గొట్టిపాడులో ఇరువర్గాల మధ్య ఏర్పడిన వివాదాన్ని ఎమ్మెల్యే రావెల, ఎన్ఎస్పీ కుడికాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుంటుపల్లి రాయలు చాకచక్యంగా పరిష్కరించారని మంత్రి కొనియాడారు. మాజీ మంత్రి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా కుల మతాలకు అతీతంగా జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారన్నారు. గొట్టిపాడు గ్రామం నుంచి వచ్చిన ఇరువర్గాలకు చెందిన నాయకులు మంత్రి ప్రత్తిపాటిని, మాజీ మంత్రి రావెలను సత్కరించారు. వెలుగు ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు స్త్రీనిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్, ప్రత్యేక అధికారి వాణిశ్రీ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సదాశివరావు, వైస్ చైర్మన్ మానుకొండ విజయభాస్కర్రెడ్డి, ఎంపీపీ కరుణాకర్, జడ్పీటీసీ సాయిబాబు, ఎంపీటీసీ శ్రీనివాసవీరారెడ్డి, సర్పంచ్ ముంతాజ్, ఉద్యానవన యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు పోపూరి శివరామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు కందిమళ్ళ రఘురామారావు, గౌసులువరా, మునాఫ్, శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ రామాంజనేయులు, ఎంపీడీవో స్వరూపరాణి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

వార్తలు

నేడు 'జన్మభూమి'కి మంత్రి శిద్దా

చిలకలూరిపేట టౌన్, జనవరి 6 : పట్టణంలోని 21, 22, 23 వార్డుల జన్మభూమి-మాఊరు సభ స్థానిక గడియార స్తంభం సెంటర్లో ఆదివారం నిర్వహించనున్నట్టు కమిషనర్ నామా కనకారావు తెలిపారు. మున్సిపల్ చైర్పర్సన్ గంజి చెంచుకుమారి అధ్యక్షతన జరగనున్న ఈ సభకు అటవీశాఖామంత్రి శిద్దా రాఘవరావు, పౌరసరఫరాలశాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావులు హాజరవుతారన్నారు. నోడల్ అధికారులు, సాధికారమిత్రలు, జన్మభూమి కమిటీ సభ్యులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, వార్డుల ప్రజలు పాల్గొనాలని కోరారు.

గ్యాస్ కనెక్షన్ అందజేత

చిలకలూరిపేట, జనవరి 6 : ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో క్లబ్ సభ్యురాలు మండవ పద్మావతి కుమారుడు హర్షిత్ పుట్టినరోజు సందర్భంగా నాగలక్ష్మి అనే మహిళకు వంటగ్యాస్ కనెక్షను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు వలేటి శోభారాణి, ఐఎస్ఓ దండా రమాదేవి, పద్మావతిలు పాల్గొన్నారు.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేయాలి

చిలకలూరిపేట, జనవరి 6 : ప్రభుత్వ ఉద్యోగులకు అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పెన్షన్ సాధన సమితి చిలకలూరిపేట నియోజకవర్గ కమిటీ నాయకులు శనివారం మంత్రి ప్రత్తిపాటికి వినతిపత్రం అందించారు. కె.సుజాత, ఇంటూరి అనిల్కుమార్, పోటు శ్రీనివాసరావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

చిలకలూరిపేట, జనవరి 6 : రాజమండ్రిలోని లాలా చెరువు నూరాని మసీదులో మౌజన్ హత్య కేసు నిందితులకు కఠిన శిక్ష విధించి ముస్లింలకు రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జిల్లా కన్వీనర్ షేక్ నాగూర్వలి అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వినతిపత్రాలను మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు అందించారు. దీనితోపాటు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎం.రాధాకృష్ణ, లోక్సత్తా భాను ప్రసాద్, సీపీఐ ఏరియా కార్యదర్శి సీఆర్ మోహన్లకు వినతిపత్రం అందించారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ఉన్నవ(యడ్లపాడు), జనవరి 6 : యడ్లపాడు మండలం ఉన్నవలో మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేయనున్న సీసీరోడ్డుకు జెడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కుర్రా రత్తయ్య శనివారం శంకుస్థాపన చేశారు. రత్తయ్య మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంకోసం రూ.3లక్షలు మండల పరిషత్ నిధులు కేటాయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కరుణాకర్, జెడ్పీటీసీ సాయిబాబు, టీడీపీ నాయకులు దరియావలి, ప్రత్తిపాటి వెంకటసుబ్బయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యతోనే దేశ ప్రగతి సాధ్యం : ప్రత్తిపాటి


విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న మంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి 6 : విద్యతోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శనివారం చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్కు దీటుగా విద్యాబోధన చేసేలా చర్యలు చేపట్టారన్నారు. పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇప్పటినుంచే క్రమశిక్షణతో ప్రణాళిక ప్రకారం చదివితే మంచి జీపీఏ సాధించవచ్చునన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షించి విద్యార్థులు వెనుకబడిన సబ్జెక్టులను ప్రత్యేకంగా బోధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫిలిప్, జడ్పీటీసీ రాయిపూడి సుజ్ఞానమ్మ, యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, డీఈవో రామారావు, హెచ్ఎంలు ధనలక్ష్మి, అరుణకుమారి, టీడీపీ నాయకులు తెళ్ల సుబ్బారావు, షేక్ కరిముల్లా, మల్లెల రాజేష్నాయుడు, తోట బ్రహ్మస్వాములు, విష్ణునాయక్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సీవీఎస్ మణి పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన రహితంగా పట్టణం : కమిషనర్


చెంబు శవయాత్రలో పాల్గొన్న యార్డు చైర్మన్, కమిషనర్, అధికారులు, విద్యార్థులు

చిలకలూరిపేట టౌన్, జనవరి 6 : పట్టణాన్ని బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్ది ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు ప్రజలు పాటుపడాలని మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు అన్నారు. బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా మున్సిపల్ అధికారులు, విద్యార్థులు పట్టణంలో శనివారం సాయంత్రం చెంబు శవయాత్ర నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి తప్పనిసరిగా మరుగుదొడ్డి ఉండాలన్నారు. మరుగుదొడ్డి లేని ఇంటికి మున్సిపాలిటీ రూ.15వేలు చెల్లించి వెంటనే నిర్మించుకునేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ చిలకలూరిపేట లక్ష్య సాధనే ధ్యేయంగా పట్టణంలో పారిశుధ్య నిర్వహణలో మార్పులు చేసినట్టు వివరించారు. ప్రజలు చెత్తను ఇంటింటికి వచ్చే సిబ్బందికి అందించాలన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన అనాగరిక చర్య అన్నారు. చెంబు శవయాత్ర ఎన్ఆర్టీ సెంటర్, చౌత్రా సెంటర్, విజయా బ్యాంకు నుంచి సర్వీసు రోడ్డు మీదుగా ఎస్బిఐ పక్కన జన్మభూమి-మాఊరు సభల ప్రాంగణం వద్దకు చేరుకుంది. అక్కడ ప్రజలకు అవగాహన కల్పించిన అనంతరం చెంబు శవపేటికను దగ్ధం చేశారు. డీఈ శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు రామచంద్రరావు, రమణారావు, మేస్త్రీలు పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

చిలకలూరిపేట, జనవరి 6 : చిలకలూరిపేట ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ కొత్త కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూదా రమేష్‌బాబు అధ్యక్షతన పండరీపురంలోని బ్రిలియంట్ కిడ్స్ స్కూలులో సమావేశం జరిగింది. నూతన అధ్యక్షుడిగా ఎం.శ్రీనివాసరావు(బ్రిలియంట్ కిడ్స్), ఉపాధ్యక్షుడిగా చేబ్రోలు మస్తాన్‌రావు(మోడరన్), కార్యదర్శిగా ఎన్.స్వామి(వికాస్), సంయుక్త కార్యదర్శిగా జి.వెంకటేశ్వరరావు(జివిఆర్ స్కూలు), కోశాధికారిగా ఎం.శ్రీనివాసరావు(విజేత స్కూలు)లు ఎన్నికయ్యారు. సమావేశంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఈదర గిరీష్‌బాబు పాల్గొన్నారు.

ఉపయోగం లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

• పేరుకే 24 గంటలు... • సిబ్బంది లేమితో నామమాత్రంగా వైద్యసేవలు



తాళం వేసిన ఆయుష్ డాక్టర్ గది

నాదెండ్ల, జనవరి 6 : మండల కేంద్రమైన నాదెండ్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నామమాత్రంగానే వైద్యసేవలు అందుతున్నాయి. పేరుకు ఆరోగ్య కేంద్రం 24 గంటల సేవా కేంద్రం అని ఆరోగ్య శాఖ లెక్కలలో ఉన్నప్పటికీ పగలు వేళ తప్పితే రాత్రి సమయంలో సేవలు నామమాత్రంగానే ఉంటున్నాయి. ప్రధానంగా సిబ్బంది లేమి వైద్యసేవలకు ఇబ్బందిగా మారింది. ఇటీవల రూ.కోటి 14 లక్షల వ్యయంతో అధునాతన వసతులతో ఆరోగ్య కేంద్రానికి కొత్త భవనాన్ని నిర్మించారు. ఆరోగ్యకేంద్రంలో ఇద్దరు వైద్యులు సేవలు అందించాల్సి ఉంది. అయితే సుమారు నాలుగేళ్లుగా ఒక వైద్యుడు మాత్రమే సేవలు అందిస్తున్నారు. ఇక్కడ పనిచేసే రెండో వైద్యుడు పీజీ చదివేందుకు సీటు రావడంతో ఇక్కడి నుంచి రిలీవ్ అయ్యారు. ప్రతి రోజూ సుమారు 100 మందికి పైగా రోగులు ఆరోగ్యకేంద్రానికి వస్తుంటారు. రాత్రివేళ ఎవరైనా కాన్పులకు వచ్చినా, కుక్క, పాముకాటుకు గురై రోగులు వచ్చినా సమాచారం ఇస్తే తప్ప ఇక్కడ సిబ్బంది అందుబాటులో ఉండటం లేదు. ఇందుకు ప్రధాన కారణం ఆరోగ్య కేంద్రం భవనానికి కనీసం వాచ్‌మన్ కూడా లేకపోవడమే. దీనితో రాత్రి వేళ పనిచేసే సిబ్బందికి భద్రత లేకుండా పోయింది. రెండు రోజుల క్రితం ఒక పెద్దపాము ఆసుపత్రిలోకి రాగా దానిని వెంటనే చంపివేశారు. ఆయుర్వేదిక్ వైద్యానికి సంబంధించి వైద్యుని పోస్టు ఖాళీగా ఉంది. ఉన్న కాంపౌండర్‌కు కూడా 22 నెలలుగా జీతం అందలేదు. కొద్దిరోజుల క్రితమే ఆరునెలలకు సంబంధించి జీతాన్ని ఇచ్చారు. మరో వైద్యుడుని కూడా ఏర్పాటు చేసి రాత్రివేళ సేవలు అందిస్తే చుట్టుప్రక్కల ఏడు గ్రామాల ప్రజలకు ఉపయోగం కలుగుతుంది. రాత్రి వేళ సేవలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు పట్టణాలలోని ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు.



నాదెండ్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనం

మహిళా వైద్యురాలిని నియమించాలి



ప్రస్తుతం నెలకు ఐదునుంచి ఆరు కాన్పులు కన్నా ఎక్కువ జరగడంలేదు. మహిళా వైద్యురాలిని నియమిస్తే ఆరోగ్యకేంద్రంలో ఎక్కువ కాన్పులు జరుగుతాయి. అంతే కాకుండా నిపుణులైన వైద్యులను నియమిస్తే పేదలకు న్యాయం జరుగుతుంది. వారు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించరు. ఇద్దరు వైద్యులు ఉంటే 24 గంటల సేవలు అనే మాటకు సార్థకత చేకూరుతుంది. ఈ విషయమై ఉన్నతాధికారులు పరిశీలించాలి.

- యనమదల సూర్యనారాయణ, ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్.

ఆదర్శగ్రామంగా గోవిందపురం : ప్రత్తిపాటి



టీడీపీలో చేరిన వడ్డాల పూర్ణకుమార్‌తో మంత్రి పుల్లారావు

చిలకలూరిపేట, జనవరి 6 : గోవిందపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగం గా శనివారం గోవిందపురం వచ్చిన మంత్రికి పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ గ్రామంలో నిర్మిస్తున్న భీమేశ్వరస్వామి దేవాలయానికి సీజీఎఫ్ నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన శ్మశానవాటికలకు స్థలాన్ని కేటాయిస్తామని చెప్పారు. అనంతరం మంత్రి ప్రత్తిపాటి గర్భిణులకు సామూహిక సీమంతాలు, రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన వడ్డాల పూర్ణకుమార్ మంత్రి సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫిలిప్, ఆర్డీవో గంధం రవీందర్, ఎంపీపీ యలగాల సాంబయ్య, జడ్పీటీసీ సుజ్ఞానమ్మ, సర్పంచి కాశిలక్ష్మి, పార్టీ నాయకులు తేళ్ల సుబ్బారావు, జవ్వాజి మదన్, అంబటి సోంబాబు, గుత్తా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎండుగుంపాలెం, బుక్కాపురంలో...

నాదెండ్ల, జనవరి 6 : మండలంలోని ఎండుగుంపాలెం, బుక్కాపురం గ్రామాలలో జన్మభూమి-మాఊరు శనివారం గ్రామసభలు జరిగాయి. ఎండుగుంపాలెం సభలో పాల్గొన్న జన్మభూమి ప్రత్యేక అధికారిణి హేమమునివెంకటప్ప మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్మభూమి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా బుక్కాపురం గ్రామంలో జరిగిన గ్రామసభలో తహశీల్దార్ శిరీష పాల్గొన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేయడంతోపాటు పింఛను మంజూరు పత్రాలు, రేషన్‌కార్డులను అందించారు. కార్యక్రమాలలో ఎంపీడీవో కాశియ్య, సర్పంచులు మదార్, శ్రీనివాసరావు, ఎంపీటీసీ కుముద్వతి, ఉపసర్పంచి కృష్ణ, వైద్యులు గోపినాయక్, సోమ్లానాయక్, ఏఈలు అనిల్, శ్రీనివాసరావు, స్వామి, ఏవో సునీల్‌కుమార్, ప్రియదర్శిని, పుష్పరాజ్, పార్టీ నాయకులు రమేష్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల నుంచి వినతిపత్రం స్వీకరిస్తున్న హేమముని వెంకటప్ప

19, 20 వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చిలకలూరిపేట టౌన్, జనవరి 6 : పట్టణంలోని 19, 20 వార్డులలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 19వ వార్డులో రూ.14లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, 20వ వార్డులో రూ.9లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్‌ల శంకుస్థాపనలు చేశారు. కమిషనర్ నామా కనకారావు, డీఈ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్‌లు తిరుమలరావు, ఆరిఫా, టీడీపీ నాయకులు కూనల చంద్ర, పోతురాజు, బాబావలి, కరిముల్లా పాల్గొన్నారు.

భూములను స్వాధీనం చేసుకున్న బున్నినగర్ వాసులు



పట్టాలు ఇచ్చిన భూముల్లోని చెట్లను నరికివేస్తున్న లెప్రసీ కాలనీ వాసులు

సంగంగోపాలపురం(యడ్లపాడు), జనవరి 6 : మండలంలోని చెంఘీజ్‌ఖాన్‌పేట పంచాయతీ పరిధిలోని బున్నినగర్ కాలనీలో నివసించే కుష్టువ్యాధిగ్రస్తుల కుటుంబాలు ఆగ్రహించాయి. తొమ్మిదేళ్ళ క్రితం 46 కుష్టువ్యాధిగ్రస్తుల కుటుంబాలకు 23 ఎకరాల సాగు భూములను పంపిణీ చేశారు. ఆయా కుటుంబాలకు పట్టాలతోపాటు పట్టాదారు పాసుపుస్తకాలను కూడా అధికారులు అందజేశారు. అయితే ప్రభుత్వ అధికారులు ఆయా కుటుంబాలకు కేటాయించిన భూమిని వారికి స్వాధీన పరచలేకపోయారు. భూములు కేటాయించినప్పటి నుంచి భూములు స్వాధీనం చేయాలని ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నారు. పలు విజ్ఞాపనలు చేసుకున్నారు. అయితే ఆయా భూములు తమవంటూ కొందరు బడాబాబులు కోర్టును ఆశ్రయించడంతో అధికారులు సదరు భూములను లబ్ధిదారులకు స్వాధీన పరచలేకపోయారు. జీవనోపాధికోసం ప్రభుత్వం ఇచ్చిన భూములు ఏళ్ళు గడుస్తున్నా స్వాధీనంలోకి రాకపోవడంతో వారే స్వయంగా రంగంలోకి దిగారు. శనివారం తమకు పట్టాలు ఇచ్చిన భూములలోకి కలసికట్టుగా ప్రవేశించి అందులోని జామాయిల్‌చెట్లను కొంత మేర తొలగించారు. ఆర్థికంగా, శారీరకంగా తాము ఆశక్తులమని అయినప్పటికి తమ గోడు పట్టించుకోకపోవడంతో తామే ఈ సాహసానికి పూనుకున్నట్లు వారు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

పాఠశాలల్లో డిజిటల్ తరగతులు



డిజిటల్ క్లాస్‌ను తిలకిస్తున్న మంత్రి ప్రత్తిపాటి

కారుచోల(యడ్లపాడు), జనవరి 6 : పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్రంలోని 5వేల ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం డిజిటల్ తరగతులు ప్రారంభించినట్లు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని కారుచోల హై స్కూల్‌లో ఎన్ఆర్ఐ జన్మభూమి కో-ఆర్డినేటర్ ఆలోకం శ్రీరామ్ సహకారంతో ఏర్పాటుచేసిన డిజిటల్ క్లాస్‌రూంను మంత్రి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

యడ్లపాడు మండలం

తహసీల్దార్	9849904026
ఎంపీడీవో	9849903371
మండల వ్యవసాయాధికారి	8886614172
మండల విద్యాధికారి	9440240602
యడ్లపాడు ఎస్ఐ	9440796256
పోలీస్‌స్టేషన్	08647-276633
ఎలక్ట్రికల్ ఏఈ	9440817542
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9966510314
పీహెచ్‌సీ డాక్టర్ -1	9440465388

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా-రూ.10, వంకాయ-రూ.28, బెండకాయలు-రూ.30, పచ్చిమిర్చి-రూ.24, కాకరకాయలు-రూ.30, బీరకాయలు- రూ.30, దొండకాయలు-రూ.26, గోరుచిక్కుళ్ల -రూ.24, చిక్కుళ్లు-రూ.40, దోసకాయలు -రూ.20, పొట్లకాయ- రూ.24, సొరకాయ -1రూ.10, మునగకాయ-1రూ.10, అరటి- 1 రూ.10, బంగాళదుంప-రూ.18, క్యారెట్- రూ.50, క్యాబేజి-రూ.20, క్యాలీఫ్లవర్- రూ.20, బీట్‌రూట్-రూ.40, ముల్లంగి-రూ.40, చేమదుంప-రూ.40, ఉల్లిపాయలు- రూ.45

సినిమా గైడ్

కృష్ణమహల్	టెన్
విజయభాస్కర్	ఒక్క క్షణం
కేఆర్ మినీ	ఇన్‌సిడియోస్ ది లాస్ట్ కీ
భాస్కర్	ఎంసీఏ
మంగాడీలక్స్	అడ్వెంచర్
శ్రీనివాసా	జవాన్
విజయలక్ష్మి	ఆక్సిజన్
విశ్వనాథ్	నెక్స్ట్‌నువ్వే
రామకృష్ణ	మాతంగి
కళామందిర్	హలో
వెంకటేశ్వర	అదిరింది
సిటి సెంటర్‌స్క్రీన్-1	జూమాంజి 3డి తెలుగు
సిటి సెంటర్‌స్క్రీన్-2	2 కంట్రీస్

యడ్లపాడులో..

జయలక్ష్మి మూవీల్యాండ్	ఒక్కక్షణం

నరసరావుపేట

40 మంది ఎన్ఈసీ విద్యార్థులకు ఉద్యోగాలు

నరసరావుపేట రూరల్, జనవరి 6: నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 40 మంది విద్యార్థులు హిందూజా గ్లోబల్ సొల్యూషన్స్ కంపెనీ ఉద్యోగాలకు ఎంపికయ్యారని డీన్ డాక్టర్ పీ లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీటెక్, ఎంబీఏ విద్యార్థులకు రాత పరీక్ష, బృంద చర్చ, ఇంటర్వ్యూలు నిర్వహించి కస్టమర్ సపోర్టు రిప్రజెంటేటివ్ ఉద్యోగాలకు ఎంపిక చేశారన్నారు.

ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

సంక్షిప్త వార్తలు

వాగ్దేవి విద్యార్థికి తైక్వాండోలో స్వర్ణ పతకం

నరసరావుపేట లీగల్, జనవరి 6: స్థానిక వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థి సీహెచ్ ప్రసన్న మణికుమార్ తైక్వాండో పోటీల్లో స్వర్ణ పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సురేష్ బాబు శనివారం తెలిపారు. ఈ నెల 5న చిలకలూరిపేటలోని సీఆర్ కళాశాలలో జరిగిన ఈ పోటీలలో వివిధ విభాగాలకు చెందిన 50 మంది పాల్గొన్నారని, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ అంతర్ కళాశాలల స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రసన్న మణికుమార్ 63 కేజీల విభాగంలో స్వర్ణ పతకం సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థిని కళాశాల నిర్వాహకులు కే రామకోటేశ్వరరావు, ఆర్ శ్రీనివాసరావు, కే రాజేంద్ర ప్రసాదు, మద్దుల కోటేశ్వరరావు, ఓ నాగేశ్వరరావు, పీ కృష్ణారావు, ఇస్కెపల్లి కృష్ణ కిషోర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

నేడు పాల్‌పీ హ్యారీస్ విగ్రహావిష్కరణ

నరసరావుపేట కల్చరల్, జనవరి 6: రోటరీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు పాల్‌పీ హ్యారీస్ విగ్రహాన్ని ఆదివారం వినుకొండ రోడ్డులోని రోటరీ క్లబ్‌లో ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి హాజరవుతున్నట్టు రోటరీ క్లబ్ కార్యవర్గ సభ్యులు తెలిపారు.

గుండ్లపల్లి, నకరికల్లులో చంద్రన్న బీమా అందజేత

నకరికల్లు, జనవరి 6: నకరికల్లులో, గుండ్లపల్లిలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, చంద్రన్న బీమాను శనివారం అందజేశారు. నకరికల్లులో శీలం వరలక్ష్మి భర్త నారాయణకు రూ.5 వేలు బీమామిత్ర కే సుజాత అందజేశారు. ఈ పంపిణీలో తిరుమలశెట్టి వెంకట్రావు, ఇర్లా శ్రీహరి, బత్తిన గంగయ్యలు పాల్గొన్నారు. గుండ్లపల్లిలో షేక్ బాషా నామినీ మాబుసుభానికి రూ.5 వేల పంపిణీలో కే వలి, హుస్సేన్, చిన్నసైదాలు పాల్గొన్నారు.

రూపెనగుంట్లలో జూదరుల అరెస్టు

నకరికల్లు, జనవరి 6: రూపెనగుంట్ల గ్రామంలో పేకాటాడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు నకరికల్లు ఎస్ఐ జీ అనిల్ కుమార్ శనివారం తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.3300లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు.

ఆర్‌యూబీ అప్రోచ్ రోడ్ల మట్టి అక్రమ తరలింపు

● చోద్యం చూస్తున్న పబ్లిక్ హెల్త్ శాఖ
● రూ. లక్షల విలువైన మట్టి మాయం


అక్రమంగా తరలించిన మట్టి

నరసరావుపేట, జనవరి 6: ప్రకాష్ నగర్ గేటు వద్ద రైల్వే భూగర్భ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. ఈ బ్రిడ్జికి మునిసిపాలిటీ ఆధ్వర్యంలో పబ్లిక్ హెల్త్ శాఖ అప్రోచ్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టింది. రూ.3.50 కోట్ల వ్యయంతో ఈ పనులు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా గాంధీ పార్కు వైపు అప్రోచ్ రోడ్డు నిర్మాణం కోసం మట్టి తవ్వకాలు చేపట్టారు. ఈ మట్టిని అక్రమంగా తరలించుకుపోతున్నారు. అప్రోచ్ నిర్మాణంలో భాగంగా వచ్చే గ్రావెల్‌ను మునిసిపాలిటీ, ప్రభుత్వ స్థలాల అభివృద్ధి కోసం వినియోగించాల్సి ఉంది. ఈ విధంగా టెండర్‌లో పేర్కొన్నారు. రఘు హ్యాం పైపు సంస్థ ఈ పనులను నిర్వహిస్తున్నది. మట్టి తవ్వకాల సందర్భంగా అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా మట్టిని విక్రయించుకొని సొమ్ము చేసుకుంటున్నాడు. ఒక్కొక్క లారీ గ్రావెల్ ఖరీదు రూ.4 వేల వరకు ఉంది. అధిక సంఖ్యలోనే లారీల ద్వారా మట్టిని మండలంలోని ఇక్కుర్రు గ్రామ ప్రాంతానికి తరలించారు. ఆంధ్రజ్యోతి నిఘాలో ఈ అక్రమాలు బట్టబయలయ్యాయి. ఇప్పటికే లక్షలాది రూపాయలు విలువైన గ్రావెల్‌ను కాంట్రాక్టర్ అమ్ముకోవటం గమనార్హం.

పబ్లిక్ హెల్త్ శాఖ అప్రోచ్ రోడ్డు సందర్భంగా వచ్చిన గ్రావెల్‌ను డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంకు తరలిస్తున్నట్టు తెలిపింది. ఈ మేరకు శనివారం ఉదయం 10 గంటలకు స్టేడియంలో గ్రావెల్ నిల్వల పై పరిశీలన చేయగా 20కి మించి లారీల మట్టి ఇక్కడికి తరలించలేదు. శుక్రవారం సాయంత్రం నుంచి మట్టి తవ్వకాలు ఆర్‌యూబీ వద్ద ప్రారంభమయ్యాయి. స్టేడియంకు తరలించకుండా పెద్ద ఎత్తున మట్టిని కాంట్రాక్టర్ విక్రయించి సొమ్ము చేసుకున్నట్టు సమాచారం.


ఆర్‌యూబీ అప్రోచ్ రోడ్డు నిర్మాణం కోసం చేస్తున్న మట్టి తవ్వకాలు

పురపాలక సంఘం ఇంజనీరింగ్ విభాగాన్ని మట్టి తవ్వకాలపై వివరణ కోరగా బ్రహ్మానందరెడ్డి మునిసిపల్ పార్కుకు మట్టి తరలించాలని నిర్ణయించామని, ఐతే పబ్లిక్ హెల్త్ శాఖ పనులు నిర్వహిస్తుండటంతో సదరు అధికారులే మట్టి తరలింపుపై చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపింది.

పబ్లిక్ హెల్త్ ఈఈ కే నాగమల్లేశ్వరరావును వివరణ కోరగా స్టేడియంకు గ్రావెల్‌ను తరలిస్తున్నామని చెప్పారు. ఉదయం 11 గంటలకు మట్టి తరలింపుపై పబ్లిక్ హెల్త్ శాఖ దృష్టి సారించింది. సంబంధిత శాఖ ఉద్యోగులను ఆర్‌యూబీ వద్ద, స్టేడియంలో ఇరువురిని ఏర్పాటు చేసింది. మొత్తం మీద వివరణ కోరటంతో సదరు శాఖ అప్రమత్తమైంది. పెద్ద ఎత్తున అక్రమంగా తరలించుకుపోయిన మట్టి విషయంలో సదరు కాంట్రాక్టర్‌పై పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులు చర్యలు విషయంలో ఏ విధంగా స్పందిస్తారో చూడాలి. లక్షలాది రూపాయాల విలువైన మట్టిని తిరిగి స్వాధీనం చేసుకొనేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది.

జన్మభూమిలో ప్రజా సమస్యల పరిష్కారం

శాసన మండలి విప్ ఎంఏ షరీఫ్


చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న శాసన మండలి విప్ షరీఫ్, ఛైర్మన్ సుబ్బరాయ గుప్తా

నరసరావుపేట, జనవరి 6: జన్మభూమి, మా ఊరు సభల ద్వారా ప్రజా సమస్యలను వెనువెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని శాసన మండలి విప్ షరీఫ్ తెలిపారు. పట్టణంలోని 22, 23, 24 వార్డుల్లో పావులూరి సుబ్బారావు స్కూల్ ప్రాంగణంలో జరిగిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యలు తీర్చటంతో పాటు వారి విన్నపాలను స్వీకరించటం జరుగుతుందని చెప్పారు. ఆర్థికభారం లేని సమస్యలను వెనువెంటనే పరిష్కరించనున్నుట్లు చెప్పారు. ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కోరారు. రూ.300 కోట్లతో పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. సభలో కమిషనర్ ఏ భానుప్రతాప్, అంజుమన్ కమిటీ ఛైర్మన్ మన్నాన్ షరీఫ్, కౌన్సిలర్ రావిళ్ల విజయలక్ష్మి, మునిసిపల్ ఇంజనీరు గడిపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గర్భిణుల సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. 20, 21 వార్డులలో జరిగిన జన్మభూమి సభలో ఆయా వార్డుల కౌన్సిలర్లు డీ శ్రీదేవి, షేక్ నాగూర్‌బీ తదితరులు పాల్గొన్నారు.

యలమందలో...

నరసరావుపేట రూరల్, జనవరి 6: శనివారం మండలంలోని యలమంద గ్రామంలో జన్మభూమి, మా ఊరు కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శాసన మండలి విప్ షరీఫ్ మట్లాడుతూ మహిళా గ్రూపులకు ఒక్కొక్క స్వయం సహాయ బృందానికి రూ.లక్ష రుణమాఫీ చేశారన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి ఉండటానికి ఇళ్ళు ఉండేలా ప్రణాలికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి స్థలం ఉన్న వారికి గృహాన్ని ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. గ్రామంలో 403 పింఛన్‌లు అందజేస్తున్నామని, ప్రతి నెల రూ 6.70 లక్షలు నగదు పంపిణీ చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ బొడ్డపాటి పేరయ్య, మాజీ ఛైర్మన్ కడియాల రమేష్ బాబు, ఎంపీటీసీ అంబటి చిన రామయ్య, షేక్ మన్నాన్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి కోయా భార్గవ్ శ్యామ్, ఎంపీడీవో జీ శివ ప్రసాదు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రొంపిచర్ల మండలంలో...

రొంపిచర్ల, జనవరి 6: మండలంలోని సంతగుడిపాడులో జరిగిన కార్యక్రమంలో శాసన మండలి విప్ షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాల వారికి కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి రాయితీలపై బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా దేశంలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో చంద్రబాబు నిలిపారన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు. జడ్పీ, కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాధ్యూబాబు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కుంకలగుంటలో...

నకరికల్లు, జనవరి6: అర్హులందరికీ రేషన్ కార్డులందిస్తామని తహసీల్దార్ ఎంఎల్ సంజీవకుమారి తెలిపారు. మండలంలోని కుంకలగుంటలో శనివారం జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. గ్రామసభలో ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. జడ్పీ స్కూల్‌లోని ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫెన్సింగ్ లేక ప్రమాదకరంగా ఉందని, దానిని వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని విద్యార్థులు ప్రత్యేకాధికారి చావా ఆషా రాణికి వినతిపత్రం అందజేశారు. ఆషా రాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని ఈవోపీఆర్డీ విజయ్‌కుమార్ చదివి వినిపించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	జవాన్
విజేత	ఎంసీఏ
చిత్రాలయ	2 కంట్రీస్
శారదాంబ	ఒక్క క్షణం
రవికళామందిర్	హలో
లక్ష్మీనరసింహ	అమేజాన్ అడ్వెంచర్

నరసరావుపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:10, బెండ:30, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:25, బీర:40, పచ్చిమిర్చి:30, క్యారెట్:50, బంగాళదుంప:25, దోస:25, దొండ:30, క్యాబేజి:30, కాకర:40, బీట్‌రూట్:50, పెద్ద చిక్కుళ్లు:40, క్యాలీఫ్లవర్:20, కీరదోస:20, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.10

జాతీయ స్థాయి పోటీలకు ఎంబీఎస్ విద్యార్థి



ఎంపికైన విజయ సాయితో పీఈటీ సురేష్ కుమార్

నరసరావుపేట టౌన్, జనవరి 6: మునిసిపల్ బాలుర పాఠశాలకు చెందిన పీ విజయ సాయి అండర్ - 14 జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికయ్యాడని వ్యాయామ ఉపాధ్యాయుడు సురేష్ కుమార్ శనివారం తెలిపారు. ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు కర్నూలులో జరిగే శిక్షణా శిబిరంలో పాల్గొంటాడన్నారు. 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కర్నూలులో జరిగే ఆల్ ఇండియాపోటీలలో పీ విజయ సాయి పాల్గొంటాడన్నారు. ఎంపికైన విద్యార్థిని హెచ్‌ఎంటీ రవికాంత్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

రేషన్ కార్డుల పంపిణీ



రొంపిచర్ల, జనవరి 6: మండలంలోని రామిరెడ్డిపాలెం గ్రామంలో జరిగిన జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ బ్రహ్మయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు ఎం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ కే కోటిరెడ్డి, తహసీల్దార్ కోమటినేని నాసరయ్య, ఏవో ఎన్ సరళ, ఆర్ శ్రీహరి, ఎం శేషగిరిరావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు టౌన్‌హాల్‌లో చాగంటి ప్రవచనం

నరసరావుపేట కల్చరల్, జనవరి 6: స్థానిక భువనచంద్ర టౌన్ హాల్‌లో నెల వారీ సాంస్కృతిక నాటక కళా విభావరిలో భాగంగా ఆదివారం సాయంత్రం ప్రవచన చక్రవర్తి చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన చిరంజీవి ఆలపాటి ప్రజ్ఞ ఆనంద తాండవం నృత్య ప్రదర్శన నిర్వహించనున్నారు.



క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో కండ్లగుంట జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు, పీడీ పద్మావతి, ఉపాధ్యాయులు

క్రీడల్లో కండ్లగుంట విద్యార్థుల ప్రతిభ

నకరికల్లు, జనవరి 5: కండ్లగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు క్రీడా పోటీల్లో ప్రతిభ చాటారని ఫిజికల్ డైరక్టర్ ఉన్నం పద్మావతి శనివారం తెలిపారు. జిల్లా అథెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో ఈ నెల ఐదో తేదీ శుక్రవారం నిర్వహించిన పోటీల్లో దిద్దుకూరి సుహాసిని అండర్-10 విభాగంలో, 80 మీటర్ల పరుగు పందెంలో జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. అండర్-12 విభాగంలో నల్లగట్ల సౌమ్య లాంగ్‌జంప్‌లో జిల్లాలో ప్రథమ స్థానం సాధించినట్లు ఆమె తెలిపారు. పోటీల్లో గెలుపొందిన బాలికలను, ఫిజికల్ డైరక్టర్ ఉన్నం పద్మావతిని, ప్రధానోపాధ్యాయుడు కట్టా కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, గ్రామసర్పంచ్ పమిడి రామయ్య, ఎంపీటీసీ సభ్యుడు పి బ్రహ్మయ్య, గ్రామపెద్ద కే అబ్బయ్య, బి రాములు తదితరులు అభినందించారు.

తహసీల్దార్, ఆర్డీవోల అధికార దుర్వినియోగం

ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట టౌన్, జనవరి 6: తహసీల్దార్, ఆర్డీవో తమ అధికారాలను దుర్వినియోగం చేశారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారులకు ఎవరైనా ఫోన్ చేయవచ్చని, సిఫార్సు చేసినంత మాత్రాన బాధ్యతలను మరచిపోకూడదన్నారు. తహసీల్దార్ గతంలో రావిపాడుకు సంబంధించి లీగల్ హైర్ సర్టిఫికెట్‌ను ఒకరికి బదులు మరొకరికి ఇచ్చారని, విషయం బయటపడిన తరువాత పోలీసులకు ఫిర్యాదు చేసి తప్పించుకుంటున్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు లంచాలు ఇవ్వనిదే పని చేయటం లేదన్నారు. నరసరావుపేట నియోజకవర్గం అక్రమాలకు అడ్డాగా మారిందని, నకిలీ మందులు, కల్తీ నూనె, క్రికెట్ బెట్టింగ్, కల్తీ పాలు, పేకాట స్థావరాలు తదితర అంశాలతో ప్రతిష్ఠ మసక బారిందన్నారు. కిడ్నీ ర్యాకెట్ వ్యవహారంలో స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుకు చిత్తశుద్ధి ఉంటే తహసీల్దార్, ఆర్డీవోలను సస్పెండ్ చేసి విచారణకు ఆదేశించాలన్నారు.

ఎస్టీ, పేద కులానికి చెందిన వారిని మోసం చేయటం సరికాదని, స్పష్టమైన విచారణ ఉండాలని, ఈ మేరకు కలెక్టర్‌ను కలసి నిందితులను శిక్షించాలని కోరతామని చెప్పారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలన్నారు.

రసవత్తరంగా కబడ్డీ పోటీలు



పోటీలలో తలపడుతున్న క్రీడాకారులు

నరసరావుపేట రూరల్, జనవరి 6: మండలంలోని శంకర భారతీపురం జడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో శనివారం మండల స్థాయి కబడ్డీ పోటీలు జరిగాయి. పోటీలకు ముఖ్య అతిధులగా ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకర రావు, మార్కెట్ యార్డు చైర్మన్ బొడ్డపాటి పేరయ్య హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు టాస్ వేసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. బాలికల్లో నాలుగు జట్లు తలపడగా కాకాని బాలికల జట్టుకు మొదటి బహుమతి, కోటప్పకొండ జట్టుకు ద్వితీయ బహుమతి లభించాయి. కాగా బాలురలో 12 జట్లు పోటీలలో తలపడ్డాయి. సెమీ ఫైనల్స్‌కు కోటప్పకొండ, పాలపాడు, లింగంగుంట్ల, ఇక్కుర్తి జట్లు చేరుకున్నాయి. సెమీ ఫైనల్స్ ఆదివారం జరుగుతాయని హెచ్‌ఎం వరప్రసాదు తెలిపారు. ఈ పోటీలలో లింగంగుంట్ల జన్మభూమి కమిటీ చైర్మన్ గంగుల పెద్దిరెడ్డి, పాఠశాల పీడీ ఝాన్సీ, బాజీ, సైదయ్య, పీ చిన రామయ్య, పిలిప్ రాజు, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నకరికల్లులో...



నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తలపడుతున్న బాలికలు

నకరికల్లు, జనవరి6: స్థానిక వంగా వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాలికల కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగాయి. జన్మభూమి మావూరు కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం, శారీరక శ్రమ ద్వారా శారీరక, మానసిక వికాసం పెంపొందించడానికి క్రీడలను నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు కే రంగాదేవి, ఫిజికల్ డైరక్టర్ చింతా పుల్లయ్యలు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించే పోటీలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నట్లు పుల్లయ్య వివరించారు.

లారీని ఢీకొన్న కారు: ఇద్దరికి గాయాలు

నరసరావుపేట లీగల్, జనవరి 6: పట్టణంలోని మల్లమ్మ సెంటర్ ఫ్లై ఓవర్ సమీపంలో శనివారం ముందు వెళ్తున్న లారీని ఓ కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది. కారులో ప్రయాణిస్తున్న అన్నదమ్ములైన మాచవరం మండలం మోర్జంపాడుకు చెందిన గడిపూడి శ్రీకాంత్, గడిపూడి రమేష్‌లకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

'తిరుమల'లలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం

నరసరావుపేట లీగల్, జనవరి 6: స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో వ్యవస్థాపన, నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవీ నారాయణ శనివారం తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుడు వికాస్‌సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని ఈ ప్రాంతంలోని అన్ని కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ళాశాల నిర్వహకులు బి బ్రహ్మానాయుడు, ఆర్ సత్యనారాయణ, బీ ప్రవీణ్ కుమార్, జీ గురునాథం, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక సిబ్బంది, పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

త్రైక్వాండో పోటీలకు 'ఏఎం రెడ్డి' విద్యార్థిని ఎంపిక

నరసరావుపేట లీగల్, జనవరి 6: రాష్ట్ర స్థాయి త్రైక్వాండో పోటీలకు మండలంలోని పెట్లూరివారిపాలెంలో గల ఏఎం రెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థి పీఎస్ సంయుక్త రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ ఏ సుధాకర్ శనివారం తెలిపారు. సంయుక్త రాష్ట్ర స్థాయి పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం తరుపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థిని కళాశాల నిర్వహకులు అట్లూరి శాంతి, ప్రిన్సిపల్ సుధాకర్ బాబు, చంద్రశేఖర రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

సెయింట్ మేరీస్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

నరసరావుపేట లీగల్, జనవరి 6: విజయవాడలోని అసోసియేషన్ ఫర్ ఇంప్రూమెంట్ ఆఫ్ మ్యాథ్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు కందిమళ్ళ లీలా నాగశ్రీ, షేక్ మున్నాలు రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించినట్టు పాఠశాల హెచ్‌ఎం శిఖినం సుభాష్ చంద్రబోసు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దౌపాటి జోజయ్య మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ర్యాంకులు తమ పాఠశాలకు రావటం గర్వంగా ఉందన్నారు. ఇది చాలా సంతోషదాయకమైన విషయం అన్నారు.

సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో అధ్యాపకులు వీ రమేష్, చాగంటి కోటిరెడ్డి, నాగోతు థామస్, బీ వెంకటేశ్వర్లు, పూదోట మేరీ పుష్పా, నారాయణీ, జయ, కిషోర్, రవీంద్రబాబు, షేక్ జిలానీ, శివ జ్యోతి తదితర సిబ్బంది సదరు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థులకు ప్రిన్సిపాల్ దౌపాటి జోజయ్య నగదు బహుమతి, ప్రశంసాపత్రం, గోల్డ్ మెడల్ బహూకరించారు.

పెదకూరపాడు

నియోజకవర్గం

• పెదకూరపాడు • అచ్చంపేట • క్రోసూరు

సెయింట్ మేరీస్‌లో ప్రేరణ తరగతులు

అచ్చంపేట, జనవరి 6: స్థానిక సెయింట్ మేరీస్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో విద్యార్థులకు శనివారం ప్రేరణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు జీవితంలో మెళకువలు గురించి వివరించారు. విద్యార్థులకు చదువుకొనే విధానంపై సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వి అన్నమ్మ, డైరెక్టర్ వి అవినాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాస్

సంక్షిప్త వార్తలు

వాసవి క్లబ్ అధ్యక్షుడిగా ఏలూరి


ఏలూరి శ్రీనివాసరావు

అచ్చంపేట, జనవరి 6: వాసవి క్లబ్ మండల అధ్యక్షుడిగా ఏలూరి శ్రీనివాసరావు (వాసు) ఎన్నికైనట్లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. కార్యదర్శిగా మద్ది రేవతి, రమణ మూర్తి, ట్రెజరర్‌గా బూర్లే నరసింహారావు, రీజనల్ చైర్‌పర్సన్‌గా సూరె వెంకట కోటిలింగం, రీజియన్ కార్యదర్శిగా జల్లూరి పవన్‌కుమార్, జోన్ చైర్‌పర్సన్‌గా అడ్డగిరి వెంకటసాంబపార్థసారధి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

మోడల్ స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడిగా బంకా కుమార్


బంకా కుమార్

క్రోసూరు, జనవరి 6: క్రోసూరులోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడిగా దొడ్లేరు గ్రామానికి చెందిన బంకా కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ఉయ్యందన గ్రామానికి చెందిన ముంపు రవికుమార్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ఝాన్సీవాణి, వైస్ ప్రిన్సిపాల్ ప్రభుదాసు ఆధ్వర్యం వహించారు. కమిటీ సభ్యులుగా కస్తల ప్రభాకర్, నిండుజర్ల రామారావు, శకుంతల, గుడిసె ప్రభావతి, ఉసిరికాయల రంజిత, షేక్ జానీబాషా, వెంకటరమణనాయక్ ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కు చైర్మన్‌గా ఎన్నికైన బంకా కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

అచ్చంపేట, జనవరి 6: క్రిస్టియారిటీ దాడులకు పాల్పడే వారిపై సుప్రీం కోర్టు కఠిన నిబంధనలు విధించటం హర్షించదగ్గ పరిణామమని మండల పాస్టర్ల సంఘం అధ్యక్షుడు బంకా జాన్‌వెస్లీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రిస్టియన్లను, సువార్తీకులను, పాస్టర్లపై దాడి చేసిన వారిపై నాన్‌బెయిల్‌బుల్ కేసు, అవసరమైతే 10 సంవత్సరాల జైలు శిక్ష అని తీర్పు ఇవ్వటం ప్రజాస్వామ్య దేశంలో హర్షించదగ్గ పరిణామమని అన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికే జన్మభూమి

• ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్


కొండూరు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

అచ్చంపేట, జనవరి 6: ప్రజా సమస్యల పరిష్కార వేదికే జన్మభూమి- మా ఊరు కార్యక్రమం అని పెదకూరపాడు ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శనివారం మండలంలోని కొండూరు, పెదపాలెం గ్రామాలలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. కొండూరులో జరిగిన గ్రామసభకు గ్రామసర్పంచ్ ఆలా శాయమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ నాల్గవ జన్మభూమిలో వచ్చిన సమస్యలు పరిష్కారం కాకున్నా నేటి జన్మభూమిలో పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. కొండూరు పంచాయతీ పరిధిలో 270 మందికి దీపం పథకం ద్వారా కనెక్షన్లు మంజూరు చేశామన్నారు. 599 మంది రైతులకు రుణవిముక్తి జరిగిందని, 432 డ్వాక్రా గ్రూపు సభ్యులకు రూ.24 లక్షల గ్రూపు రుణమాఫీతో పాటు పసుపు, కుంకుమ తదితర పథకాల ద్వారా రద్దయ్యాయన్నారు. గతంలో 304 మంది లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేసి శనివారం 25 రేషన్‌కార్డులు అందజేశామన్నారు. 30 మంది పింఛన్‌దారులకు పింఛన్లు అందజేశామని, గ్రామంలో 41 మంది లబ్దిదారులకు ఎన్‌టిఆర్ గృహాలు, ఆరుగురికి రూ.2 లక్షల 80 వేలు సీఎం రిలీఫ్‌ఫండ్ అందజేశామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, వీరి బాలికల పెళ్ళి నిమిత్తం పెళ్ళి కానుకలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముందుగా యూపీ పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి దుంకిశాల ఏసోబు సభలో చదివిన ప్రసంగ పాఠం పలువురిని ఆకట్టుకుంది. సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నా సాంబశివారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మురళీ, ఎంపీపీ గుడేటి మార్తమ్మ, జడ్పీటీసీ నల్లమేకల వెంకటేశ్వర్లు, సంగం డెయిరీ మాజీ చైర్మన్ కిలారి రాజన్‌బాబు, బత్తుల శ్రీనివాసరావు, పొన్నెకంటి రామారావు, రాయిడి విశ్వేశ్వరరావు, నందిగం ఆశీర్వాదం, ఎంపీటీసీ గంగా, దొడ్డా అమరయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మ, ఎంపీడీవో, ఎంఈవో ఇతర అధికారులు పాల్గొన్నారు.

రూ.56 లక్షలతో అభివృద్ధి పనులు

కొండూరులో జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పలువురికి పింఛన్లు, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కొండూరు పంచాయతీ పరిధిలోని నిండుజర్ల గ్రామంలో రెండు సీసీ రోడ్లకు శంకుస్థాపన, కొండూరు ఎస్సీ కాలనీలో మరో రెండు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసి రైతులకు తైవాన్ స్ప్రేయర్లు అందించారు. చంద్రన్న సంక్రాంతి సరుకులు లబ్ధిదారులకు అందజేశారు. రూ.56 లక్షలతో కొండూరు పంచాయతీ పరిధిలో అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

బయ్యవరంలో...

క్రోసూరు, జనవరి 6: ప్రజా సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వంలోనే సాధ్యమౌతుందని క్రోసూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన బయ్యవరంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ప్రసంగించారు. తహసీల్దార్ దుర్గేశ్వరరావు ఆధ్వర్యంలోని అధికారుల బృందం బయ్యవరంలోను, ఎంపీడీవో అనురాధ ఆధ్వర్యంలోని


బయ్యవరంలో సభలో ప్రసంగిస్తున్న మార్కెట్ యార్డు ఛైర్మన్ నాగేశ్వరరావు

అధికారుల బృందం ఊటుకూరు గ్రామంలోను జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు గ్రామాలలోను జన్మభూమి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. వందలాది మంది ప్రజానీకం జన్మభూమి కార్యక్రమానికి హాజరై ప్రభుత్వ పథకాల గురించి అధికారులకు చెప్పిన విషయాలను విన్నారు. బయ్యవరం గ్రామసభలో నివేశన స్థలాలకు 158, రేషన్‌కార్డులకు 98, పింఛన్లకు 73 మొత్తం 329 అర్జీలు అధికారులకు అందాయి. గ్రామసభకు సర్పంచ్ జొన్నలగడ్డ రమణ అధ్యక్షత వహించగా పలువురు పార్టీ నాయకులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఊటుకూరు గ్రామసభకు సర్పంచ్ వేగుంట రాణి అధ్యక్షత వహించారు. నివేశన స్థలాలకు 109, పక్కా గృహాలు 53, రేషన్‌కార్డులు 37, పెన్షన్లు 58 మొత్తం 257 అర్జీలు అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లోను చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ, కొత్తగా మంజూరైన పెన్షన్లు, రేషన్‌కార్డుల పంపిణీని చేపట్టారు. ఊటుకూరులో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలకరించాయి. ఎంపీపీ వల్లాల సుభాషిణి, జడ్పీటీసీ చిలకా విల్సన్‌గ్లోరీ, మాజీ ఎంపీపీ అనుముల వెంకటరామిరెడ్డి, టీడీపీ నాయకులు నలజాల కోటేశ్వరరావు, పయ్యావుల శివన్నారాయణ, తోకా వెంకటరావు, దుద్దుల యోహాన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గారపాడు, హుస్సేన్‌నగరంలో...

పెదకూరపాడు, జనవరి 6: గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, మాజీ ఎంపీపీ గల్లా బాబూరావు అన్నారు. మండలంలోని గారపాడు, హుస్సేన్‌నగరం గ్రామాలలో శనివారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పాల్గొన్న జడ్పీటీసీ షేక్ మస్తాన్‌షరీఫ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించటంలో కృషి చేస్తున్నారన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్వీ శ్రీనివాసులు, ఎంపీడీవో కావూరి గీతారాణి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, టీడీపీ మండల నాయకులు వడ్లమూడి అప్పారావు, ఎంపీటీసీ కొండమీద వెంకటేశ్వరరావు, సాతులూరి కృష్ణవేణి, గోలి యలమందయ్య, మక్కెన సాగర్, గణేష్‌మాధవరావు, మద్ధిరాల గంగాధర్, నెల్లూరి మల్లికార్జున్, ఆరుమళ్ళ సుజాత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో హుస్సేన్‌నగరంలో రేషన్‌కార్డులకు 20 మంది, ఇళ్ళ స్థలాల కోసం 9 మంది, పింఛన్ల కోసం ఇద్దరు, గారపాడులో రేషన్‌కార్డుల కోసం 16 మంది, ఇళ్ళ స్థలాల కోసం 39 మంది, పెన్షన్ల కోసం ముగ్గురు దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీవో కావూరి గీతారాణి తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి పింఛన్ల మంజూరు పత్రాలను, స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు.



గడ్డ పలుగులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ శివమ్మ, రామగోపాలరావు తదితరులు

క్రోసూరులో నేడు 5కె రన్

• హాజరుకానున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి

క్రోసూరు, జనవరి 6: మండల కేంద్రం క్రోసూరులో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 5 కె రన్ ప్రారంభమవుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి సైదా, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ షేక్ ముస్తఫా తెలియజేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 5 కె రన్ ఏర్పాట్ల గురించి సమావేశం నిర్వహించారు. యర్రబాలెం గ్రామం నుంచి క్రోసూరు నాలుగురోడ్ల సెంటర్ వరకు అక్కడి నుంచి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు 5 కె రన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. క్రోసూరులోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంఘాల వారు, అధికారులు, అనధికారులు మొత్తం రెండు వేల మందితో 5 కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే కలెక్టర్ కార్యాలయం నుంచి టీషర్టులు, టోపీలు క్రోసూరుకు చేరుకున్నాయన్నారు. అన్నివర్గాల ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఏర్పాట్లను పర్యవేక్షించిన వారిలో పార్టీ నాయకులు మన్నెం శ్రీనివాసరావు, నలజాల కోటేశ్వరరావు, అనుముల వెంకటరామిరెడ్డి, దుద్దుల యోహాన్, గనుపల్లి రాజశేఖర్, షేక్ సలాంలతో పాటు పంచాయతీ కార్యదర్శి మహబూబ్ సుభాని కూడా ఉన్నారు.


5 కె రన్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న టీడీపీ నాయకులు

రేషన్ కార్డుల పంపిణీ

అచ్చంపేట, జనవరి 6 : మండలంలోని పెదపాలెం గ్రామంలో 33 మందికి నూతన రేషన్ కార్డులను తహసీల్దార్ జి.కరుణకుమార్ పంపిణీ చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. రైతు సుందరరావుకు తైవాన్‌స్ప్రేయర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ ప్రసాద్, ఎంపీటీసీ పరిమి బ్రహ్మేశ్వరి, నాయకులు బొంతు వెంకటేశ్వర్లు, నెల్లూరి వెంకటయ్య, నెల్లూరి శ్రీనివాస్, తాళ్ళూరి సుబ్బారావు, సూరె పున్నారావు, బుర్రి కిరణ్, సందెపోగు శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.


పెదపాలెంలో జరిగిన జన్మభూమి - మా ఊరు గ్రామసభలో రైతు జడా సుందరరావుకు తైవాన్ స్ప్రేయర్ పంపిణీ చేస్తున్న తహసీల్దార్ జి.కరుణకుమార్



ధనుర్మాస పూజలు

అచ్చంపేట, జనవరి 6: అచ్చంపేటలో ధనుర్మాస సందర్భంగా సీతారామస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. పూజారి గుంటూరు సురేష్ భట్టాచార్యులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అభిషేకాలు చేశారు.

సిమెంట్ రోడ్లతో గ్రామాలు కళ కళ

● మూడు గ్రామాల్లో సంపూర్ణంగా సిమెంట్ రోడ్లు ● రూ.కోట్లాది నిధులు కేటాయిస్తున్న కొమ్మాలపాటి

క్రోసూరు, జనవరి 6: క్రోసూరు మండలంలోని పలు గ్రామాలు సిమెంట్ రోడ్లతో కళకళలాడుతున్నాయి. ఇప్పటికే 88 తాళ్ళూరు, విప్పర్ల, అందుకూరు గ్రామాలలో సంపూర్ణంగా సిమెంట్ రోడ్లు నిర్మించారు. మరికొన్ని గ్రామాల్లో 70 నుంచి 80 శాతం అంతర్గత రహదారులు సిమెంట్ రోడ్లుగా మార్చారు. ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ప్రత్యేకంగా చొరవ చూపి సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నారు. ఒక్కొక్క గ్రామంలో రూ.15 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు సిమెంట్ రోడ్లకు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మంజూరు చేస్తున్నారు. ప్రతి గ్రామంలోను సిమెంట్ రోడ్ల నిర్మాణాలను ఆయనే పర్యవేక్షిస్తూ అవసరమైనచోట కొత్త నిర్మాణాలకు శంకుస్థాపనలు చేస్తున్నారు. సిమెంట్ రోడ్ల నిర్మాణాలతో పాటు సైడు కాల్వల నిర్మాణాలు, అవసరాన్ని బట్టి కల్వర్టుల నిర్మాణాలు కూడా జరుగుతున్నాయి. తమ గ్రామాలలోని అంతర్గత రహదారులు సిమెంట్ రోడ్లుగా మారటంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఊటుకూరు, అనంతవరం, దొడ్లేరు, హసానాబాద్, నాగవరం, గుడిపాడు, గరికపాడు గ్రామాలలో ఇప్పటికే సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు జరిగి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటికే మండలంలో మరుగుదొడ్ల నిర్మాణాల లక్ష్యం 98 శాతం వరకు పూర్తికాగా అంతర్గత నిర్మాణం కూడా పూర్తయితే మండలం మొత్తం స్వచ్ఛభారత్ బాటలో పయనించినట్లు అవుతుందని అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి.



క్రోసూరులో నిర్మాణమైన సిమెంట్ రోడ్డు





88 తాళ్ళూరు, విప్పర్లలో నిర్మాణమైన సిమెంట్ రోడ్లు

[redacted] వార్తలు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెదకూరపాడు, జనవరి 6: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జన్మభూమి- మా ఊరు స్టేట్ అబ్జర్వర్ గంధం చం ద్రుడు అన్నారు. మండలంలోని గారపా డులో శనివారం జరిగిన జన్మభూమి - మా ఊరు గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా, మరుగుదొడ్ల నిర్మాణాని కి చేయూతనిస్తున్నారన్నారు. డీఆర్‌డీఏ పీడీ షేక్ హబీబ్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తుందన్నారు. జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ వ రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గ్రామసర్పంచ్ గణేష్‌మాధవరావు, ఎంపీడీవో కావూరి గీతారాణి, మద్ధిరాల గంగాధర్, కొండమీది వెంకటేశ్వరరావు, తొరటి గోవిందరావు, పంచాయతీ కార్యదర్శి సాతులూరి రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మృతదేహానికి పోస్టుమార్టం

పెదకూరపాడు, జనవరి 6: గత నెల 28వ తేదీన అనుమానాస్పదంగా మృతి చెందిన సారెకుక్క వీరబాబు మృతదేహాన్ని శనివారం స్థానిక క్రైస్తవ శ్మశాన వాటిక సమాధి నుంచి వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. వీరబాబు తల్లి శాంతకుమారి ఈ నెల 2వ తేదీన తన కుమారుడ్ని చంపి పూడ్చివేసి ఉంటారని ఫిర్యాదు చేయటంతో అమరావతి సిఐ కటారు శ్రీనివాసరావు, పెదకూరపాడు ఎస్ఐ జి.నాగేశ్వరరావు, తహశీల్దార్ సిద్ధయ్య గుంటూరు ప్రభుత్వ వైద్యశాల న్యాయవైద్య విభాగధిపతి వి కృష్ణమూర్తి సమక్షంలో మృతదేహాన్ని బయటకుతీసి పోస్టుమార్టం నిర్వహించారు.

చంద్రన్న బీమా పేద కుటుంబాలకు ఆసరా

పెదకూరపాడు, జనవరి 6: ప్రధానమంత్రి చంద్రన్న బీమా పేద కుటుంబాలకు ఆసరా అని టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు అన్నారు. మండలంలోని రామాపురంలో బంకా జోజియ్య మృతి చెందటంతో భార్య పుష్పరాణికి శనివారం 5 వేల రూపాయలను ప్రధాన మంత్రి చంద్రన్న బీమా ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, డిస్ట్రీబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, గ్రామసర్పంచ్ మాదిరాజు సీతాప్రసాద్, బీమామిత్ర వేమవరపు సుమలత, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా పంపిణీ చేస్తున్న రామగోపాలరావు, బాబూరావు తదితరులు

విద్యాజ్యోతి పుస్తకాల పంపిణీ

పెదకూరపాడు, జనవరి 6: మండలంలోని గారపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్ధులకు విద్యాజ్యోతి పధకం క్రింద స్టడీ మెటీరియల్‌ను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి షేక్ మస్తాన్‌షరీఫ్, ఎంపిపి పాటిబండ్ల శివమ్మలు మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ తీసుకున్న విద్యార్ధులు బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గల్లా బాబురావు, గ్రామసర్పంచ్ వడ్లమూడి అప్పారావు, మద్ధిరాల గంగాధర్, ఎంపిటిసి కొండమీది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలను పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న చిత్రం

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

పెదకూరపాడు, జనవరి 6 : పెదకూరపాడులోని కాకతీయ కళాశాల విద్యార్థులకు స్కై స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు విశాఖపట్నం మహితా ఎస్టేట్స్ ఎండీ పొట్టి నాగమల్లేశ్వరరావు, ఎస్‌బీఐ మేనేజర్ ఎ.శ్రీనివాసరావు, కాకతీయ ఎడ్యుకేషన్ సొసైటీ లలితబాబు, అధ్యక్షురాలు శీలంనేని ఇందిరాదేవి, ప్రిన్సిపాల్ అశోక్ తదితరులు బహుమతులు అందించారు.

మహాప్రస్థానానికి శీతల శవపేటిక అందజేత

పెదకూరపాడు, జనవరి 6: పెదకూరపాడులోని మహాస్థానానికి వైజాగ్ మహితా ఎస్టేట్స్ అధినేత పొట్టి నాగమల్లేశ్వరరావు శీతల శవపేటికను మహాప్రస్థాన ఆర్థిక కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్‌కు శనివారం అందజేశారు. పొట్టి వీరభద్రరావు జ్ఞాపకార్థం 60 వేల రూపాయల విలువ చేసే మార్చురి బాక్స్‌ను మల్లేశ్వరరావు బహూకరించారు. మండల ప్రజలు ఉచితంగా మార్చుని బాక్స్‌ను ఉపయోగించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో కరణం వెంకటేశ్వరరావు, రాయపూడి సాంబశివరావు, వడ్లమూడి కిషోర్, పొట్టి మురళి, శరత్, ఎన్నారై కిరణ్, పొట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై రైతుల చూపు

పెదకూరపాడు, జనవరి 6 : మండలంలోని పలు గ్రామాలలో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రధానంగా కంది, మొక్కజొన్న (స్వీట్‌కార్నర్), అరటితోట, పుల్లశనగ తదితర పంటల వైపు దృష్టిసారించారు. ఈ ఏడాది సుమారు 150 ఎకరాలకు పైగా ఈ పంటలను సాగు చేస్తున్నారు. పెదకూరపాడు, 75 తాళ్ళూరు, పరస, బలుసుపాడు, కాశిపాడు, తమ్మవరం, పాటిబండ్ల గ్రామాలలో రైతులు ఈ పంటలను సాగు చేస్తున్నారు. తక్కువ ఖర్చుతో కూడిన ఈ పంటలవైపు రైతులు మొగ్గు చూపారు. బావుల ద్వారా ఆయా గ్రామాల్లో ఈ పంటలకు సాగునీటిని వినియోగించుకుంటున్నారు. తక్కువ ఖర్చుతో కూడిన ఈ పంటలను సాగు చేస్తుండటంతో ఈ పంటల వైపు రైతులు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. పంటలు పండినప్పుడు గిట్టుబాటు ధర ఉంటే నష్టాన్ని చవిచూసే పరిస్థితి రైతులకు ఉండదని పలువురు అంటున్నారు. ప్రత్యామ్నాయ పంటలను సాగుచేస్తూ పలువురు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు ఈ రైతులు.



పెదకూరపాడులో వేపుగా పెరిగిన కందిచేను



పరసలో పుల్లశనగ పైరు



75 తాళ్ళూరులో అరటితోట

పెరటి మొక్కల ప్రాముఖ్యతపై హార్టికల్చర్ విద్యార్థుల సూచనలు

పొన్నూరు, జనవరి 6: మండల పరిధిలోని చింతలపూడి జడ్పీ హైస్కూల్ ఆవరణలో శనివారం డాక్టర్ వైఎస్ఆర్ విశ్వవిద్యాలయం రావెప్ విద్యార్థులు పెరటి మొక్కల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఎస్.ప్రియాంక, బి.శ్రీలేఖ, ఎల్.సేవతి, బి.రూప, రమ్యలు జడ్పీహైస్కూల్ ఆవరణలో పెరటి మొక్కలు నాటారు. టమాటో, వంగ, బెండ, ఆకుకూరలతోపాటు సమగ్ర సస్యరక్షణలో భాగంగా బంతి మొక్కలను నాటారు. జడ్పీ హైస్కూల్ హెచ్.ఎం. ఎ.పద్మలత ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు పెరటి మొక్కల ప్రాముఖ్యతతో కూరగాయల తోట ఏర్పాటుచేశారు.

భక్తి శ్రద్ధలతో లక్ష తులసీ దళాల పూజ



లక్ష తులసీ దళాల పూజలందుకున్న మహావిష్ణువు

పొన్నూరుటౌన్, జనవరి 6: పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీసహస్ర లింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వార్లకు లక్ష తులసీదళాల పూజ భక్తి శ్రద్ధలతో జరిగింది. ఆలయంలో కొలువుతీరిన శ్రీమహావిష్ణువుకు ప్రత్యేక పూజల అనంతరం లక్ష తులసీదళాలతో సహస్ర నామార్చనలను చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నేటి కార్యక్రమాలు

పెదనందిపాడు, జనవరి 6: స్థానిక పాత బస్టాండ్ నుంచి వరగాని వరకు 5కె రన్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.మోహన్‌రావు తెలిపారు. రాజుపాలెం, ఉప్పలపాడు గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో షేక్ ఖాజాబీ తెలిపారు.

బాబు పాలనలో పట్టణాలకు మహర్దశ

మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత

పొన్నూరు, జనవరి 6: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలోనే పట్టణాలకు మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత కొనియాడారు. పట్టణంలోని 18, 19 వార్డుల్లో శనివారం జరిగిన జన్మభూమి - మా ఊరు సభలో చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సభకు మున్సిపల్ కమిషనర్, జన్మభూమి టీమ్‌లీడర్ అన్నం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సభలో చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత మాట్లాడుతూ పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. పట్టణాల్లో రూపు రేఖలు మార్చేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలతో సెంట్రల్ లైటింగ్, రోడ్లు, డివైడర్లు, సుందరీకరణ, మొక్కల పెంపకం వంటి అభివృద్ధి పనులతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. పట్టణంలో డ్రెయిన్లు, సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అన్ని వర్గాల ప్రజలు ఆశీస్సులు అందించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ అన్నం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో భాగంగా సుమారు రూ. 6 కోట్లతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలవనున్నామన్నారు. మౌలిక సదుపాయాల కోసం పట్టణ ప్రజలు జన్మభూమి సభల్లో తమ అర్జీలు అందించాలన్నారు. గృహ నిర్మాణం, హౌస్‌ఫర్‌ఆల్ పథకాల కింద అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 19 వార్డు కౌన్సిల్ ఎం.విజయబాబు మాట్లాడుతూ పట్టణంలోని 19 వార్డులో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ కాల్వల నిర్మాణం చేపట్టాలని ఐఏఎస్ అధికారి, జన్మభూమి పరిశీలకులు జె.మురళి దృష్టికి తీసుకువెళ్లారు. అంగన్‌వాడీ ఏర్పాటుచేయాలని ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్ల నిర్మాణం, వసతి వాడలోని ఎలిమెంటరీ స్కూల్‌ను పునరుద్ధరించాలని, వీవర్స్‌కాలనీ, ఎస్టీ కాలనీలో ఉన్న శ్మశాన వాటికను మరమ్మతులు చేయాలని, శాంతినగర్‌లో డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు. విశ్వనాధుని వరలక్ష్మి, పొట్లూరి అంకమ్మరావు గృహ నిర్మాణం, బ్యాంక్ రుణాల మంజూరు గురించి మాట్లాడారు. అనంతరం సీఎం సందేశం చదివి వినిపించి కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. 18, 19 వార్డులకు మంజూరైన కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, వడ్డీలేని రుణాలు, కొత్త పొదుపు సంఘాల గ్రూపులకు రుణాలను చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత పంపిణీ చేశారు. జన్మభూమి సభలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆకుల సాంబశివరావు, వార్డు కౌన్సిలర్లు అనిశెట్టి వీరబాబు, ఎం.విజయబాబు, చందోలు మాణిక్యారావు, దాసరి శ్రీనివాసరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రత్నరాజు, పాతపొన్నూరు ప్రభుత్వ పశువైద్యశాల అధికారిణి డాక్టర్ శైలజ, ఎఎస్‌డబ్ల్యువో కె.శోభారాణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, ఎఎస్‌వో షబ్బీర్‌అహ్మద్, ఎపిస్టేట్ ఎన్ఆర్ఈజీఎస్ కౌన్సిల్ సభ్యురాలు లక్ష్మీసుభాషిణి, ఎల్రక్షి సిటీ ఏఈ చిట్టిబాబులతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆరె వరప్రసాదరావు, టీడీపీనాయకులు తట్టా బుల్లి య్య, చెన్నుపాటి భాస్కర్, ఆర్‌పీ ఉషారాణి, వీఆర్వోలు వెంకటేశ్వర్లు, త్రాంతికుమార్, లైజనింగ్ ఆఫీసర్ సత్యనారాయణరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు, మెప్మా సీవో వనజ, జన్మభూమి కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.



18, 19 వార్డుల్లో జరిగిన జన్మభూమి సభలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ హేమలత

నేడు పొన్నూరులో 3 కె రన్

పొన్నూరు, జనవరి 6: పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 6.30 నిమిషాలకు 3కె రన్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ అన్నం వెంకటేశ్వర్లు శనివారం విలేకరులకు తెలియచేశారు. 3కె రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, సంగండెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభిస్తారన్నారు. కౌన్సిల్ సభ్యులు, పట్టణ ప్రజలు, నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కాకుమానులో 5కె రన్

కాకుమాను, జనవరి 6 : మండల పరిధిలోని కొమ్మూరులో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 5కె రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బ్రహ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

పొన్నూరుటౌన్, జనవరి 6: పట్టణంలోని లయన్స్ పాలీ సర్వీస్ సెంటర్‌లో ఆదివారం మహిళల కోసం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ పాలీసర్వీస్ సెంటర్ చైర్మన్, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆకుల సాంబశివరావు తెలిపారు. ఒమేగా హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్యశిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి



పొన్నూరులోని 20, 21 వార్డుల్లో జరిగిన సభలో మాట్లాడుతున్న మున్సిపల్ డీఈఈ, టీమ్‌లీడర్ పీఎస్ చౌదరి

పొన్నూరు, జనవరి 6 : పరిష్కారానికి నోచుకోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళేందుకు జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగమని మున్సిపల్ డీఈఈ, టీమ్‌లీడర్ పి.సాంబశివరావుచౌదరి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ ఫంక్షన్ హాలులో 20, 21 వార్డుల జన్మభూమి - మా ఊరు సభ శనివారం నిర్వహించారు. ఈ సభకు మున్సిపల్ డీఈఈ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలపై గ్రామసభల్లో దరఖాస్తులు, అర్జీలు అందించాలన్నారు.

అనంతరం సీఎం సందేశాన్ని మున్సిపల్ ఏఈ టి.రాజాపణీంద్ర చదివి వినిపించగా డీఈఈ ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సిలర్లు చందోలు మాణిక్యారావు, 21వ వార్డు ఇన్‌ఛార్జి షేక్ బాబు తమవార్డులోని సమస్యల గురించి టీమ్‌లీడర్‌కు అర్జీలు అందచేశారు. ప్రభుత్వాసుపత్రి వైద్యులు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జన్మభూమి కార్యక్రమంలో చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణీలకు సీమంతాలు, కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, లింకేజీ రుణాలు, చంద్రన్న బీమా బాండ్లను టీమ్‌లీడర్, డీఈఈ పి.సాంబశివరావుచౌదరి, కౌన్సిలర్లు అందచేశారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని టీవీ ద్వారా వీక్షించారు. ఈ సభలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు అహ్మద్‌ఖాన్, జిల్లా టీడీఎ అధికార ప్రతినిధి పి.లక్ష్మీనారాయణచౌదరి, మున్సిపల్ ఏఈ టి.రాజాపణీంద్ర, జడ్పీ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ షేక్ మొహిద్దీన్, మెప్మా సీవో వనజ, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీఎన్ఆర్‌లో ముగిసిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు

పొన్నూరు, జనవరి 6: స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతగానో దోహదపడతాయని ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ట్రైనర్స్ పేర్కొన్నారు. శనివారం స్థానిక వీఎన్ఆర్ కళాశాలలో ఏపీ స్కూల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగింపు శిక్షణా తరగతుల కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ట్రైనర్ ఎం.యామిని, ఎ.ధనలక్ష్మి, ఎస్.నాగలలిత మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ వల్ల విద్యార్థులు మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చని, ఈ కోర్సు వల్ల విద్యార్థులకు డిజైన్లలో మంచి నైపుణ్యం, అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో ఇఇఇ, ఇసిఇ బ్రాంచి ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రోగ్రామబుల్ లాజిక్ కంట్రోలర్స్ అనే అంశంపై మూడు రోజుల పాటు వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.తిరుమలేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ఎ.అరుణ్‌కుమార్, వీఎన్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.శ్రీనివాసరావు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎం.ప్రమోద్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత : ఎంపీపీ



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ సీతమ్మ

పొన్నూరుటౌన్, జనవరి 6: గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించి గ్రామాల అభి వృద్ధికి ప్రభుత్వం చేయూతనందిస్తుందని మండల పరిషత్ అధ్యక్షురాలు బొర్రు సీతమ్మ అన్నారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం, సీతారామపురం, వల్లభరావుపాలెం, పెదపాలెం గ్రామాల్లో శనివారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై గ్రామసభల్లో చర్చించారు. ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు. శ్మశాన వాటికల అభివృద్ధికి మండలంలో రూ. 7 కోట్లతో చేపడుతున్నట్లు వివరించారు. గ్రామసభల్లో లబ్ధిదారులకు కొత్తరేషన్‌కార్డులు, గృహ నిర్మాణ పథక మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. సభలో మండల జన్మభూమి కమిటీ సభ్యుడు బొర్రు రామారావు, తహసీల్దార్ ఆర్‌వి.రమణానాయక్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పలు ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	హలో
పీవీఎస్	ఎంసీఏ - మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీనివాస	టు కంట్రీస్
సుబ్బారాయ	జై జవాన్

ప్రత్తిపాడు వార్తలు

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు

ప్రత్తిపాడు, జనవరి 6: ప్రత్తిపాడులో అక్షయ విద్యాలయంలో విప్రో సంతూర్ వారి సంక్రాంతి ముగ్గుల పోటీలు శనివారం జరిగాయి. ఈ పోటీలకు వివిధ గ్రామాల నుండి 124 మంది మహిళలు ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ఒక్కొక్కరు ఒక్కో రీతిలో అబ్బుర పరచే విధంగా ముగ్గులను రంగులతో తీర్చి దిద్దారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో అన్నపూర్ణ, ద్వితీయ స్థానంలో రమ్య, తృతీయ స్థానంలో ప్రియాంకలు నిలిచారు. వీరికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీవల్లి, ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, విప్రో కంపెనీ సేల్స్ ఇన్‌చార్జి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జల వినియోగంపై అవగాహన



ప్రసంగిస్తున్న మక్కెన ఆంజనేయులు

వట్టిచెరుకూరు, జనవరి 6 : గుంటూరు సమీపంలోని మలినేని పెరుమాళ్ల ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భూగర్భ జల వినియోగంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ప్రముఖ భూగర్భ జల శాస్త్రవేత్త, రాష్ట్ర ప్రభుత్వ భూజల శాఖ విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ మక్కెన ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు భూగర్భ జలాల వినియోగంపై రైతులకు శాస్త్రీయ అవగాహన కలిగించాలన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల డైరెక్టర్ పాటిబండ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ నదీ పరీవాహక ప్రాంతాల్లో ఇసుకను విచక్షణ రహితంగా తవ్వి తీయడం వల్ల భూజలాలు అడుగంటిపోతున్నాయన్నారు. సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలూరు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు పుస్తక పరిజ్ఞానంతో పాటు క్షేత్ర పరిశీలన ద్వారా మరింత పరిజ్ఞానాన్ని పెంపొందించవచ్చన్నారు. సదస్సు కో-ఆర్డినేటర్ సివిల్ విభాగ అధిపతి ముక్తి నూతలపాటి బాలసుబ్రహ్మణ్యం కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు మణికంఠ, రవితేజ, చిన పేరయ్య, ఉమ, జాహ్నవి, సౌమ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల పాలక మండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ మలినేని పెరుమాళ్ల ఆంజనేయులను ఘనంగా సత్కరించారు.

పేదలకు సబ్సిడీ రుణాలిస్తాం : ఎంపీపీ

వట్టిచెరుకూరు, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాలకు పెద్ద ఎత్తున సబ్సిడీ రుణాలు పంపిణీ చేస్తున్నట్లు వట్టిచెరుకూరు ఎంపీపీ జి.శ్రీదేవి తెలిపారు. మండలంలోని చింతపల్లిపాడు, కుర్నూతల గ్రామాల్లో శనివారం జన్మభూమి - మన ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభలకు సర్పంచ్‌లు మంచాల భారతి (చింతపల్లిపాడు), అత్తోట అర్జునాదేవి (కుర్నూతల) అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్, తహశీల్దార్ రాములునాయక్, ఈవోపీఆర్‌డీ సాయిలీల, మండల జన్మభూమి ప్రత్యేక అధికారి రజని ప్రియ, చింతపల్లిపాడు ఉపసర్పంచ్ సాంబశివరావు, డిప్యూటీ తహశీల్దార్ సీతా మహాలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభల్లో డ్వాక్రా సంఘాలకు రుణాలు, చంద్రన్న బీమా, పెన్షన్లు పంపిణీ చేశారు.

స్వచ్ఛ భారత్‌కు సహకరించాలి



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న చేబ్రోలు ఎంపీపీ ఖాదర్‌బాషా, అధికారులు

చేబ్రోలు, జనవరి 6: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమితో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారుస్తారని ఎంపీపీ షేక్ ఖాదర్ బాషా అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గొడవర్రు, గుండవరం గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఖాదర్ బాషా మాట్లాడుతూ మూడున్నరేళ్లలో చేబ్రోలు మండలంలో స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో గ్రామాల్లో సీసీ రోడ్లు, అంతర్గత రోడ్లు, బీటీ రోడ్లు, రహదారులకు ఇరువైపులా సైడ్‌కాల్వలు నిర్మాణం చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ద్వారా పెద్దఎత్తున కాలనీలను అభివృద్ధి చేశామన్నారు. గ్రామాల్లో ప్రతిఒక్కరు స్వచ్ఛ పంచాయతీలో భాగస్వాములు కావాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నూరుశాతం నిర్మాణం చేసి బహిరంగ మలవిసర్జనను పూర్తిగా నిషేధించటం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. రేషన్‌కార్డులు, పింఛన్లు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.శివనారాయణ, తహశీల్దార్ శివరామప్రసాద్, ఆయా శాఖల అధికారులు, గ్రామసర్పంచి దానబోయిన వెంకయ్య, ఆరుమళ్ళ ఏసమ్మ, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందించటమే లక్ష్యం

పెదనందిపాడు, జనవరి 6: ప్రభుత్వం పేదలకు పథకాలు అందించటమే లక్ష్యమని ఎంపీపీ ముద్దన నగరాజకుమారి అన్నారు. మండల పరిధిలోని అన్నవర్రు, పాలపర్రులో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రేషన్, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికాహారాన్ని పరిశీలించారు. పశు, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శారద, సర్పంచులు కొల్లా ఉమామహేశ్వరి, జంపని సంజీవరావు, ఎంపీటీసీ కొల్లా రత్తయ్య, తహశీల్దార్ కె.మోహన్‌రావు, ఎంపీడీవో షేక్ ఖాజాబీ, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, ఎపిఎం సురేష్, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కాకుమాను, జనవరి 6: ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని ఎంపీపీ నక్కల శైలజ అన్నారు. మండల పరిధి బోడిపాలెంలో శుక్రవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ శైలజ మాట్లాడుతూ లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో ముఖ్యమంత్రి నడుపుతున్నందున ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచి నన్నపనేని మల్లేశ్వరరావు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సత్యకుమార్, తహశీల్దార్ జగన్మోహనరావు, ఎంపీటీసీ రెడ్డి నందకుమారి, నాయకులు కొల్లా వీరయ్యచౌదరి, పిహెచ్‌సి ఛైర్మన్ అగస్టీన్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు స్వర్ణయుగం

కాకుమాను, జనవరి 6: టీడీపీ పాలన పేదలకు స్వర్ణయుగమని ఎంపీపీ నక్కల శైలజ అన్నారు. మండల పరిధిలోని గరికపాడులో శనివారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల గురించి ఆలోచించే నాయకుడు సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, చంద్రన్న పండుగ కానుకలు అందచేశారు. మండల ప్రత్యేక అధికారి మోహన్‌రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజల సమస్యలను అర్జీల రూపంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బ్రహ్మయ్య, ఎంపీటీసీ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన కళలను కాపాడటానికే సంక్రాంతి సంబరాలు



సంగండెయిరీలో జరిగిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

పొన్నూరుటౌన్, జనవరి 6: తెలుగువారి సంస్కృతి సంప్రదాయాల్లో భాగమైన ప్రాచీన కళలను కాపాడటానికే సంక్రాంతి సంబరాలను ప్రతిఏటా నిర్వహిస్తున్నట్లు సంగండెయిరీ ఎండీ కె.గోపీనాథ్ అన్నారు. శనివారం వడ్లమూడిలోని సంగండెయిరీ ఆవరణలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహిళా పాల ఉత్పత్తిదారులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో పలు నియోజకవర్గాలకు చెందిన మహిళలు పాల్గొని తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా రంగవల్లులు తీర్చిదిద్దారు. అలాగే వంటల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో పెదలంక గ్రామానికి చెందిన పి.నాగలక్ష్మి ప్రథమ బహుమతి, కుచ్చెళ్ళపాడు గ్రామానికి చెందిన టి.నాగమణి ద్వితీయ బహుమతి, బుర్రిపాలెం గ్రామానికి చెందిన ఆర్.వకుళాదేవి తృతీయబహుమతి, సంగంజాగర్లమూడి గ్రామానికి చెందిన డి.నాగశ్రీదేవి కన్సలేషన్ బహుమతులను పొందారు. వంటల పోటీలలో కుచ్చెళ్ళపాడు గ్రామానికి చెందిన ఎన్.నాగలక్ష్మి ప్రథమబహుమతి, సంగం జాగర్లమూడికి చెందిన కె.మాధవి ద్వితీయ బహుమతి, బుర్రిపాలెం గ్రామానికి చెందిన పి.అన్నపూర్ణ తృతీయ బహుమతి, కుచ్చెళ్ళపాడుకు చెందిన టి.నరసమ్మ కన్సలేషన్ బహుమతులను పొందారు. విజేతలకు ఎండీ కె.గోపీనాథ్, పాలకవర్గ సభ్యులు మాకినేని బాపూజీ, గుత్తికొండ జ్ఞానందలక్ష్మీభగవాన్, డి.వెంకటసుబ్బయ్య తదితరులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సంగండెయిరీ ఉద్యోగులు, సిబ్బంది జిల్లా పాల ఉత్పత్తిదారులైన మహిళలు పాల్గొన్నారు.

వర్ధమాన కళాకారులను ప్రోత్సహించాలి : రాజారావు

పొన్నూరు, జనవరి 6: కళ కళ కోసం కాదు, ప్రజల కోసమనే భావనతో ఉన్న వర్ధమాన కళాకారులను ప్రభుత్వం గుర్తించి అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పద్మశ్రీ నాజరు కళాక్షేత్రం పొన్నూరు శాఖ అధ్యక్షులు, జిల్లా పౌరహక్కుల సంఘం అధ్యక్షులు డాక్టర్ టి.రాజారావు తెలియచేశారు. రాష్ట్రస్థాయిలో రాజమహేంద్రవరంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్‌మీట్‌లో స్థానిక పోస్టల్ ఉద్యోగి, ప్రజా సంఘాల సభ్యుడు కొప్పుల విజయ్‌కుమార్ పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో బహుమతులు సాధించిన సందర్భంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం మానవ హక్కుల వేదిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన అభినందన సభ చేశారు. ఈ అభినందన సభలో డాక్టర్ టి.రాజారావు మాట్లాడుతూ కొప్పుల విజయకుమార్ సాధించిన బహుమతులు పోస్టల్ డిపార్ట్‌మెంట్‌కు అంకితమన్నారు.

బాసర స్కూల్లో దంత వైద్య శిబిరం

వట్టిచెరుకూరు, జనవరి 6 : స్థానిక ఎంవీటీ, బాసర విద్యాసంస్థల్లో సిబార్ దంత వైద్య కళాశాల వైద్యుల బృందం విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి దంత సమస్యలున్న 40 మందిని తమ వైద్యశాలకు చికిత్స నిమిత్తం సిఫారసు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ ఎ సాయిశంకర్, డాక్టర్ ఎం శ్రీధర్, డాక్టర్ వి కృష్ణ, డాక్టర్ శివశంకర్, జూనియర్ డాక్టర్లు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్నె చిననాగయ్య, విద్యాసంస్థ అధినేత ఎస్ మురళీమోహన రావు, ప్రధానోపాధ్యాయులు డీవీఎన్ సురేష్ బాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీఈసీలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ప్రత్తిపాడు, జనవరి 6: మండల పరిధిలోని యనమదల వద్ద గల గుంటూరు ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం టెక్‌మో కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. బీటెక్, మెకానికల్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కంపెనీ ఈ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఇందులో 35 మంది విద్యార్థులు వివిధ పరీక్షల తరువాత ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రామారావు తెలిపారు. వీరిని యాజమాన్యం అభినందించింది.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రత్తిపాడు, జనవరి 6: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ప్రత్తిపాడులో జరిగింది. గొట్టిపాడు గ్రామానికి చెందిన వీ అప్పారావు టీవీఎస్ వాహనంపై పెదనందిపాడు మండలం అబ్బినేనిగుంటపాలెం రైసు మిల్లులో బియ్యం బస్తా తీసుకుని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా రావిపాడు అడ్డరోడ్డు సమీపంలో ఒక కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నది. దీంతో అప్పారావు తలకు బలమైన గాయమైంది. వెంటనే ఆయన్ను ప్రైవేటు వాహనంలో గుంటూరుకు తరలించారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ర్యాలీ

పొన్నూరు, జనవరి 6: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక ఐలాండ్ సెంటర్‌లో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక జడ్పీ హైస్కూల్ నుంచి ర్యాలీ నిర్వహించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఉద్యోగుల సంఘాల నాయకులు నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్ ఆర్వీ.రమణానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లోని అన్ని శాఖల్లో పనిచేస్తున్న 748 మంది ఉద్యోగుల అభ్యర్థనగా ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు సామాజిక, ఆర్థిక భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ ర్యాలీలో పొన్నూరు మండల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కనగాల గ్రామ పంచాయతీ సిబ్బంది విధుల బహిష్కరణ

చెరుకుపల్లి, జనవరి 6: మండలంలోని కనగాల గ్రామ పంచాయతీ సిబ్బందికి గత నాలుగు మాసాలుగా జీతాలు చెల్లించకపోవటంతో సిబ్బంది శనివారం నుంచి విధులు బహిష్కరించారు. జీతాలు ఇవ్వకపోవటంతో అప్పుల్లో కూరుకుపోయి ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సిబ్బంది తెలిపారు. విధులు బహిష్కరించటంతో పంచాయతీ కుళాయిల నుంచి వచ్చే తాగునీరు నిలిచిపోయింది. అదేవిధంగా రహదారులు శుభ్రపర్చకపోవటంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. మేజర్ పంచాయతీలో జీతాలు చెల్లించకపోవటం దారుణమని సిబ్బంది వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి జీతాలు చెల్లించాలని సిబ్బంది కోరుతున్నారు.

పేదవాడి సొంతింటి కల నిజం చేస్తాం

ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



గర్భిణలకు సీమంతం చేసి చీరలను అందిస్తున్న ఎమ్మెల్యే అనగాని, చైర్మన్ తాడివాక

రేపల్లె, జనవరి 6: ఎన్టీఆర్ గృహకల్పతో పేదల సొంతింటి కలను నిజం చేస్తామని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం 14, 15, 16 వార్డుల్లో జన్మభూమి మా ఊరు 5వ విడత కార్యక్రమం నిర్వహించారు. అయోవా గరల్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సభలో అనగాని మాట్లాడుతూ ప్రజలకు కనీస అవసరాలైన రహదారులు, కరెంట్, విద్య, ఆరోగ్యం వంటి సౌకర్యాలు కల్పించటంలో తెలుగుదేశం పార్టీ ముందంజలో ఉందన్నారు. అర్హులైన ప్రతివారికి ప్రాధాన్యత క్రమంలో గృహకల్ప పథకాన్ని వర్తింప చేస్తామన్నారు. వృద్ధాప్యంలో ఉన్న వారు అవస్థలు పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.200 ఉన్న పెన్షన్‌ను వెయ్యి రూపాయలకు పెంచి పెద్దకొడుకుగా నిలుస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు చంద్రన్న బీమా పథకంలో చేరితే ఆ కుటుంబానికి భరోసా ఉన్నట్లేనని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వచ్ఛ రేపల్లెగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు, రేషన్‌కార్డులు అందించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ధనుంజయ్, చైర్మన్ తాడివాక శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ టీకేవీ గుప్త, కమిషనర్ మారుతీ దివాకర్, మార్కెట్ యార్డు చైర్మన్ పంతాని మురళీధర్‌రావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు పంతాని సాయికుమార్, కే సామ్రాజ్యం, కే క్రిష్టినమ్మ, పి ప్రేమలత, బి శరాబంది, టీడీపీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కామరాజుగడ్డసౌత్‌లో...

కామరాజుగడ్డసౌత్ (రేపల్లె), జనవరి 6: అధికారులే గ్రామాలకు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని ఈవోపీఆర్‌ఆర్డీ తాతా శివశంకరరావు అన్నారు. శనివారం కామరాజుగడ్డసౌత్ గ్రామంలో జన్మభూమి మా ఊరు 5వ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని సర్టిఫికెట్‌లను నేరుగా ప్రజలే తీసుకునే విధంగా అవకాశాన్ని కల్పించిందన్నారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి గ్రామాలభివృద్ధికి



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కుమారి, ఈవోపీఆర్‌ఆర్డీ శివశంకరరావు, డిప్యూటీ తహసీల్దార్ మోహన్‌రావు

కృషి చేస్తున్నారని, ప్రజలు దీనిని గమనించాలన్నారు. మీరు అర్జీల రూపంలో ఇచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులకు అందచేసి తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సాయి ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ మోహన్‌రావు, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు, సర్పంచ్ గాలి కుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా శింగుపాలెం, కైతేపల్లి గ్రామాల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, తహసీల్దార్ రమణకుమారి, సర్పంచ్‌లు యార్లగడ్డ ప్రేమాజీ, దాసరి మార్తమ్మ, పంచాయితీ కార్యదర్శులు ఎండీ అబీద్ హుస్సేన్, షేక్ సిలార్, దాసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పట్టణానికి సమృద్ధిగా తాగునీరు

ఎమ్మెల్యే అనగాని

రేపల్లె, జనవరి 6: పట్టణంలో తాగునీరు సమృద్ధిగా అందించే లక్ష్యంతో ఉన్నట్లు ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ అన్నారు. 6వ వార్డులోని పెదకూరగాయల మార్కెట్‌లో రూ.2.40 కోట్లతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8.50 లక్షల లీటర్ల సామర్థ్యం ట్యాంక్ అని దీని ద్వారా పట్టణంలో 10 వార్డులకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించేందుకు దోహద పడుతుందన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కట్ట పలుమార్లు కుంగిపోవటంతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకుగాను ప్రభుత్వానికి అంచనాలు వేసి నివేదికలను అందించటం జరిగిందని, త్వరలో నిధులు మంజూరైన వెంటనే కట్ట పనులు పూర్తి చేస్తామన్నారు. ఎన్నో ఏళ్ల కిందట వేసిన పైపులైన్లు కాలం చెల్లి పగుళ్ళిచ్చి మురుగునీరు వస్తుందని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని, పూర్తిస్థాయిలో పైపులైన్లు కూడా నూతనంగా ఏర్పాటుచేయటం జరుగుతుందన్నారు. వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇప్పటి నుంచే చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ మారుతీ దివాకర్, వైస్‌చైర్మన్ టీకేవీ గుప్త, కౌన్సిలర్లు జి పట్టాభి రామారావు, జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మంచినీళ్ళ బిందెను కౌన్సిలర్ బాలాత్రిపుర సుందరికి అందిస్తున్న ఎమ్మెల్యే అనగాని



ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న ఎంఈవో వెంకటేశ్వరరెడ్డి

విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

నిజాంపట్నం, జనవరి 6: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి ఆశయాలను పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పథకాలపై ప్రదర్శన ద్వారా తెలియపర్చారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే ప్రభుత్వాల పనితీరు, పరిపాలన, సంక్షేమం అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. శనివారం హారిస్‌పేట పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిప్పల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్స్యకారులను ధూషించడం అమానుషం

- పల్లవసేన ఉపాధ్యక్షుడు

నిజాంపట్నం, జనవరి 6: రాష్ట్రానికి, దేశానికి మత్స్య సంపద ద్వారా ఆర్థిక పరిపుష్టిని అందిస్తున్న మత్స్యకారులను ఎస్సీ జాబితాలో చేర్చాలని శాంతియుత మార్గంలో నిరసలు చేస్తుంటే వారిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధూషించడం అమానుషమని రాష్ట్ర పల్లవసేన ఉపాధ్యక్షుడు కన్నా వెంకట ప్రసాద్ అన్నారు. శనివారం నిజాంపట్నంలో విలేఖరులతో మాట్లాడుతూ శుక్రవారం మత్స్యకారులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ముఖ్యమంత్రిని కలసి వినతి పత్రం అందుచేయటానికి వెళ్ళిన మత్స్యకారులను, నాయకులను సీఎం ధూషించడం బాధాకరమన్నారు. కాపు ఉద్యమంలో అలజడులు సృష్టించిన వారిని అక్కున చేర్చుకున్నారన్నారు. వేట జీవనోపాధిగా కష్టపడి జీవించే మత్స్యకారులను సీఎం చిన్నచూపు చూడటం అవమానకరమన్నారు.

ఈ కార్యక్రమంలో పల్లవసేన నాయకులు నాగబాబు, కె.నాగేంద్రబాబు, ఎం.శివ నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.

మౌలిక వసతులపై దృష్టి సారించాలి

- జన్మభూమి ప్రత్యేక అధికారి

చెరుకుపల్లి, జనవరి 6: అధికారులు గ్రామాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి టి.శ్రీనివాసరావు అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని రాంబొట్లవారిపాలెం, ఆళ్ళవారిపాలెం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. సభలకు తహసీల్దార్ ఎ.శేషకుమార్, ఎంపీడీవో సుభాని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందన్నారు. గ్రామ సభలో రేషన్ కార్డుల, ఫించన్లు నివాస స్థలాల కోసం దరఖాస్తులు అందించారు.

కార్యక్రమాలలో సర్పంచ్‌లు కే వెంకట రామయ్య, సీహెచ్ హేమ కుమారి, జడ్పీటీసీ పి శ్రీనివాసరెడ్డి, ఎంఈవో ఆంజనేయులు, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ పి వెంకట శివప్రసాద్, ఏవో వి.వేణుగోపాల్, సీడీపీవో ఎస్.అరుణ, మెడికల్ ఆఫీసర్ పద్మ పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

రేపల్లె, జనవరి 6: జన్మభూమి - మా ఊరు 5వ రోజు కార్యక్రమంలో భాగంగా రేపల్లె ఆర్సీ కళాశాల విద్యార్థులు బేతపూడి గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రవిశంకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ జడ్ రత్నప్రసాద్, ఎంపీటీసీ నరసింహారావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఆర్.కోటేశ్వరరావు, జి.డానియేల్, ఎం.జగన్, బి.గురుస్వామి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఫ్లెక్సీలు చించివేయటం హేయం: దొంతిబోయిన

చెరుకుపల్లి, జనవరి 6: వైసీపీ ఫ్లెక్సీలను చించివేయటం హేయమైన చర్య అని వైసీపీ మండల కన్వీనర్ దొంతిబోయిన వేమారెడ్డి అన్నారు. మండలంలోని జొన్నలగడ్డవారిపాలెంలో ఏర్పాటు చేసిన వైసీపీ ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారన్నారు. ఫ్లెక్సీలు తొలగించటం మంచి సాంప్రదాయం కాదన్నారు. ఫ్లెక్సీలు తొలగించటం వల్ల గ్రామాల్లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఫ్లెక్సీలు తొలగించిన వారిని గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని వేమారెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామినేని కోటేశ్వరరావు, ఎంపీటీసీ ఎ.కృష్ణారెడ్డి, డి.అమరేంద్ర, కె.రంగయ్య, కె.కృష్ణయ్య, పి.సత్యనారాయణ, టి.కోటేశ్వరరావు, సీహెచ్ శివరామకృష్ణ, లోయ తాండవకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి మత్తి దివాకర రత్న ప్రసాద్ అన్నారు.

అభివృద్ధి కోసమే టీడీపీ పాలన: జడ్పీటీసీ

మంత్రిపాలెం (నగరం): టీడీపీ పాలనలోనే అభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ మేకా వెంకట శివరామకృష్ణ అన్నారు. జన్మభూమి మా ఊరు గ్రామసభలో శనివారం ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్డు కనెక్టివిటీ సౌకర్యాన్ని కలుగచేయటంలో చంద్రన్న ప్రభుత్వం విజయవంతమైందన్నారు. గ్రామాల్లోని అంతర్గత రోడ్లు సైతం సిమెంటు రోడ్లుగా నిర్మించటం చెప్పుకోవాల్సిన విషయమని ఆయన తెలిపారు. ఏడు కోట్ల రూపాయలతో మంత్రిపాలెం నాగళ్ళవారిపాలెం రోడ్డు నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. మంత్రిపాలెం నుంచి రేపల్లె ప్రదాన రహదారికి కలిపే రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారని, వైద్య సౌకర్యం కల్పించే విధంగా ధూళిపూడిలో 24 గంటల వైద్య సేవల ఆసుపత్రి నిర్మాణానికి మూడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో శంకుస్థాపన జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, గ్రామ సర్పంచ్ రావి విజయలక్ష్మి, ఎంపీటీసీ కంతేటి అన్నపూర్ణమ్మ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమిలో సమస్యల పరిష్కారం: తహసీల్దార్

నిజాంపట్నం, జనవరి 6: గ్రామీణ ప్రజల సమస్యలు జన్మభూమి గ్రామ సభల ద్వారా పరిష్కరించబడతాయని తహసీల్దార్ అబ్దుల్ వహిద్ అన్నారు. శనివారం కూచినపూడి, గరువుపాలెం పంచాయతీలో తహసీల్దార్ అబ్దుల్ వహిద్, ఎంపీడీవో పృధ్వీరాజ్‌ల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. సమస్యలపై అర్జీలను స్వీకరించారు. చంద్రన్న బీమా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎన్ శివకుమారి రాజశేఖర్, మేరీ వరదానం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన

నందిగామ(సత్తెనపల్లిరూరల్), జనవరి 6: ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో భాగంగా పట్టణంలోని ఏజీకేఎం డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నందిగామలో నిర్వహించబడుతున్న శిబిరం శనివారం నాల్గో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హైస్కూల్ విద్యార్థులతో కలిసి పురవీధుల్లో హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామిశెట్టి శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం నరసింహారెడ్డి, మాజీ ప్రిన్సిపాల్ ఎంవీఎల్ నరసింహారావు, డైరెక్టర్ శ్యామలకుమార్, హైస్కూల్ హెచ్ఎం సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాపై మూడో కన్ను

- సీసీ కెమెరాల ఏర్పాటు
- నిరంతరం అధికారుల పర్యవేక్షణ

సత్తెనపల్లి, జనవరి 6: కస్తూర్బా పాఠశాలలో ఉత్తీర్ణత, మౌలిక సౌకర్యాల పెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం నిర్వహణపై కూడా నిఘా పెట్టింది. పాఠశాలల బోధన, విద్యార్థుల హాజరు, ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితర వాటిపై నిరంతరం రాజధాని నుంచే పర్యవేక్షించాలని భావించి జిల్లాలోని 24 కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ఎప్పటికప్పుడు బోధకులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు కూడా కెమెరాలు దోహదం చేసేలా ఏర్పాటు చేశారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్యాలయాల్లో ప్రధాన ద్వారం ముందు, 6, 10 తరగతి గదులు, భోజనం గది, స్టాక్ రూంతో కలిపి మొత్తం 5 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేస్తూ ఉంటాయి. వాటికి కలిపిన లింకు సర్వర్ ద్వారా విద్యాలయంలో ఏమి జరుగుతుందో రాష్ట్ర రాజధాని నుంచి అధికారులు పరిశీలిస్తారు. పాఠశాల సిబ్బందితో, విద్యార్థులతో రాష్ట్ర అధికారులు నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడే అవకాశం ఉంది. ముఖ్యంగా కేజీబీవీ పాఠశాలలకు ఎవరెవరు రాకపోకలు సాగిస్తున్నారు. ఏయే సమయాల్లో ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారు. రాత్రి సమయాల్లో విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు. భోజనం సదుపాయం ఎలా ఉంది ఇంకా ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అనే విషయాలను నేరుగా పరిశీలించేందుకు సీసీ కెమెరాలు దోహదపడతాయి. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల పాఠశాలలు అన్ని విధాల అభివృద్ధి చెందే అవకాశం ఉంది.



ముప్పాళ్ల కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో అమర్చిన సీసీ కెమెరా

పోలవరం పాదయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

సత్తెనపల్లి, జనవరి 6: కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి 9వ తేదీ వరకు జరిగే పోలవరం మహాపాదయాత్ర పోస్టర్లను పట్టణ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్ ఆధ్వర్యంలో నాయకులు పోస్టర్లను ఆవిష్కరించారు. 7వ తేదీన ధవళేశ్వరంలో పాదయాత్ర ప్రారంభమై 9వ తేదీన పోలవరం వద్ద ముగుస్తుందని నాయకులు తెలిపారు. పోలవరం నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేయాలని, బాధితులకు న్యాయం చేయాలని నాయకులు అన్నారు. కార్యక్రమంలో మాదంశెట్టి వేదాద్రి, తవిటి భవన్నారాయణ, చాంద్‌బాషా, సిద్దల మోహన్‌రావు, చాగంటి అచ్చయ్య, రేనా, రేగళ్ళ కోటిస్వామి, డుంబు తదితరులు ఉన్నారు.

స్పీకర్ పరామర్శ

ముప్పాళ్ళ, జనవరి 6 : మండలంలోని కుందురువారిపాలెం టీడీపీ నాయకుడు, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు పరిటాల సాంబశివరావును శనివారం సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్య సూచనలను అందజేశారు.

కూరగాయల ధరలు

టమాటా : 9 వంకాయ-19 బెండకాయ-20, బీరకాయ - 30, కాకరకాయ -22 పచ్చిమిర్చి -18-25, క్యారెట్ - 49, క్యాబేజి-18 గోరుచిక్కుడు-29, దోసకాయ -20, పొట్లకాయ-20, క్యాలీఫ్లవర్-20, బీట్‌రూట్ -31, కీరదోస -19 క్యాప్సికం- 48 బీన్స్ - 39, దొండకాయ- 19-28, సొరకాయ-10 చిక్కుడుకాయలు- 36, ఉల్లిగడ్డలు - 42-46, అరటికాయ- 5-6, మునగకాయ-10-12

సినిమా గైడ్

శ్రీలక్ష్మి టాకీస్	ఒక్క క్షణం
ఈశ్వరసాయి	ప్రాజెక్ట్
శ్రీనివాసా	ఎంసీఏ
సాయికృష్ణ	2 కంట్రీస్
నాజ్(పేరేచర్ల)	ఒక్క క్షణం

అభ్యుదయ విజ్ఞాన సమితి సేవలు ప్రశంసనీయం

సత్తెనపల్లి, జనవరి 6 : అభ్యుదయ విజ్ఞానసమితి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని గాంధీబొమ్మల సెంటర్‌లో అభ్యుదయ విజ్ఞానసమితి అధ్యక్షుడు మాడా మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో సత్తెనపల్లి మాజీ సర్పంచ్, విజ్ఞాన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మాడా పుల్లారావు జయంతి వేడుకలు జరిగాయి. వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ మాడా పుల్లారావు సర్పంచ్‌గా సత్తెనపల్లి అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఆర్యవైశ్యులు పట్టణాభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తున్నారన్నారు. ఆర్యవైశ్యులకు ఎప్పుడూ అండదండగా ఉంటానన్నారు. రోడ్డు విస్తరణ వల్ల నష్టపోయిన వారికి పూర్తి సహాయసహకారాలు అందిస్తారన్నారు. ముందుగా మాడా పుల్లారావు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో 300 మంది పేదలకు చీరలు, దుప్పట్లు, మరో 300 మంది పేదలకు చీరలు స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావును నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, కపిలవాయి విజయకుమార్, చౌటా శ్రీనివాసరావు, మక్కపాటి రామచంద్రరావు, బొర్రా కోటేశ్వరరావు, బచ్చు మనోహర్, కోమటినేని శ్రీనివాసరావు, సయ్యద్ పెదకరిముల్లా, మస్తాన్‌వలి, ఎంవిఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల

9 నుంచి నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు

కంటెపూడి(సత్తెనపల్లిరూరల్), జనవరి 6: విలేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ (కంటెపూడి) ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నియోజకవర్గస్థాయిలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు శనివారం తెలిపారు. టెన్నీస్ బాల్ క్రికెట్, వాలీబాల్, షటిల్ (డబుల్స్), చెస్, ట్రాక్టర్ రివర్స్, ముగ్గుల పోటీలు ఉంటాయన్నారు. టెన్నీస్‌బాల్ క్రికెట్ ఎంట్రీ ఫీజు రూ. 300 కాగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాల్గో బహుమతులు వరుసగా 10 వేల 116, 5 వేల 116, 3 వేల 116, 2 వేల 116లతో పాటు ప్రతి మ్యాచ్‌కు మ్యాన్‌ఆఫ్ ద మ్యాచ్ కలదు. వాలీబాల్, షటిల్ డబుల్స్ ఎంట్రీఫీజు రూ. 200, ట్రాక్టర్ రివర్స్ రూ. 100 కాగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు 5 వేలు, 3 వేలు, 1000. ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు 3 వేలు, 2 వేలు, 1000 ఈ నెల 8వ తేదీ సాయంత్రం 6 గంటలలోపు ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9603292420, 8184840474, 9848819985 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నేడు అమరావతి స్కూల్లో వర్క్‌షాప్

సత్తెనపల్లి, జనవరి 6 : అమరావతి పబ్లిక్‌స్కూల్లో ఆదివారం రోబోటిక్స్ వర్క్‌షాప్ నిర్వహించబడుతుందని పాఠశాల డైరెక్టర్ సూర్యదేవర శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ శేషసాయిలు శనివారం తెలిపారు. రోబోస్‌ను అసెంబుల్ చేయటం, వాటిని పనిచేయించటం ఎలా అన్న విషయాలను పిల్లలకు నేర్పిస్తారన్నారు.

వ్యాపారులకు జీఎస్టీపై అవగాన సదస్సు

సత్తెనపల్లి, జనవరి 6 : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శనివారం జీఎస్టీపై అవగాహన సదస్సు జీఎస్టీ ఇన్‌స్పెక్టర్ బి యోగానందం ఆధ్వర్యంలో జరిగింది. వాణిజ్య పన్నులశాఖ అసిస్టెంట్ కమిషనర్ డి ధనలక్ష్మీ పాల్గొని జీఎస్టీ గురించి పూర్తిగా వివరించారు. కార్యక్రమంలో పట్టణంలోని రెండు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫ్ అధ్యక్షులు చల్లంచర్ల సాంబశివరావు, ఆతుకూరి నాగేశ్వరరావు, వ్యాపారులు దేవిశెట్టి శివరామస్వామి, జవ్వాజి రామ్మోహన్‌రావు, ఇమ్మిడిశెట్టి మోహన్‌రావు, అన్నం సత్యనారాయణ, పొట్టి గిరిజా అరుణరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న ఆర్థిక సాయం

సత్తెనపల్లి, జనవరి 6 : మండలంలోని పెదమక్కెనలో అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ కార్యకర్త శాఖమూరి సురేష్ కుటుంబసభ్యులకు చంద్రన్న భీమా ఆర్థికసాయాన్ని యువనేత కోడెల శివరాం శనివారం అందజేశారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- జేఎన్‌టీయూకే వీసీ వీఎస్ఎస్ కుమార్

మేడికొండూరు, జనవరి 6 : ప్రపంచ వ్యాప్తంగా వివిధ మాధ్యమాల ద్వారా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకోవాలని జేఎన్‌టీయూ కాకినాడ వైస్ చాన్సలర్ వీఎస్ఎస్ కుమార్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ఎన్ఆర్ఐ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీఎస్ఎస్ఎస్వీ ప్రసాదరావు అధ్యక్షత వహించారు. సభలో వీసీ వీఎస్ఎస్ కుమార్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్యార్థినీ విద్యార్థులు సమాచార నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉత్తమ ఉపాధి అవకాశాలు అందుకోవాలన్నారు. జెఎన్‌టియు కాకినాడ నుంచి ఇంటర్‌నెట్ ద్వారా అందిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని అనుబంధ కళాశాలలు వినియోగించుకొని విద్యార్థులు, అధ్యాపకులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్, తెనాలి శాసనసభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ పరిజ్ఞానం సమాజాభివృద్ధికి ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. విద్యార్థులు మంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని ఉత్తమ ఇంజనీర్లుగా సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీఎస్ఎస్వి ప్రసాదరావు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసానికి తగిన శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ప్రస్తుత ఏడాది విద్యార్థులు సాధించిన ప్రగతి నివేదికను వివరిస్తూ, అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో సీఈవో రామకోటేశ్వరరావు, ఫైనాన్స్ అడ్వైజర్ ఉమామహేశ్వరరావు, ఎస్ఎఫ్ఆర్ఎస్ ఏఓ రవి ప్రసాద్, వివిధ విబాగాల అధిపతులు కె. చంద్రమౌళి, బి. నాంచారయ్య, పి. రవికుమార్, జియావుర్ రెహమాన్, కోటేశ్వరరావు, రమా శైలజ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీహరిరావు, వార్షికోత్సవ కన్వీనర్ ఎస్. వెంకట నారాయణ, ఏఓ బండారు సీతారామయ్యతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జేఎన్‌టీయూ కాకినాడ వీసీ వీఎస్ఎస్ కుమార్

సమస్యల పరిష్కారానికే జన్మభూమి సభలు

సత్తెనపల్లి, జనవరి 6: జన్మభూమి వార్డు సభల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించటం జరుగుతుందని మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి అన్నారు. పట్టణంలోని 15, 25 వార్డుల్లో శనివారం ఆయా వార్డుల కౌన్సిలర్లు గంటా వెంకయ్య, చల్లంచర్ల సాంబశివ రావు అధ్యక్షతన జన్మభూమి- వార్డు సభలు జరిగాయి. సభల్లో పాల్గొన్న రామస్వామి మాట్లాడుతూ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు నాయకత్వంలో పట్టణంలో పలు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. 15 వార్డులో డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజి రుణాలు, చంద్రన్నభీమా స్కాలర్‌షిప్పులు, నూతన రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. 25 వార్డులో చల్లంచర్ల సాంబశివరావు తన వార్డులో నెలకొన్న సమస్యలను తెలిపారు. కార్యక్రమంలో టీపీవో వెంకటేశ్వర్లు, టీపీఎస్ అనురాధ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, కార్యదర్శి మస్తాన్‌వలి, వ్యవసాయ, విద్యుత్, రెవెన్యూ, హౌసింగ్, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

సంపూర్ణంగా గ్రామాలు అభివృద్ధి చెందాలి

స్పీకర్ కోడెల శివప్రసాదరావు

ముప్పాళ్ళ, జనవరి 6: గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు తాను కృషి చేస్తానని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. మండలంలోని కుందురువారిపాలెంలో జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలో శనివారం స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పాల్గొన్నారు. గ్రామాల్లో వివాదాలు లేకుండా అంతర్గత సలహాలకు తావులేకుండా అభివృద్ధి కొరకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ముందున్న కాలంలో గ్రామాలలో సమస్యలు ఏమీ లేకుండా చేయటమే తమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కాలనీలు అభివృద్ధి చెందాలన్నారు. గ్రామంలో ముందుగా 13 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. 90 లక్షలతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకానికి శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. రైతులు అభివృద్ధి చెందినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. రైతులు సేంద్రీయ వ్యవసాయాన్ని చేపడితే నష్టాలబారి నుండి బయటపడవచ్చన్నారు. వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులను పాటిస్తూ రైతులు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటిస్తే అధిక దిగుబడులను సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సిహెచ్ ఉమాదేవి, ఉప ఎంపిపి రావిపాటి మధుబాబు, మండల టీడీపి అధ్యక్షులు నలబోతు పాపారావు, తెలుగు యువత అధ్యక్షులు గంగారాం ఖాసిం, తహశీల్దార్ జి సుజాత, ఈఓపిఆర్‌డి ఏవివి కుమారి, నాయకులు బత్తుల నాగేశ్వరరావు, రామ్మోహన్‌రెడ్డి, బొక్కిసం శ్రీనివాసరావు, బొక్కిసం మల్లిఖార్జునరావు, బండ్లమూడి శ్రీనివాసరావు, ఎంపిటిసి యలమందరావు, డబ్బుకొట్టు వెంకటనారాయణ, మలిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కందుల అంబేద్కర్, గనికపూడి శ్యాంసన్, పలువురు టీడీపి నాయకులు పాల్గొన్నారు.



రూ. 13 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల నిర్మాణాలను ప్రారంభిస్తున్న సభాపతి డాక్టర్ కోడెల

చీటీపాటల పేరుతో టోపీ పెట్టిన మహిళ?

సత్తెనపల్లి, జనవరి 6: పట్టణంలోని ఫణిదం సొసైటీ ఏరియాలో చీటిపాటల పేరుతో ఓ మహిళ పలువురిని మోసం చేసింది. ఈ మహిళ వద్ద ఫణిదం ప్రాంత ప్రజలు చీటిపాటల పేరుతో రూ. 60 నుంచి 70 లక్షల వరకు కట్టారు. తమ అవసరాలకు ఉపయోగపడతాయని చిరు వ్యాపారులు, రోజువారి కూలీలు చీటీపాటలు కట్టారు. కొంతమంది తమ పిల్లల వివాహం కొరకు కూడా ఆమె వద్ద చీటీపాటల రూపంలో డబ్బు దాచిపెట్టారు. నేడు ఆమె డబ్బులు ఎవరికీ ఇవ్వకుండా చేతులెత్తేసింది. డబ్బులు అడగటానికి వెళితే ఎదురు కేసులు పెడుతుందని బాధితులు వాపోతున్నారు. సదరు మహిళ వ్యాపా రం చేసి నష్టపోయానని సాకులు చెబుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ ఈ విషయమై తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సత్తెనపల్లిరూరల్, జనవరి 6: నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకుపోతుందని ఎంపిపి బొర్రా కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని ధూళిపాళ్ళ, కొమెరపూడి, కట్టావారిపాలెం గ్రామాల్లో శనివారం జన్మ భూమి- మా ఊరు గ్రామసభలు జరిగాయి. ధూళిపాళ్ళ సభలో పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అన్నివర్గాల అభివృద్ధిపై దృష్టి పెట్టిందన్నారు. జన్మభూమి సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. రేషన్‌కార్డులు, పించన్ల మంజూరు కొరకు ప్రజలు అధికారులకు దరఖాస్తులు అందజేశారు.

సైన్స్ అండ్ మ్యాథ్స్ పోటీలకు నందిగామ విద్యార్థి శివకాండిన్య



దక్షిణభారతస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి ఓరుగంటి శివకాండిన్యతో హెచ్‌ఎం సోమనాథ్, టీడీపీ నేత బొల్లయ్య తదితరులు

నందిగామ(సత్తెనపల్లిరూరల్) జనవరి 6: మండలంలోని నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఓరుగంటి శివకాండిన్య దక్షిణ భారతస్థాయి సైన్స్ అండ్ మ్యాథ్స్ ఎగ్జిబిషన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం టి శోమనాథ్ శనివారం తెలిపారు. నెల్లూరు జిల్లాలోని సెయింట్ జాన్స్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ అండ్ మ్యాథ్స్ ఎగ్జిబిషన్‌లో శివకాండిన్య ప్రదర్శించిన శ్రీనివాసరామానుజన్ అండ్ హిజ్ మ్యాథమ్యాటికల్ స్పేర్ ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైందన్నారు. ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే దక్షిణభారతస్థాయి ప్రదర్శనలో శివకాండిన్య పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి గైడ్‌గా వ్యవహరించిన పాఠశాల మ్యాథ్స్ ఉపాధ్యాయుడు ఓరుగంటి శ్రీకాంత్, శివకాండిన్యలను హెచ్‌ఎం సోమనాథ్‌తో పాటు సర్పంచ్ చెంబేటి నాగమల్లేశ్వరి, ఎంపీటీసీలు బొక్కా జ్యోతి, మక్కెన సుజాత, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆళ్ళ సాంబయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ అనంత దుర్గ ప్రహ్లాద, టీడీపీ నాయకులు చెంబేటి బొల్లయ్య, మక్కెన మృత్యుంజయరావు, బొక్కా ప్రభుదాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

గండ్లూరు(సత్తెనపల్లిరూరల్), జనవరి 6: ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని గ్రామ టీడీపీ అధ్యక్షుడు నలజాల కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని గండ్లూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులకు శనివారం ఆయన దుస్తులను పంపిణీ చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

సత్తెనపల్లి, జనవరి 6: ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. పట్టణంలోని 5 వార్డులో శనివారం రాత్రి జన్మభూమి - వార్డుసభ జరిగింది. సభకు మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి అధ్యక్షత వహించారు. సభలో పాల్గొన్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ యంత్రాంగం ప్రజల వద్దకు వచ్చి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తుందన్నారు. చంద్రన్నభీమా పథకం ద్వారా అందరికి చేయూతనిస్తుందన్నారు. 5వ వార్డులో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, పింఛన్లు స్పీకర్ పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన సీమంతం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పీపీ యూనిట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అట్లూరి ధనలక్ష్మీ కోటేశ్వరరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి మోహన్‌రావు, కమీషనర్ శ్రీనివాసరావు, డీఈ చంద్రశేఖర్, టిపిఓ వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు తోట అంబికా, బచ్చు మనోహర్, దేశం నేతలు సయ్యద్ పెదకరిముల్లా, మస్తాన్‌వలి, ప్రత్తిపాటి హరేకృష్ణ, నూరుబాషా జాన్‌బాబు, జిలానీ, కౌతరపు శ్రీనివాసరావు, దేవతి ప్రసాద్, జింకా లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



5వ వార్డులో జరిగిన జన్మభూమి వార్డుసభలో మాట్లాడుతున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నలందలో ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ సెల్ ప్రారంభం

కంటెపూడి(సత్తెనపల్లిరూరల్) జనవరి 6: మండలంలోని కంటెపూడి వద్ద గల నలంద ఇంజనీరింగ్ కళాశాలలోని విజయ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో శనివారం ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ సెల్‌ను ఎంటర్ ప్రొన్యూర్ స్కిల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వికాస్‌సింగ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కొత్త తరహాలో ఆలోచించి ఉద్యోగాలకే పరిమితం కాకుండా మరికొందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. విద్యార్థులు పారిశ్రామికవేత్తలా తయారవ్వాలన్నారు. వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారన్నారు. కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ ఉదయ్‌కుమార్, ప్రిన్సిపాల్ వీవీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 4
గుంటూరు • ఆదివారం 7 జనవరి 2018
www.andhrajyothy.com

మ్యాథ్స్ ఫెస్ట్-2018



తెనాలి టౌన్, జనవరి 6 : స్థానిక చెంచుపేటలోని చైతన్య పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి మ్యాథ్స్ ఫెస్ట్-2018 పోటీలు నిర్వహించారు. జిల్లాలోని 11 బ్రాంచ్‌లకు చెందిన 55 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. స్కూల్ ఏజీఎం అంజయ్య ప్రారంభించారు. విద్యార్థులలో పోటీతత్వం పెరిగేందుకు గణితశాస్త్రంలో పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీన్ శ్రీరాం, ఆర్ఐ అప్పాజీ, ప్రిన్సిపాల్ మాధురి పాల్గొన్నారు.

త్యాగరాజస్వామి ఆరాధన



తెనాలి టౌన్, జనవరి 6 : స్థానిక బోసు రోడ్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరి సత్రం ఆవరణలో శ్రీత్యాగరాజ గానసభ ఆధ్వర్యంలో శనివారం త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు. గాన సభలో సంగీత కళాకారులు ఎస్వీ కౌశిక్ కళ్యాణ్, గిరిరాజా సతాతనయా, సీతమ్మ మాయమ్మ, నగమోముగనలేని, నారాయణతేనమోనమో వంటి కీర్తనలు ఆలపించారు. కళ్యాణ్ గాత్రానికి ఎస్వీహెచ్ బుచ్చయ్యాచార్యులు, బేరక సురేష్‌బాబు వాయిద్యా సహకారం అందించారు. కార్యక్రమంలో తుషార పూర్ణవల్లి, కామరాజు కిషోర్, శ్రీనివాసరావు, జి.రామానుజాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

'కల్తీ' మద్యం పట్టివేత

తెనాలి క్రైం, జనవరి 6 : స్థానిక బోసు రోడ్డులోని ఓ వైన్స్‌లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదుతో శనివారం స్టేట్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడి చేసి 29 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎస్ఐ సీహెచ్ రఘుప్రసాద్ వివరాల ప్రకారం.. ఫుల్ బాటిల్ నుంచి లూజు విక్రయిస్తున్నట్లు చెప్పారు. వాటిలో నీళ్లు, ఇతర బ్రాండ్లు కలుపుతున్నారనే ఫిర్యాదుతో విజయవాడ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది మెరుపు దాడి చేశారు. షాపు నిర్వాహకుడు ఎస్.కృష్ణపై కేసు నమోదు చేశామని తెలిపారు.

రాష్ట్రాభివృద్ధికి సీఎం అహర్నిశలు కృషి

ఎమ్మెల్యే ఆలపాటి

తెనాలి క్రైం, జనవరి 6 : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమించి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ కొనియాడారు. శనివారం మండలంలోని హాఫ్‌పేట, కొలకలూరులో జన్మభూమి-మా ఊరు నిర్వహించారు. కొలకలూరు పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన సభలో జన్మభూమి స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్యే ఆలపాటి ముఖ్య అతిథులుగా ప్రసంగించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. నూతన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సూర్యదేవర వెంకట్రావు, జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, సర్పంచ్ కె.లక్ష్మీనాంచారమ్మ, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో వాణి, ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు, పలువురు అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



కొలకలూరులో సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్

అర్హులందరికీ పక్కా ఇళ్లు..

తెనాలి టౌన్, జనవరి 6 : అర్హులందరికి పక్కా ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు తెలిపారు. జన్మభూమిలో భాగంగా శనివారం స్థానిక 17, 18, 19, 20 వార్డుల గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. పట్టణంలో తొలివిడతలో ఎన్టీఆర్ గృహ నిర్మాణంలో భాగంగా 1152, రెండో విడతలో 1250 గృహాలు నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు. స్థలంలో ఇళ్లు నిర్మించుకునే వారికి బీఎల్సీ కింద 719 గృహాలు మంజూరు చేసినట్లు తెలిపారు. కమిషనర్ కె.శకుంతల మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. రేషన్, పెన్షన్లు, డ్వాక్రా గ్రూపులకు మూల నిధి మంజూరు పత్రాలు, చంద్రన్న బీమా కార్డులు పంపిణీ చేశారు. పురపాలక సంఘ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణబలిజ ఫెడరేషన్ చైర్ పర్సన్ కావేటి సామ్రాజ్యం, జిల్లా కాపు నాడు మహిళ అధ్యక్షురాలు కమ్మెల రజనీకుమారి, వైకుంఠపురం ట్రస్ట్ బోర్డు చైర్మన్ జొన్నాదుల మహేష్, కౌన్సిలర్లు అన్నం మల్లేశ్వరి, షేక్ నాగూర్‌బీ, పసుపులేటి త్రిమూర్తి, దంతాల ప్రేమ్‌కుమార్, గాయత్రి, శ్వేతశ్రీ, అసిస్టెంట్ కమిషనర్ విజయసారధి, డీఈ నరసింహారావు, చావా సుమతి, కావూరి చంద్రమోహన్, తోట లక్ష్మయ్య, ఆరుంబాక రాజేష్, శ్రీమన్నారాయణ, యార్డు చైర్మన్ గడవర్తి సుబ్బయ్య, అఖిల, కొమ్ము వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్‌లో ప్రథమ స్థానం

తెనాలి క్రైం, జనవరి 6 : బయోమెట్రిక్ హాజరులో తెనాలి పట్టణ, మండల ఉపాధ్యాయులకు ప్రథమ స్థానం లభించినట్లు ఎంఈవో ఎం. లక్ష్మీనారాయణ శనివారం తెలిపారు. స్థానిక కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు విధానంలో జిల్లాలో తెనాలికి ప్రథమ స్థానం రావడం సంతోషకరంగా ఉందన్నారు. ఆరు నెలలుగా బయోమెట్రిక్ హాజరు విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తెచ్చినట్లు చెప్పారు. నిబద్ధతతో ఉపాధ్యాయులు విధులకు హాజరు కావడంతో తెనాలి ప్రథమ స్థానం పొందేందుకు తోడ్పడిందని స్పష్టం చేశారు.

ఆమరణ నిరాహార దీక్ష భగ్నం

తెనాలి క్రైం, జనవరి 6 : మూడు రోజులుగా స్థానిక ఐతానగర్‌లో ఎమ్మార్పీఎస్ నేతలు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను నాలుగో రోజున శనివారం పోలీసులు భగ్నం చేశారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై కేసులు ఎత్తివేయాలని చేపట్టిన దీక్షను టూ టౌన్ పోలీసులు అడ్డుకున్నారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు కొండమూది బోసు ఆరోగ్యం క్షీణించింది. ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అభిషేక్, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు ధర్మారావు పరామర్శించారు.

మూడు కేసులు పరిష్కారం

తెనాలి క్రైం, జనవరి 6 : స్థానిక ఫ్యామిలీ కౌన్సెలింగ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కౌన్సెలింగ్‌కు 12 కేసులు విచారణ వచ్చాయి. వీటిలో మూడు కేసులు పరిష్కారం అయినట్లు వన్ టౌన్ కానిస్టేబుల్ మల్లేశ్వరరావు తెలిపారు. కౌన్సిలర్లుగా డాక్టర్ జీవనలత, ఎం.సౌజన్య, రావూరి శివశంకరరావు, ఖాజా సాంబశివరావు తదితరులు వ్యవహరించినట్లు ఆయన చెప్పారు.

లేడీ కండక్టర్ నిజాయితీ



బ్యాగు అప్పగిస్తున్న డిపో మేనేజర్ శేషగిరిరావు

తెనాలి క్రైం, జనవరి 6 : బస్సులో బ్యాగును మరిచిన ప్రయాణికుడికి ఆ బస్సు కండక్టర్ బ్యాగు అప్పగించిన వైనం శనివారం తెనాలి ఆర్టీసీ డిపో పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. తెనాలి-చెరుకుపల్లి బస్సులో అశోక్‌కుమార్ అనే ప్రయాణికుడు ల్యాప్‌టాప్, ముఖ్య వస్తువులు కలిగిన బ్యాగ్‌ను శుక్రవారం మరిచి వెళ్లాడు. గమనించిన బస్సు కండక్టర్ సునీత డిపో మేనేజర్ శేషగిరిరావుకు అప్పగించారు. ఆయన అందులోని వివరాల పరిశీలించారు. బాధితుడు అశోక్‌కుమార్‌కు శనివారం సమాచారమిచ్చారు. అతను తెనాలి డిపోకు రావడంతో బ్యాగుతో సహ అందులోని విలువైన వస్తువులను అప్పగించారు. కండక్టర్ నిజాయితీని డీఎం ఎం.శేషగిరిరావు ప్రశంసించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విజయలక్ష్మి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం



తెనాలి టౌన్, జనవరి 6 : స్థానిక కొత్తపేటలోని బాలికోన్నత పాఠశాలలో దివంగత జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దొడ్డపనేని ఇందిర 81వ జన్మదినం పురస్కరించుకుని శనివారం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు టి.ప్రత్యూష, ఎన్.శ్రావణ జ్యోతి, హర్షితలకు ఆర్థిక సాయం, జ్ఞాపికలు ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఉమ మాట్లాడుతూ తమ తల్లి ఇందిర జయంతి సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ, ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ రూపేష్‌బాబు, చెరుకూరు సుబ్బారావు, గోవర్ధనకుమారి, వేజండ్ల శ్రీలక్ష్మి, బెన్ను, శ్రీను, బసవేశ్వరరావు, అశోక్, సుబాని, రాజశేఖరరెడ్డి, హెచ్ఎం వి.శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి శేషంరాజు కృషి



రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు శంకరరావు

తెనాలి టౌన్, జనవరి 6 : బీసీల అభ్యున్నతికి, సమస్యల పరిష్కారానికి సేవారత్న తంగెళ్ల శేషంరాజు కృషి చేశారని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. స్థానిక కొత్తపేటలోని మహిళా మండలి హాల్లో శనివారం బీసీ నాయకుడు తంగెళ్ల శేషంరాజు సంతాపసభ నిర్వహించారు. తొలుత తంగెళ్ల శేషంరాజు చిత్రపటం వద్ద పలువురు నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంగిరేకుల ఆదిశేషు మాట్లాడుతూ ఆయన మృతి బీసీలకు తీరని లోటని తెలిపారు. కార్యక్రమంలో బీసీ నాయకులు కుర్రా శ్రీను, కాళిదాసు వెంకటేశ్వరరావు, కృష్ణ బలిజ ఫెడరేషన్ చైర్మన్ కావేటి సామ్రాజ్యం, తట్టుకూళ్ల అశోక్‌యాదవ్, నరసింహారావు, కుమ్మరి క్రాంతికుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడి మృతి



తెనాలి కొత్తపేట, జనవరి 6 : ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు వడ్లమాను వెంకటేశ్వర్లు (86) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. కవిగా, ఫ్యామిలీ కౌన్సెల్ మెంబర్‌గా, ఉపాధ్యాయుల కోసం కృషి చేశారు. యూటీఎఫ్ నాయకులు నక్కా వెంకటేశ్వర్లు, నాగమల్లేశ్వరరావు, హనుమంతరావు, మల్లేశ్వరరావు, తాండవకృష్ణ, గయాజుద్దీన్, సందీప్ తదితరులు నివాళులర్పించారు.



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం ఉదయం 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాల భోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- టు కంట్రీస్, **స్వరాజ్**- గృహం, **వీనస్**- బాలకృష్ణుడు, **గెయిటీ** - ఖాకి, **ప్రియ**- ఎంసీఏ, **శ్రీప్రియ** - ప్రాజెక్ట్, **ఆలంకార్** - పటాస్, **లక్ష్మి** - హలో, **శ్రీలక్ష్మి**- ఒక్క క్షణం, **సంగమేశ్వర్**- అమెజాన్ అడ్వెంచర్, **మినీ సంగమేశ్వర్**- జ్యూమంజీ

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

ఫోన్ నెంబర్ : 08644-225900

రైతు బజారులో

కూరగాయల ధరలు : కిలో రూపాయల్లో

టమోటా 9, వంకాయ 20, బెండ 28, మిర్చి 22, కాకర 22, బీర 36, క్యాబేజి 15, క్యారెట్ 46, దొండ 20, బంగాళాదుంప 16, ఉల్లిపాయలు 42, గోరుచిక్కుడు 24, దోస 22, పొట్ల 10, సొర 10, అరటి(1) 5, పెద్దచిక్కుడు 22, చామ 34, ములక్కాయ 12, ఆకుకూర-కట్ట 3, బీట్ రూట్ 22, కీర 18, బీన్స్ 38, క్యాప్సికం 44, నిమ్మకాయలు (డజను) 10

ఘనంగా 'వెస్ట్‌బెర్రి' వ్యవస్థాపక దినం



ఆర్ట్ ఎగ్జిబిషన్ తిలకిస్తున్న షామిదాస్, రఘురామ్

తెనాలి అర్బన్, జనవరి 6 : వెస్ట్‌బెర్రి స్కూల్ వ్యవస్థాపక దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పీపుల్ కంబైన్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ చైర్మన్ షామిదాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. స్కూల్లో ఆర్ట్ ఎగ్జి బిషన్‌ను ఆయన ప్రారంభించారు. అమరావతి ఇంటెలిజెన్స్ డీఎస్పీ రఘురామ్, పీపుల్స్ కంబైన్ ఎడ్యుకేషన్ జేఎండీ ప్రసన్నాంజనేయులు, ప్రిన్సిపాల్ సుమితా భట్టాచార్య పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

తూములూరు (కొల్లిపర), జనవరి 6 : గ్రామీణ ప్రాంతాలకు మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం గ్రామంలో జన్మభూమిలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. కార్యక్రమానికి ఎంపీడీవో విజయాలక్ష్మణ్ అధ్యక్షత వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో తగిన వనరులు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. సర్పంచ్ కంచర్ల వెంకటేశ్వరరావు, తహసీల్దార్ వెంకటరమణ మూర్తి, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి పాల్గొన్నారు.

సంస్కృతి తెలిపే బొమ్మల కొలువు



బొమ్మల కొలువు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆలపాటి

తెనాలి టౌన్, జనవరి 6 : స్థానిక చెంచుపేటలోని పద్మావతి కళ్యాణ మండపంలో శ్రీగాయత్రి సేవా హృదయం అశక్త వృద్ధాశ్రమం నల్లూరు ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 26వ తేదీ వరకు జరగనున్న లక్ష బొమ్మల కొలువు ఏర్పాట్లను శనివారం ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పరిశీలించారు. ఆశ్రమ నిర్వాహకుడు ఎస్ఆర్‌కే చక్రవర్తి ఆధ్వర్యంలో సిద్ధం చేస్తున్న బొమ్మల కొలువులో ప్రాచీన వస్తువులు, రామాయణ, భాగవతాలకు చెందిన వివిధ బొమ్మలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆలపాటి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలను తెలిపే విధంగా తెనాలిలో బొమ్మల కొలువు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. నిర్వాహకుడు చక్రవర్తి మాట్లాడుతూ మట్టి, తోలు గాజు, లోహం, వెదురు, కొమ్ము, పింగాణి, కాగితం వగైరా ముడి పదార్థాలతో చేసిన కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సంస్కృతిని ప్రతిబింబించేలా బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మంచి దృశ్యాలను చూడటం ద్వారా చక్కని సంస్కారం అలవడుతుందన్నారు. సంప్రదాయాలకు పునఃవైభవాన్ని తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో యడ్లపాటి హిమ శ్రీ, బొప్పన రాజేశ్వరి, శైలజ, రేణుక, వసుంధర, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, హరికృష్ణ పాల్గొన్నారు.



సిద్ధార్థ మెడికల్ కళాశాల వైద్యుడు అనీల్‌కుమార్‌కు డాక్టర్ కొత్త సత్యవతిదేవి స్మారక బంగారు పతకం ఐఎంఏ హాల్లో శనివారం ప్రదానం చేశారు. - **తెనాలి అర్బన్**

జన్మభూమి-మా ఊరు

దావులూరిపాలెం (కొల్లిపర), జనవరి 6 : ప్రజల సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మా ఊరు నిర్వహిస్తున్నట్లు జన్మదుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సాంబిరెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో అధికారులు జన్మభూమి-మా ఊరు నిర్వహించారు. సర్పంచ్ కాటూరి శివకుమారి, తహసీల్దార్ వెంకటరమణమూర్తి, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

రాయిని మృదుల D/o. రాయిని వెంకటేశ్వరరావు, గుంటూరు, నల్లపాడు రిజిస్ట్రేషన్ ఆఫీసు ఏరియాకు సంబంధించిన డాక్యుమెంట్ నెం. **7658/2005, 21/12/2005** డాక్యుమెంట్ ఉన్న కవరు తెనాలి RTC బస్టాండ్‌లో గుంటూరు వెళ్ళే బస్సులు నిలుపు స్థలం దగ్గర ఒరిజినల్ డాక్యుమెంట్ కవరు పోయినది. దొరికినచో ఈ నెంబరుకు తెలుపగలరు.

రాయిని మృదుల: 9705234445

వేమూరు

• వేమూరు • కొల్లూరు • దుగ్గిరాల • అమృతలూరు • చుండూరు

నేడు శ్రీనివాస కల్యాణం

దుగ్గిరాల: నిమ్మగడ్డ ఫౌండేషన్ స్థానిక జడ్పీ హైస్కూల్(బాలుర) ఆవరణలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీశ్రీనివాస కల్యాణం ఆదివారం నిర్వహించనున్నట్లు టీటీడీ ధార్మిక మండల జిల్లా సభ్యుడు చుండూరు ఉమామహేశ్వరరావు శనివారం తెలిపారు. కల్యాణంలో సంప్రదాయ దుస్తులలో పాల్గొనే వారికి ప్రాధాన్యత ఇస్తారని, భక్తులు స్వామి కల్యాణాన్ని వీక్షించేందుకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. రైలుపేటలోని సుగాలీ కాలనీ నుంచి స్వామి ఊరేగింపు ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. కల్యాణోత్సవానికి తరలిరావాలని గ్రామంలో టీటీడీ రథంతోపాటు, గ్రామంలోని వీధుల్లో ప్రచార కార్యక్రమంలో ధార్మిక మండల సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

• జీవన ప్రమాణాల పెంపునకు పలు పథకాలు • ఎంపీపీ నాగమల్లేశ్వరి • చావలిలో సమస్యల తోరణం • ఆర్టీసీ సర్వీసులు కోరిన కోడిపర్రు ప్రజలు





బోడపాడులో ముగ్గుల పోటీలు తిలకిస్తున్న అధికారులు, కోడిపర్రులో స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ కోటిరెడ్డి, భటిప్రోలు: రేషన్ కార్డులు అందజేస్తున్న అధికారులు

బోడపాడు/ప్యాపర్రు (అమృతలూరు) జనవరి 6 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ బొంతా నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బోడపాడు, ప్యాపర్రు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని సమస్యలను ప్రజల నుంచి అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మంచి జీవన ప్రమాణాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు బోగిపళ్లు, గర్భిణులకు సీమంతాలు జరిపారు. బోడపాడులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సొంగా పార్వతి, గ్యారా శ్యామ్‌సన్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ కూచిపూడి విజయ, మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్, తహసీల్దార్ అజయ్ కుమార్‌రాజు, డిప్యూటీ తహసీల్దార్ నాంచారయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ మరియాదేవి, ఆర్ఐ బ్రహ్మం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుచిత్ర, ఏవో లక్ష్మీ పాల్గొన్నారు.

మొక్కజొన్నకు సాగునీరు అందించాలి..

వేమూరు, జనవరి 6 : మండలంలోని చావలి, కోడిపర్రు గ్రామాల్లో శనివారం జన్మభూమి-మా ఊరు నిర్వహించారు. చావలిలో సర్పంచ్ పెరికల భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. గ్రామస్తులు పలు సమస్యల పరిష్కారం కోరుతూ అధికారులకు అర్జీలు సమర్పించారు. రైతులు మొక్కజొన్న పైరుకు సాగునీరు అందించాలని కోరారు. ఇళ్ల మధ్య సెల్‌టవర్ ఏర్పాటు నిలిపివేయాలని, రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజీ వ్యవస్థ, ఎస్టీ కాలనీలో విద్యుత్ సౌకర్యం, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. జడ్పీటీసీ విష్ణుమొలకల వెంకటేశ్వరరవు మాట్లాడుతూ, గ్రామంలో రెండు మంచి నీటి పథకం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినా, అధికారులు స్పందించడం లేదంటూ విస్మయం వ్యక్తం చేశారు. ప్రత్యేక అధికారి సువర్చల మాట్లాడుతూ సాగు నీటి విడుదల తదితర అంశాలపై పైఅధికారులతో చర్చించి సహకరిస్తామని హామీ ఇచ్చారు. టీమ్ లీడర్, ఈవోపీఆర్డీ సత్యకుమార్ అభివృద్ధి, సంక్షేమాన్ని తెలిపారు. కోడిపర్రులో సర్పంచ్ పడమటి లలిత కుమారి అధ్యక్షత వహించారు. గ్రామస్తులు భట్టిప్రోలు-తెనాలి ఆర్టీసీ సర్వీసుల సంఖ్య పెంచాలని కోరారు. ఉపాధి కూలీలు కొందరు తమకు కూలీ డబ్బు జమ కాలేదని తెలిపారు. తహసీల్దార్ ఎ.కోటిరెడ్డి సమస్యల పరిష్కారంపై అక్కడికక్కడే అధికారులతో చర్చించారు. సొసైటీ అధ్యక్షుడు గాజుల కృష్ణమూర్తి, డీటీ నాగేశ్వరరావు, గోపాలం రాధాకృష్ణమూర్తి, శివలింగప్రసాద్, ఏవో విజయబాబు, ఎస్ఐ మన్మధరావు, ఏఈలు చంద్రశేఖర్, శ్రీనివాసరావు, సేవానాయక్, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, డ్వాక్రా సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. పెరవలి పీహెచ్‌సీ, చావలి సీహెచ్‌సీ, చావలి, జంపని ఆయుర్వేద ఆసుపత్రుల సిబ్బంది వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆదివారం వేమూరులో 5కే రన్ నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యకుమార్ ప్రకటించారు.

జన్మభూమి-మాఊరులో 300 అర్జీలు..

దుగ్గిరాల, జనవరి 6 : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ యేళ్ల జయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని చిలువూరులో జన్మభూమి శనివారం నిర్వహించారు. గ్రామంలో మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలని కోరారు. జన్మభూమి-మా ఊరులో 298 అర్జీలు వచ్చాయి. గర్భిణులకు సీమంతాలు, చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులను అందజేశారు. ఎంపీపీ చల్లపల్లి భారతీదేవి, యార్డు చైర్మన్ కేసంనేని శ్రీధర్, ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పూండికర్, ఈవోపీఆర్డీ ఎన్. నాగలక్ష్మి, ఎంఈవో కె. శ్రీనివాసరావు, ఏఈలు రాంబాబు, బసవరాజు, జేఈ ఫణీంద్ర, ఏవో సయ్యద్ అక్తర్, ఉద్యాన శాఖాధికారి యామిని, టీడీపీ నాయకులు తోటకూర సీతారామయ్య, నిజాముద్దీన్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు యడ్ల వెంకట్రావు, ఇందుపల్లి బాల, మునునూరు నరేంద్ర, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యత గుర్తిస్తే ప్రగతి వేగం..

చుండూరు, జనవరి 6 : ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతను గుర్తిస్తే ప్రగతి వేగవంతవుతుందని జన్మభూమి-మా ఊరు డివిజన్ ప్రత్యేక అధికారి రత్నాకర్ జవహర్ పేర్కొన్నారు. శనివారం మండూరులో జన్మభూమి-మా ఊరు గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ పిల్లి రజనీ అధ్యక్షత వహించారు. ఓడీఎఫ్‌గా, ఆహ్లాదకర పరిసరాల ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. తహసీల్దార్ ఎడ్వర్డ్, తెలుగు రైతు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వీఎస్‌కే ప్రసాద్, ఈవోపీఆర్డీ ప్రభాకర్, ఏవో ఆదిలక్ష్మి, ఆలపాడు గ్రామసభలో ఎంపీడీవో శ్రీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛగ్రామాల నిర్మాణం..

భట్టిప్రోలు, జనవరి 6 : ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ గ్రామాల నిర్మాణం సాధ్యపడుతుందని ఎంపీపీ వాకా సుధ అన్నారు. జన్మభూమి-మా ఊరు గ్రామసభలలో భాగంగా శనివారం మండలంలోని సూరేపల్లి, ఆళ్ళమూడిల్లో సభలు నిర్వహించారు. 1100తో సమస్యలు సత్వరం పరిష్కరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లికార్జునరావు, ఎంపీడీవో సాంబశివరావు, తహసీల్దార్ కేఎల్ ప్రసాద్, సర్పంచ్ సింధు, ఉపసర్పంచ్ జి.పెదబుజ్జి, ఎంఈవో బండారు నారాయణ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు పంపిణీ..

కొల్లూరు, జనవరి 6 : లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను జన్మభూమి సభలో ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. శనివారం మండలంలోని గాజుల్లంక, చినపులివర్రు, తడికలపూడి, ఆవులవారిపాలెం గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఆయా సభలో కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ, జడ్పీటీసీ కోసూరి అప్పయ్యలు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పింఛన్లు, రుణమాఫీ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, ఈవోపీఆర్డీ మల్లికార్జున, ఏవో ప్రేమ్‌సాగర్, ఆర్‌పీఎం కృపాసాగర్, సూపర్‌వైజర్ దానమ్మ, సర్పంచ్‌లు, ఎంపీడీవోలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత



అమృతలూరు, జనవరి 06: స్థానిక రామ్మోహన్‌నగర్‌కాలనీకి చెందిన చేవూరి నారాయణ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. చంద్రన్న బీమాలో తక్షణ సాయం కింద రూ.5 వేలు సర్పంచ్ కూచిపూడి సతీష్ కుమార్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పొట్లూరి పెంచలమ్మ, బీమా మిత్ర స్రవంతి పాల్గొన్నారు. అలాగే గోవాడలో రామాదాసు వనమ్మ మృతి చెందడంతో బీమా కింద రూ.5 వేల అందజేశారు.

పొలంలో లారీ బోల్తా

కొల్లూరు, జనవరి 6 : లారీ బోల్తా పడిన ఘటనలో క్లీనర్ స్వల్పంగా గాయపడ్డాడు. శనివారం మండలంలోని ఆలపాటినగర్ సమీపంలో గుంటూరు నుంచి రేపల్లె వెళుతున్న లారీ డ్రైవర్ అజాగ్రత్తతో పంట పొలంలో బోల్తా కొట్టింది. ప్రమాదంలో క్లీనర్‌కు గాయాలు అయ్యాయి. పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని ప్రమాదంపై విచారణ చేస్తున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

అమృతలూరు, జనవరి 6 : సావిత్రి బాయి పూలే జయంతి పురస్కరించుకుని సోమవారం మహిళా ఉపాధ్యాయులు, మహిళా అధికారులను 12 మందిని సన్మానించనున్నట్లు యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేష్, విజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి జీఎస్ఆర్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కర్పూర యజ్ఞం

భట్టిప్రోలు: అద్దేపల్లి శ్రీరామనామస్మరణ కోటి మహోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు శనివారం కర్పూర యజ్ఞాన్ని జరిపించారు. రామనామక్షేత్రంలో విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. కార్యక్రమంలో కె.వెంకటేశ్వరరావు, కాగిత దుర్గా ప్రసాద్, వీర్ల శ్రీనివారావు, కె.ఆంజనేయులు పాల్గొన్నారు.

నేడు 5కే రన్

దుగ్గిరాల, జనవరి 6: దుగ్గిరాలలో 5కే రన్ ఆదివారం ఏడు గంటలకు నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి కె. వివేకానంద తెలిపారు. స్థానిక మహాత్మాగాంధీ సెంటర్ నుంచి తిరిగి గాంధీబొమ్మ వరకు రన్‌లో పాల్గొనాలని కోరారు. ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పూండికర్, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు పాల్గొంటారని తెలిపారు.

ఎమ్మెల్యే పరామర్శ

దుగ్గిరాల: మండల గ్రామం మోరంపూడి సర్పంచ్ కాటూరి సాంబశివరావు తండ్రి మాధవరావు శుక్రవారం మృతి చెందారు. మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి, కాటూరి కుటుంబాన్ని శనివారం పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేతోపాటు మండల వైసీపీ కన్వీనర్ యడ్ల సాయికృష్ణ, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ సుబాని, ఎస్సీ సెల్ నేత కాండ్రు విక్టర్ కల్యాణరావు, ఇత్తడి చంటి తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికూతలు.. సినిమా డైలాగులు కట్టిపెట్టాలి

• రోజాపై టీడీపీ కార్యదర్శి మురళి ఆగ్రహం

గుంటూరు, జనవరి 6 : వైసీపీ ఎమ్మెల్యే రోజా కళ్లకు చీకటిపొరలు కమ్మి అభివృద్ధి చూడలేక పిచ్చికూతలు, సినిమా డైలాగులు మాట్లాడుతోందని టీడీపీ జిల్లా కార్యదర్శి వీరవల్లి మురళి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కనీవినీ ఎరుగని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కేవలం రాష్ట్రం అభివృద్ధి చెందితే రాజకీయంగా తమకు పుట్టుగతులు ఉండవనే ఉక్రోషంతో రోజా మతి భ్రమించి పేలుతున్నారన్నారు. రైతులకు పట్టిసీమ ఏ విధంగా ప్రాణధారగా ఉపయోగపడుతోందో కళ్లతో చూసి మాట్లాడాలని కోరారు. పోలవరం పూర్తయితే రాష్ట్రంలో రాజకీయ మనుగడ ఉండదనే భయంతో అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ నిరంతరం పోరాడుతోందని ఆరోపించారు. బాహుబలి ఎవరో, కట్టప్ప ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. రాష్ట్ర విభజన తరువాత అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి కోసం పని చేస్తుంటే వైసీపీ నాయకులు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. అవాస్తవాలు పలికి, నాలుగు విలన్ డైలాగులు చెప్పినంత మాత్రాన ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. తమ నాయకుడి మెప్పు కోసం హద్దూ, అదుపు లేకుండా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా ఒక ఎమ్మెల్యేగా రోజా చీకటి పొరలు తొలగించుకుని రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని, లేకుంటే చరిత్రహీనులుగా మిగిలి పోతారన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

మున్నంగి(కొల్లిపర), జనవరి 6 : స్థానిక ప్రాథమిక పాఠశాలలో సావిత్ర బాయిపూలే జయంతి శనివారం నిర్వహించారు. మహి ళా ఉపాధ్యాయులు సత్యకుమారి, సుగుణకుమారి, మాలతి, మాధవి, దీపలత, జరీన్, శ్రీలత, హరిలక్ష్మి కుమారిలను జడ్పీటీసీ భట్టిప్రోలు వెంకటలక్ష్మి, ఎంపీపీ తోడేటి చంటి సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జన్మభూమి క్రీడల ప్రారంభం



కబడ్డీ పోటీలో ప్రతిభ చూపుతున్న క్రీడాకారులు

వేమూరు, జనవరి 6 : జన్మభూమి-మా ఊరులో భాగంగా శనివారం స్థానిక హైస్కూల్స్ విద్యార్థులకు మండల స్థాయి క్రీడలను ప్రారంభించారు. వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ధూళిపాళ్ల లక్ష్మీ క్రీడలను ప్రారంభించారు. క్రీడలు ఐదు రోజులు నిర్వహించనున్నారు. తొలి రోజున కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఆదివారం 5కే రన్, సోమవారం ఖోఖో, మంగళవారం వాలీబాల్, బుధవారం అథ్లెటిక్స్, గురువారం విజేతలకు బహుమతులు ఇవ్వనున్నట్లు అరవింద్ తెలిపారు. పీఈటీలు రవి రాజ, మోహన్, విజయకుమారి, నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు జీవీఎస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు కదలికలపై ఎస్పీ ఆరా

బొల్లాపల్లి, జనవరి 6:మీతో-మీపోలీస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎస్పీ అప్పలనాయుడు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. బండ్లమోటుకు బైక్‌మీద వెళ్లి గతంలో నక్సల్స్ పేల్చివేసిన పోలీస్ భవనాన్ని, బొల్లాపల్లిలో తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. మావోయిస్టు కదలికలపై ఆరా తీశారు. గ్రామాల్లోకి కొత్త వారు వస్తేదృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు.



ఎస్పీకి తలపాగాను బహూకరిస్తున్న సుగాలీలు

సంక్షిప్తం

అభివృద్ధి కోసమే జన్మభూమి కమిటీలు

ఈపూరు, జనవరి 6: ప్రభుత్వ పథకాలను అర్హుల దరి చేర్చడం కోసమే జన్మభూమి కమిటీలు ఉన్నాయని టీడీపీ మండల అధ్యక్షుడు జగ్గారావు అన్నారు. మండల స్థాయి నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులతో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో జగ్గారావు మాట్లాడుతూ ప్రజాసమస్యలు పట్టని వైసీపీ నాయకులు జన్మభూమి కమిటీలను విమర్శించడం చాలా విడ్డూరంగా వుందన్నారు. సమావేశంలో యార్డు చైర్మన్ గన్నమనేని వెంకయ్య, జడ్పీటీసీ బందెల కన్నయ్య, సొసైటీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, అబ్బూరిశ్రీనివాసరావు, తెలుగుయువత అధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు ముంద్రు రామకృష్ణ పాల్గొన్నారు.

వైసీపీ రచ్చబండ

బొల్లాపల్లి, జనవరి 6 : మండలంలోని పేరూరుపాడులో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. గ్రామంలోని మౌలికవసతులు, రోడ్లు సరిగా లేవఇ స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కిన్నెర సంతోషమ్మ, డి.గోవిందు నాయక్, గంధం అంజిరెడ్డి, మట్టి అంజయ్య, బొమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సూరి, సత్తానాయక్, బి.గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాజ్యోతి అందజేత

శావల్యాపురం, జనవరి 6 : జడ్పీ పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థులకు చంద్రన్నవిద్యాజ్యోతి మెటీరియల్‌ను హెచ్‌ఎం శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణమ్మ, బి.వి.నాగేశ్వరరావు, రమేష్, అబ్దుల్లా, తబ్రేజ్, శ్రీకాంత్, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

కందిలో సస్యరక్షణ చేపట్టాలి

కందిపైరులో రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్లాని లాంఫాం శాస్త్రవేత్తలు ఆదినారాయణ, రమణ, శ్రీధర్, వెంకట్రావులు అన్నారు. మండలంలోని కారుమంచి, మతుకుమల్లి, గుంటుపాలెం గ్రామాల్లో శనివారం వ్యవసాయ శాఖ, లాంఫాం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన అధికారులు కందిపైరులో ప్రథమ శ్రేణి క్షేత్రదినోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏఈవోలు సునీత, శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఈపూరు, జనవరి6: పీఆర్‌టీయూ మండల యూనియన్ ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీని శనివారం ఎంఈవో బాబులరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎన్ సీహెచ్ నాగరాజు, బీ.సుబ్బారావు, సీహెచ్.రామాంజనేయులు, బీటీ సుందరి,కె గ్రీస్మ,వై ఖాసీం, అంజిరెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ ఆదేశాల అమలులో సైనికునిగా పనిచేస్తున్నా

కలెక్టర్ కోన శశిధర్

నూజెండ్ల, జనవరి 6: ప్రభుత్వ ఆదేశాల అమలులో సైనికుడిలా పనిచేస్తున్నానని కలెక్టర్ కోన శశిధర్ అన్నారు. నూజెండ్ల, ములకలూరు గ్రామాల్లో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. నూజెండ్లలో జరిగిన సభలో కలెక్టర్ కోన శశిధర్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోన శశిధర్ మాట్లాడుతూ గ్రామాల్లో సత్వర సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ప్రతిపంచాయతీకి 10 విభాగాల్లో స్టార్ ర్యాంకింగ్‌లు సాధించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. నూజెండ్ల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు మొక్కలు, ఎల్‌ఈడీ బల్బులను అందజేశారు. అనంతరం అంగన్‌వాడి, మీసేవ, ఆధార్‌నమోదు కేంద్రం, వైద్యశిబిరాలను పరిశీలించారు. గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. రైతులకు రుణ ఉపశమన పత్రాలు, డ్వాక్రా మహిళలకు పసుపుకుంకుమ, బ్యాంక్ లింకేజీ చెక్కును, రేషన్‌కార్డులు, చంద్రన్నకానుకలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ స్పెషలాఫీసర్ విజయ్‌చందర్, మండల స్పెషలాఫీసర్ ఆదినారాయణారావు, ఎంపీపీ నంబుల అంజమ్మ, జెడ్పీటీసీ మురుగుల ఆదెమ్మ, తహసీల్దార్ సీహెచ్. పద్మాదేవి, ఎంపీడీవో టి.రవికుమార్, సర్పంచ్ నల్లదిమ్మె బాలపేరిరెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు లగడపాటి వెంకట్రావు, రావుల మల్లేశ్వరరావు, గంగినేని ఆంజనేయులు, నంబుల గుర్నాథరావు, ముంద్రు సుబ్బారావు, నక్కా వీరారెడ్డి, వంకాయలపాటి పేరయ్య, గంగినేని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు కలెక్టర్ కోన శశిధర్, ఎమ్మెల్యే జీవీ

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా..

వినుకొండ, జనవరి 6 : ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 13,14,15 వార్డుల్లో సభలను నిర్వహించారు. ఎమ్మెల్యే జీవీ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ వార్డుల్లో మౌలిక వసతులతో పాటుగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నామన్నారు. దాహార్తి తీర్చేందుకు రూ.102 కోట్లతో తాగునీటి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతివార్డులో సిమెంటు రోడ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే 100కి.మీ మేర నిర్మించామని, రాబోవు సంవత్సర కాలంలో మరో 100కి.మీ మేర సీసీ రోడ్లను నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. పట్టణంలోని హర్ష స్కూల్‌లో కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, మున్సిపల్ చైర్మన్ సమీరా షమీమ్‌ఖాన్, వైస్‌చైర్మన్ పెండేల శ్రీనివాసరావు, 14వ వార్డు కౌన్సిలర్ సంద్రపాటి సైదా, పి.వి. సురేష్, సింగంశెట్టి బాలగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

మండలంలో...

వినుకొండరూరల్, జనవరి 6: మండలంలోని దొండపాడులో ఎంపీడీవో రాధాకృష్ణ, పెరుమాళ్లపల్లిలో తహసీల్దార్ షేక్ గౌస్ బుడేసాహెబ్, జాలలపాలెంలో ఈవోపీఆర్‌డీ లిల్లీపుష్పం ఆధ్వర్యంలో జన్మభూమి- మాఊరు కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఆయా గ్రామాల జన్మభూమి- మాఊరు కార్యక్రమాల్లో అధికారులు జన్మభూమి ప్రతిజ్ఞ చేసి అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. దొండపాడలో 67 దరఖాస్తులు, పెరుమాళ్లపల్లిలో 26 దరఖాస్తులు, జాలలపాలెంలో 12దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల స్పెషలాఫీసర్ చంద్రలీల, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



ఈపూరు: ఉప్పరపాలెంలో చంద్రన్న కానుకలను అందజేస్తున్న తహసీల్దారు, సర్పంచ్ తదితరులు

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం..

ఈపూరు, జనవరి6: ప్రజా అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎంపీపీ రాపర్ల రామాంజమ్మ అన్నారు. మండలంలోని కొచ్చర్ల, ఉప్పరపాలెం గ్రామాల్లో శనివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. కొచ్చర్ల గ్రామ సభలో పాల్గొన్న ఎంపీపీ మాట్లాడారు. ఉప్పరపాలెం గ్రామ సభలో తహసీల్దారు టీ ప్రశాంతి మాట్లాడుతూ ప్రజలు సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకు వస్తే పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల కోసం ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అనంతరం పించన్లు, చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. విద్యార్థులకు విద్యాజ్యోతి పుస్తకాలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో సర్పంచ్‌లు ఇత్తడి కోటమ్మ, కూరాకుల శ్రీదేవి, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు రాపర్ల జగ్గారావు, ఈపూరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గన్నమనేని వెంకయ్య, జడ్పీటీసీ బందెల కన్నయ్య, ప్రత్యేకాధికారిని సుభాషిణి, ఎంపీటీసీ అయినాల కోటేశ్వరమ్మ, సాగునీటి సంఘంఅధ్యక్షుడు నెల్లూరిశివరామయ్య, అయినాల కోటేశ్వరరావు, ఈపూరు, అంగలూరు సొసైటీ అధ్యక్షులు పోట్లనాగేశ్వరరావు, అబ్బూరి శ్రీనివాసరావు, తెలుగురైతు మండల అధ్యక్షుడు నలబోతుల చినవీరయ్య, టీడీపీ గ్రామ అధ్యక్షుడు దేవబత్తుల చెంచయ్య, గోగుల సుబ్బయ్య, ఎంపీడీవో బూసిరెడ్డి, ఏపీఎం సతీష్, ఇన్‌చార్జీ ఎంఈవో గోవిందరాజులు, కాసరగడ్డ వెంకట్రామయ్య, నెల్లూరిశాంతారావు, కూరాకుల శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

గరికపాడు, మేళ్లవాగులలో...

బొల్లాపల్లి, జనవరి 6: మండలంలోని గరికపాడు, మేళ్లవాగు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని తహసీల్దార్ కె.సాంబశివరావు, ఎంపీడీవో ఎం.అశోక్‌బాబు నిర్వహించారు. ముందుగా మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించి చంద్రన్నకానుకలు, రేషన్‌కార్డులు, పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను ఈపూరు ఎస్‌ఐ పట్టాభిరామయ్య అందజేశారు. అంగన్‌వాడీ ఆధ్వర్యంలో మహిళలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముండ్రువారిపాలెంలో...

శావల్యాపురం, జనవరి 6: మండలంలోని ముండ్రువారిపాలెం గ్రామంలో శనివారం 5వ విడత జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి హరనాథబాబు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యరమాసు అనంతమ్మకోటేశ్వరరావు, జెడ్పీటీసీ రవికుమార్, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోరంట్ల హనుమంతరావు, ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ కోటేశ్వరరావు, వివిధ మండల శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

● ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, జనవరి 6: విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల 49వ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కె.రాజేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్, శాంతిఫౌండేషన్ ఆధ్వర్యంలో జూన్ నుంచి మధ్యాహ్న భోజనాన్ని, కళాశాల అనుబంధ హాస్టల్‌ను ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిట్టిబాబు, సౌదాగర్ జానీబాషా, ముండ్రు హనుమంతరావు, పి.దాసయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలి : ఎస్పీ

శావల్యాపురం, జనవరి 6: విద్యార్థులు బలం, బలహీనతలను గుర్తించి లక్ష్యాలను సాధించి దేశం గర్వించదగ్గ వ్యక్తులుగా ఎదగాలని రూరల్ ఎస్పీ సీహెచ్. అప్పలనాయుడు అన్నారు. జడ్పీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు సమాజంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎస్పీ మాట్లాడుతూ కష్టంలోనే సుఖాన్ని వెతుక్కోవాలని, నిరాశ, నిస్పృహలను వదిలేయాలని, ప్రశ్నించేతత్వం కలిగి ఉండాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు రూరల్ ఎస్పీని ఘనంగా సత్కరించారు. పాఠశాల ఆవరణలో మొక్కలను ఆయన నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేశ్వరరావు, సీఐలు టి.వి.శ్రీనివాసరావు, వి.కోటేశ్వరరావు, నెడ్‌కాప్‌పీడీ హరనాథబాబు, ఎంపీపీ యరమాసు అనంతమ్మకోటేశ్వరరావు, హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న రూరల్ ఎస్పీ

వినుకొండ

• వినుకొండ • బొల్లాపల్లి • నూజెండ్ల • శావల్యాపురం • ఈపూరు

అంగన్‌వాడీ కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



వినుకొండ, జనవరి 6 : పట్టణంలోని 5,6,7,8 వార్డుల్లో ఉన్న అంగన్‌వాడి కేంద్రాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో కలెక్టర్ కోన శశిధర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రిజిస్టర్లను, కోడిగుడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందేలా అంగన్‌వాడి కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని సూచించారు.

నేడు ఆంధ్రజ్యోతి, గాయత్రి గార్డెన్స్ ముగ్గుల పోటీ

వినుకొండ, జనవరి 6 : ఆంధ్రజ్యోతి, గాయత్రి గార్డెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మార్కాపురం రోడ్డులోని గాయత్రి గార్డెన్స్ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు జరగనున్నాయి. పోటీలకు ఇప్పటికే గార్డెన్స్ ప్రాంగణం ముస్తాబైంది. పేర్లు నమోదు చేసుకునేవారు గాయత్రి గార్డెన్స్ వద్ద నమోదు చేసుకోవచ్చు. పాల్గొనే ప్రతి మహిళకు బహుమతితో పాటు, విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురికి రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేల చొప్పున ప్రోత్సాహకం ఉంటుంది. ఈ పోటీలకు స్పాన్సర్‌గా గాయత్రిగార్డెన్స్ వ్యవహరించనుంది. పట్టణంలోని మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని పోటీలను జయప్రదం చేయాలని ఆంధ్రజ్యోతి వినుకొండ సిబ్బంది, గాయత్రి గార్డెన్స్ చైర్మన్ రుద్రరాజు రవివర్మ కోరారు. పట్టణం నుంచి గాయత్రి గార్డెన్స్ వరకు బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరిగింది.



ముత్యాల ముగ్గుల పోటీలకు సిద్ధమైన గాయత్రి గార్డెన్స్ ప్రాంగణం

లక్ష్మీపురం తండాలో ఎస్పీ పర్యటన

బొల్లాపల్లి, జనవరి 6: మండలంలో రోడ్డు మార్గం లేని లక్ష్మీపురం తండాను ఎస్పీ అప్పలనాయుడు శనివారం సందర్శించారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందరం మరుగుదొడ్లను నిర్మించుకున్నామని, సరైన రహదారి లేక ఇక్కట్లు పడుతున్నట్టు పేర్కొన్నారు. గతంలో వాగులో ఇద్దరు చనిపోయారని, రోడ్డు నిర్మించి చెరువుపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎస్పీ వారికి హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో తల్లిదండ్రుల పేర్లు చెప్పాలని కోరారు. పాటలు పాడించారు. అనంతరం రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కె.నాగేశ్వరరావు, రూరల్ సీఐ కోటేశ్వరరావు, ఎస్ఐ ఎం.వి.చరణ్, ఉపాధ్యాయులు బి.రామునాయక్, కె.శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్పీ

బాపట్ల

• బాపట్ల • కర్లపాలెం • పిట్టలవానిపాలెం

ఆర్యవైశ్య సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

కర్లపాలెం, జనవరి 6 : స్థానిక ఆర్యవైశ్య సంఘం మండల కార్యవర్గం ఎన్నికను శనివారం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలోని కల్యాణమండపంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా తూనుగుంట్ల వెంకటసుబ్బారావు, కార్యదర్శిగా కూనం చంద్రశేఖర్, కోశాధికారిగా కోడూరి చంద్రలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పోకూరి బాబూరావు, పరిశీలికుడిగా పి.నాగేశ్వరరావు వ్యవహరించారు. సభ్యులుగా పి.శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, కె.మురళీ, టి.లలిత బాబు, కాజా వెంకటేశ్వర్లు, బి.కిషోర్, కొమ్మూరి మురళీ, టి.సత్యనారాయణ, ఎం.రామకృష్ణలను ఎన్నుకున్నారు.

సంక్షిప్త సమాచారం..

ముగిసిన శిక్షణ తరగతులు

బాపట్ల జనవరి 6: ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థలో మూడు రోజులుగా కొనుగోలు-పరిచయం-సిద్ధాంతాలు అనే అంశంపై వివిధ శాఖల అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ముగింపు సభలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సీఎస్ఈ విభాగాధిపతి ఇ.శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, వస్తువులు కొనుగోలు చేసే సమయంలో పాటించవల్సిన అంశాలు గురించి తెలియజేశారు. శిక్షణలో 13 జిల్లాల నుంచి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమిపై అవగాహన

బాపట్లటౌన్, జనవరి 6 : విద్యార్థుల తల్లిదండ్రులకు జన్మభూమి కార్యక్రమంపై సరస్వతీ మోమోరియల్ ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.వేదవతి శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి మంచినీటి సదుపాయం, రహదార్లను నిర్మిస్తున్నదన్నారు. కళాశాలలో చదివే విద్యార్థులందరికీ ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అన్నదానం

బాపట్ల పట్టణంలోని శారాఫెయిత్ ఫౌండేషన్‌లో ఉన్న 42మంది అనాథ పిల్లలకు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యూత్ ఆర్గనైజర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముందుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. చిన్నారులకు బక్కెట్లు, చాపలు రెండు రోజుల్లో అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాకీర్, కిరణ్, సుభానీ, సుధాకర్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

విజయకృష్ణ (ఏసీ)	-ఎంసీఏ
అన్నపూర్ణ	- ఒక్క క్షణం
శ్రీనివాస	-గృహం
అలంకార్	- వివేకం
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం)	- అదిరింది
విజయలక్ష్మి (ఖాజీపాలెం)	- గృహం
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం)	- జైలవకుశ

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు:30, బీర:40, బెండ:35, టమోట:10 దొండ:20, దోస:20, పెద్ద కాకర:20, చిన్న కాకర:35, క్యారెట్:50, క్యాబేజి:16, పచ్చిమిర్చి:20, చేమ:35, బంగాళదుంప:16, ములక్కాయ:10, సొరకాయ:15, కీరదోస:25, గోరుచిక్కుడు:20, పెద్దచిక్కుడు: 30.

వర్మీకంపోస్టుతో ఆదాయం

• తూర్పు బాపట్లలో పెద్దఎత్తున తయారీ
• కొనుగోలుకు పలు సంస్థల ఆసక్తి



వర్మీకంపోస్ట్ తయారు చేయడానికి నిర్మించిన షెడ్లు, చెత్త నుంచి తయారు చేసిన ఎరువు

బాపట్ల, జనవరి 5 : వర్మీకంపోస్టు తయారీలో తూర్పుబాపట్ల గ్రామ పంచాయతీ ఆదర్శంగా నిలిచింది. చెత్తను సేకరించి, వర్మీకంపోస్ట్ తయారుచేసి, విక్రయించడం ద్వారా పంచాయతీకి ఆదాయం తీసుకొచ్చే గ్రామంగా తూర్పుబాపట్ల జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ గ్రామ సర్పంచ్ మరీదు వెంకటేశ్వరమ్మ ఇప్పటికే రెండుసార్లు జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారు. గ్రామ వీధుల్లోని చెత్తను సేకరించి, తడి పొడి చెత్తను వేరుచేసి, ప్రత్యేకంగా నిర్మించిన షెడ్లలో వేసి వర్మీకంపోస్ట్ తయారుచేసి, విక్రయించడం ద్వారా గ్రామపంచాయతీకి రూ.లక్షా 40వేల ఆదాయం వచ్చింది. కిలో వర్మీకంపోస్ట్ 10రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ పరిధిలో 3టన్నుల వర్మీ కంపోస్ట్ ఎరువు సిద్ధంగా ఉంది. దీనిని పెద్ద మొత్తంలో కొనుగోలు చేసేందుకు కొన్ని సంస్థలు ముందుకు వస్తున్నాయి. దీంతో మరింత ఉత్సాహంగా గ్రామపంచాయతీవారు వర్మీకంపోస్ట్ తయారు చేస్తున్నారు. గ్రామంలోని పీటా లక్ష్మీ అనే మహిళ లక్ష్మీసత్యనారాయణ గార్డెన్‌ను ఏర్పాటు చేసి, గ్రామపంచాయతీ తయారుచేసిన వర్మీకంపోస్ట్ ఎరువును ఉపయోగించి, పూలమొక్కలు పెంచి, విక్రయిస్తున్నారు. ఈ ఎరువును వినియోగించడం వలన మొక్కలు ధృడంగా ఉండడమేగా, పురుగు, తెగుళ్ల లేకుండా ఎదుగుతాయి. ఈ మొక్కలను గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రదర్శనలో కూడా ఉంచారు. గ్రామపరిసర ప్రాంత రైతులు కూడా వర్మీకంపోస్ట్ ఎరువును కొనుగోలు చేసి తీసుకెళుతున్నారు.

ఎక్కువ ఎరువు తయారుచేస్తాం

వర్మీకంపోస్ట్ ఎరువు కొనుగోలు చేసేందుకు మొదట్లో ఆసక్తిచూపని రైతులు ప్రస్తుతం పెద్దమొత్తంలో కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. మొదట పాకలో ఏర్పాటుచేసిన వర్మీకంపోస్ట్ యూనిట్‌ను మార్చేందుకు పెద్ద రేకులషెడ్ నిర్మిస్తున్నాం. ఇక్కడ ఎక్కువ మొత్తంలో వానపాముల ఎరువు తయారుచేసి, పంచాయతీ ఆదాయం పెంచుకుంటాం.


- ఎం. వెంకటేశ్వరమ్మ, సర్పంచ్

స్వచ్ఛ బాపట్ల మా లక్ష్యం

స్వచ్ఛ తూర్పుబాపట్ల పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. అందులో భాగంగా పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసి, చెత్త సేవకరణ చేస్తున్నాం. ప్రతి ఇంటికి డస్ట్‌బిన్లు పంపిణీ చేశాం. సేకరించిన చెత్తను వర్మీకంపోస్ట్ యూనిట్‌కు తరలిస్తున్నాం. తద్వారా ఎరువు తయారీ చేసి కేజి ప్యాకెట్ల నుంచి 50 కిలోల బ్యాగుల్లో విక్రయిస్తున్నాం.


- జె.మరియమ్మ, గ్రామ కార్యదర్శి


వర్మీకంపోస్టు వేసి పెంచిన పూలమొక్కలు

మొక్కలకు తెగుళ్ల బాధ లేదు

వర్మీకంపోస్ట్ వినియోగించి గార్డెన్‌లో మొక్కలు పెంచుతున్నాం. మొక్కలు ధృడంగా పెరగడమేగాక, తెగుళ్ల బాధ ఉండదు. కొనుగోలు చేసేందుకు ప్రజలు కూడా ముందుకొస్తున్నారు. గ్రామ పంచాయతీ తయారుచేసే వర్మీకంపోస్ట్ ఎరువును కొనుగోలు చేసి, గార్డెన్‌లో మొక్కలను పెంచి, విక్రయించడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాను.


- పీటా లక్ష్మీ, గార్డెన్ నిర్వాహకురాలు

ఫ్లోర్‌బాల్ పోటీలకు చింతాయపాలెం విద్యార్థినుల ఎంపిక

కర్లపాలెం, జనవరి 6 : మండలంలోని చింతాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఫ్లోర్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు దాసరి శ్రీనివాసరావు తెలిపారు. ప్రకాశం జిల్లా అద్దంకిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్ -19 బాలికల విభాగంలో ఆర్.త్రివేణి, జి.తేజస్విని, మరకా అనురాధ, కోట అలేఖ్య, పగడం హేమలతలు అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించారన్నారు. అండర్ -17 బాలికల విభాగంలో ద్వితయ స్థానం సాధించిన ఐదుగురు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 10న మహరాష్ట్రలోని పూనెలో జరిగే ఈ పోటీల్లో వారు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.గోపిలను పలువురు అభినందించారు. వారిలో సర్పంచ్ హైమావతి, సొసైటీ మాజీ అధ్యక్షుడు రంగారావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు రాజశేఖర్, షేక్.సుబాష్‌చంద్రబోస్, పిట్టు మల్లికార్జునరెడ్డి, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు నల్లూరు రాజగోపాలరావు ఉన్నారు.



కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు


డి.గంగాధరం, డీఎస్పీ

బాపట్లటౌన్, జనవరి 6 : కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ డి.గంగాధరం అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సబ్ డివిజన్ పరిధిలో కోడిపందాలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. అలాంటి వారిని ముందుస్తుగా బైండవర్ చేస్తామన్నారు. నాన్‌బెయిల్‌బుల్ కేసును నమోదు చేసి, జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఏ ప్రాంతంలోనైనా కోడిపందాలు నిర్వహిస్తుంటే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే కోన

కర్లపాలెం జనవరి 6 : ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రతి గ్రామంలో పర్యటిస్తున్నట్లు ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండలంలోని కొత్త, పాతనందాయపాలెం పంచాయతీల్లో శనివారం మన ఎమ్మెల్యే మన ఇంటికి కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీశ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి చేతి సంచులు, కరపత్రాలు పంచిపెడుతూ, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ, వైసీపీ నవరత్నాలు గురించి తెలియజేశారు. పెన్షన్‌లు పొందుతున్నవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు డి.సీతారామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మరుప్రోలు శివారెడ్డి, అయ్యప్పరెడ్డి, మనోహార్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

సీఎం సహాయ నిధి ద్వారా పేదలకు చేయూత

• టీడీపీ మండల అధ్యక్షుడు కావూరి

బాపట్ల, జనవరి 6 : అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో ఖరీదైన వైద్యాన్ని పొందలేక నానా ఇబ్బందులు పడుతున్న పేదకుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చేయూతనందిస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం మండలంలో 4 కుటుంబాలకి చెక్కులను అందజేశారు. చెరువుజమ్ములపాలెంవాసి ఐనంపూడి సుబ్బారావుకు రూ.20వేలు, నరసాయపాలెంవాసి వల్లభవరపు పద్మకు రూ.18వేలు, బేతపూడికి చెందిన కోట పూర్ణకు రూ.30,510, ఈతేరు గ్రామానికి చెందిన దమ్ము మరియమ్మకు రూ.30వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెన్నుపాటి కిషోర్, బడుగు నాగేశ్వరరావు, ముప్పలనేని నాగరాజు, దుంపల సుబ్బారావు, మువ్వా రాజన్నబాబు, ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రతి క్షణం ప్రగతి కోసం

• ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌కు సమస్యలు వివరిస్తున్న మహిళలు

బాపట్ల జనవరి 6 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిక్షణం ప్రగతి కోసం పాటుపడుతున్నారని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ స్పష్టం చేశారు. బాపట్ల పట్టణంలోని 20వ వార్డులో శనివారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ టి.వెంకటకృష్ణయ్య అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ముఖ్యమంత్రి నిరంతరం





సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ సతీష్,

అంగన్‌వాడీ చిన్నారులకు అక్షరభ్యాసం చేసి, భోగిపళ్లతో దీవిస్తున్న ఎంపీపీ వెంకటసులోచన, జడ్పీటీసీ నారపరెడ్డి, అధికారులు

కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికి ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసి పనిచేస్తున్నట్లు తెలిపారు. అన్నివర్గాల ప్రజలు సంతోషంతో వేడుకలు జరుపుకోవాలని సంక్రాంతి కానుకను అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోట మల్లేశ్వరి, టీడీపీ ఐవి.రమణమూర్తి, వైస్‌చైర్మన్ లేళ్ళ రాంబాబు, మాజీ చైర్‌పర్సన్ జిట్టా ప్రమీలారాణి, జి.గిరిజారాణి, జిల్లాపార్టీ కార్యదర్శి తోటనారాయణరావు, నాయకులు సాధు నాగేశ్వరరావు, చాటకొండసాయిరాం, నెమలికంటిహనుమంతరావు, దగ్గుమల్లి సుభాషణరావు, కూచిపూడి శ్యామ్‌సుందర్, వై.నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని 6,8,28 వార్డుల్లో కూడా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో షేక్ సయాద్‌పీర్, టీడీపీ పట్టణాధ్యక్షుడు తాని కొండదయాబాబు, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్పూరపు రామారావు, తాతాచినబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే చంద్రన్న లక్ష్యం

భవనవారిపాలెం (పిట్టలవానిపాలెం) జనవరి 6 : పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్ అన్నారు. మండలంలోని భవనవారిపాలెంలో శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ రాజధాని నిర్మాణం జరగాలన్నా, ప్రాజెక్టులు పూర్తికావాలన్నా, యువతకు ఉద్యోగావకాశాలు కావాలన్నా రాబోయే ఎన్నికలలో కూడా టీడీపీకి ఓటు వేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలు కృతనిశ్చయంతో ఉండాలన్నారు. విద్యాశాఖ ద్వారా ఉచిత నాణ్యమైన విద్య, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన, 9వ తరగతి బాలబాలికలకు ఉచిత సైకిళ్ల పంపిణీ, స్కాలర్ షిప్ ఇస్తున్నారన్నారు. స్వచ్ఛందసంస్థలతో నోట్‌బుక్స్‌లు పంపిణీ, పదో తరగతిలో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత, చంద్రన్నబీమ కింద రెండున్నర కోట్లు, అసంఘటిత కార్మికులకు 2లక్షల నుంచి 20లక్షల వరకు బీమా, 2018నాటికి 100శాతం ఓడీఎఫ్ రాష్ట్రంగా అవతరించాలనే లక్ష్యం, 8,96,440 డ్వాక్రాగ్రూపుల ద్వారా 90లక్షల మంది మహిళల సాధికారిత శిక్షణ, రాష్ట్రంలో ప్రతి ఇంటికి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నారన్నారు. 2019 నాటికి పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తిచేసి సస్యశ్యామలమైన నవ్యాంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. భవనవారిపాలెం గ్రామానికి చెందిన చెన్నారెడ్డి భరతమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన 3లక్షల42వేల 500 రూపాయలను టీడీపీ నాయకులతో కలిసి స్వయంగా వారి ఇంటికి వెళ్ళి ఎమ్మెల్సీ అందజేశారు. అంగన్‌వాడీ చిన్నారులకు అక్షరభ్యాసం, భోగిపండ్లు పోశారు.

కార్యక్రమంలో సర్పంచ్ కంభా వెంకటేశ్వరరెడ్డి, జడ్పీటీసీ చిరసాని నారపరెడ్డి, ఎంపీడీవో గణేష్‌బాబు, ఎంపీపీ బొలగాని వెంకటసులోచన, సీడీపీవో గీతాంజలి, జన్మభూమి స్పెషలాఫీసర్ ఉషారాణి, తహసీల్దార్ సుధారాణి, సూపర్‌వైజర్ అన్నపూర్ణ, ఏవో లోకేశ్వరి, ఎంఈవో వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, జి.ఆనందరావు, బి.బసివిరెడ్డి, బొలగాని నారాయణ, పిట్టు సాయిబాబారెడ్డి, టీడీపీనాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే చంద్రబాబు లక్ష్యం

కర్లపాలెం జనవరి 6 : సంక్షేమ పథకాలను పేదలకు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేస్తున్న ఎమ్మెల్సీ

అన్నారు. మండలంలోని యాజలి పంచాయతీలో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. యాజలిలో 59మందికి నూతనంగా పెన్షన్లు, 29మందికి రేషన్‌కార్డులు, 115మందికి ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలోని అన్ని రహదార్లు, డ్రెయిన్లను ఆధునీకరించేందుకు చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. గ్రామంలోని తెల్లరేషన్‌కార్డుదారులకు సంక్రాంతి చంద్రన్న కానుక, 115మంది విద్యార్థులకు 35వేల స్కాలర్‌షిప్పులు, 65 డ్వాక్రా గ్రూపులకు 16లక్షలు వడ్డీలేని రుణాన్ని సతీష్ ప్రభాకర్ పంపిణీ చేశారు.

రైతులకు రూ.కోటికి పైగా సబ్సిడీ పరికరాలు

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యాజలిలోని పుట్లమ్మతల్లి ఆలయం వద్ద శనివారం రైతులకు వ్యవసాయ పరికరాలను ఎమ్మెల్సీ సతీష్ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో అధునాతన సాంకేతికతతోపాటు మేలిరకమైన వంగడాలను రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. కర్లపాలెం మండలంలో 2016-2017వ సంవత్సరానికి పలు రకాల వ్యవసాయ పరికరాలపై రూ.కోటికి పైగా సబ్సిడీని అందజేశామన్నారు. మండలంలో 17ట్రాక్టర్లు, 22వరికోత యంత్రాలు, 7రోటావేటర్లు, 40డ్రైవాన్‌స్ప్రేయర్లు, పవర్‌టిల్లర్ ఒకటి అందజేశామన్నారు. యాజలిలోని రైతుల యంపరాల గుడారయ్యకు వరికోతయంత్రం, షేక్ హుస్సేన్‌కు డ్రైవాన్‌స్ప్రేయర్లను పంపిణీ చేశారు.మండలంలో ఈ సంవత్సరం వరి పంటలు బాగా పండాయని సతీష్ ప్రభాకర్ ఆనందం వ్యక్తం చేశారు.

వైద్య సేవలకు రూ.7 కోట్లు

నియోజకవర్గంలో ప్రజల వైద్యసేవల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి సుమారు రూ.7కోట్లను మంజూరు చేయించినట్లు సతీష్ తెలిపారు. మండలంలోని పెదపులుగువారిపాలెంకు చెందిన వెంకటప్పారెడ్డి, రమాదేవిల కుమారుడు వి.నరేంద్రరెడ్డికి చెవి పనిచేయకపోవడంతో సహాయం చేయమని ఎమ్మెల్సీని అడగ్గా, ఇచ్చేందుకు హామీ ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేక బాధపడుతున్న కుటుంబాలు నేరుగా తనను సంప్రదించవచ్చునని సతీష్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరత్నం, టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ ఆంజేయరాజు, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు శివ, జడ్పీటీసీ కన్నయ్య, ఇక్కుర్తి వెంకయ్య, ఏడీఏ ఏవీఎస్.శాస్త్రి, ఎం.నాగరాజు, ఎంపీడీవో పులి శరత్‌బాబు, పశువైద్యాధికారి తిరుమలతేజ, ఎంఈవో మనోరంజని, ఐరిగేషన్ ఈఈ ఎన్‌వీవీ సత్యనారాయణ, డీటీ నరసింహారావు, కార్యదర్శి సుబ్బారావు, ఏవో వాసంతి, ఏపీఎం వెంకటేశ్వర్లు, సీడీపీవో గీతాంజలి సీసీలు ప్రసాద్, శ్రీధర్, అంగన్‌వాడీ టీచర్లు జి.నాగలక్ష్మీ, ఎల్.శివపార్వతి, ఎన్.మరియమ్మ, ఎం.వీరకుమారి, వ్యవసాయాధికారులు సృజనకుమారి, హైమావతి, ఎంపీటీసీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



జిల్లెళ్ళమూడి సభలో రైతులకు డ్రైవాన్ స్ప్రేయర్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ విజేత

రైతు సంక్షేమానికి పెద్దపీట : ఎంపీపీ

బాపట్ల జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఎంపీపీ మానం విజేత అన్నారు. మండలంలోని జిల్లెళ్ళమూడి గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఎంఈవో ఎస్.నిరంజన్ అధ్యక్షత వహించారు. ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రసంగిస్తూ పట్టిసీమ నీటితో తీరప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అనంతరం రైతులకు సబ్సిడీపై డ్రైవాన్‌స్ప్రేయర్లు, లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పెన్షన్ మంజూరు పత్రాలు, సంక్రాంతి చంద్రన్న కానుక పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూదరాజు వాణి, ముక్కామల శివ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్టువర్టుపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ఎంపీడీవో డి.సుబ్బారావు అధ్యక్షత వహించగా, టీడీపీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాస రెడ్డి, కార్యదర్శి చెన్నుపాటి కిషోర్, ఉపసర్పంచ్ భోగిరి ప్రసాద్, గ్రామ కార్యదర్శి డి.వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మంతెనవారిపాలెం జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ బొలగాని వెంకటసులోచన

టీడీపీ ప్రభుత్వంలోనే మహిళల అభ్యున్నతి : ఎంపీపీ

మంతెనవారిపాలెం (పిట్టలవానిపాలెం) జనవరి 6 : టీడీపీ ప్రభుత్వంలోనే మహిళల అభ్యున్నతి సాధ్యమని ఎంపీపీ వెంకటసులోచన అన్నారు. మండలంలోని మంతెనవారిపాలెంలో జరిగిన జన్మభూమి సభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రతి మహిళకు నెలకు రూ.10వేల ఆదాయం ఉండేలా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కిందని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. టీడీపీ ప్రభుత్వం సంక్షేమపథకాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి సంక్షేమపథకాలు అందజేస్తున్నదన్నారు. 5వవిడత జన్మభూమిని ఎంతోప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి, అర్హులకు సంక్షేమపథకాలు అమలు వంటివి గ్రామస్థాయిలోనే అధికారులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుక, పింఛన్, రేషన్‌కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, ఈవోపీఆర్డీ సుజాత, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, సీడీపీవో గీతాంజలి, గ్రామ సర్పంచ్ ఆదిలక్ష్మీ, ఏపీఎం సుజాత, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.